సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 14 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 114

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.విదియ రా.8.55, పుబ్బ రా.10.32, వర్జ్యం ఉ.7.08 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి మ.12.37 నుంచి 1.22 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



● మదుపర్ల చూపంతా మోడీ అమెరికా పర్యటనపైనే! ● మార్కెట్ ప్రారంభంలో 11 శాతం లాభాలతో బీఎస్సీ సెన్సెక్స్, నిఫ్టీ 50

5లో

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు



6లో

● ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
● వాయిదా పడ్డ బడ్జెట్ సమావేశాలు
● మళ్లీ మార్చి 10వ తేదీన రెండో విడత సమావేశాలు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది.

# వంశీ అరెస్ట్

## హైదరాబాద్‌లో హైడ్రామా



● టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో కీలక నిందితుడు
● కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
● సెల్ డేటా, సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా గుర్తింపు ● అరెస్టుపై వైసీపీ నేతల్లో గరం గరం
● ముందస్తుగా అప్రమత్తమైన పోలీసులు
● కృష్ణాజిల్లాలో 144 సెక్షన్ అమలు

వైసీపీ నేత వల్లభనేని వంశీ పోలీసులకు చిక్కాడు. హైదరాబాద్ రాయదుర్గంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో గురువారం ఉదయం ఏపీ పోలీసులు కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో వంశీ అరెస్ట్.

7లో

## ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు



6లో

● చర్చలకు అంగీకరించిన పుతిన్ : ట్రంప్ ● మ్యూనిక్ భద్రతా సదస్సులో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చకు అవకాశం
● ఉక్రెయిన్-రష్యా యుద్ధం గురించి పుతిన్‌తో ఫోన్‌లో ట్రంప్ మాటామంతి
● ఈ సమావేశంలో సౌదీ యువరాజు కూడా భాగం కావచ్చని వెల్లడి

# అమెరికాతో మిత్ర బంధం

● యూఎస్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్‌తో మోడీ భేటీ
● అమెరికాలో ప్రధాని మోడీకి భారత సంతతి ప్రజల ఘన స్వాగతం
● నేడు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యే అవకాశం!



6లో

రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాకు చేరుకున్నారు. ఈసందర్భంగా అక్కడి భారత సంతతి ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. చల్లని వాతావరణం ఉన్నప్పటికీ, వాషింగ్టన్ డీసీలో తనకు ప్రత్యేకంగా స్వాగతం పలికినందుకు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్లో పోస్ట్ చేశారు. అంతే కాకుండా అమెరికాకు చేరుకున్న తర్వాత ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్‌తో భేటీ అయినట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలపై ఆమెతో చర్చలు జరిపినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

● ఇటీవలే మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా ● అయినా ఆగని మణిపూర్‌లో మంటలు ● జాతుల మధ్య ఘర్షణలను ఆయన ప్రేరేపించినట్లు ఆడియో లీక్ ● ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీ కూడా ముందుకు రాని వైనం ● తప్పని పరిస్థితిలో ప్రసిడెంట్ రూల్ విధింపు ● ఇప్పటికే 288కి చేరిన కంపెనీ బలగాల సంఖ్య ● ఇప్పటి వరకూ హింసలో ప్రాణాలు కోల్పోయిన 258 మంది పౌరులు



6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# ఏపీ...హ్యాపీ

● ఈ ఏడాది టూరిజం శాఖలో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి
● టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి ● టూరిజం, కల్చరల్ రంగాల్లో ఈవెంట్ క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు
● పర్యాటకశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఏపీ...హ్యాపీ అనుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు.



2లో

## కుంభమేళాకు లోకేష్ దంపతులు



వివరాలు-2లో

## బీఆర్ఎస్ అగ్ర నేతలు సర్వేలో పాల్గొనాలి



3లో

● తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటకీ మార్గదర్శకంగా నిలిచింది ● మంత్రి పొన్నం ప్రభాకర్

## మైక్రోసాఫ్ట్ విస్తరణతో భారీగా ఉద్యోగాలు

### హైదరాబాద్ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి

● భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే ● తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు ● గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు.




3లో

## అంతా ఇంతే!




మమ్మల్ని గుర్తు పట్టలే... గత వాలంటైన్స్ డేకి బలవంతంగా మా పెళ్లి చేసింది మీరే

## బీసీ మేధావులతో మంత్రి పొన్నం చర్చలు

● సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులుతో బీసీ మేధావులు ● చట్టబద్ధత చేయాలని సూచించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ● రెండు చోట్ల నమోదు చేయించుకోవడం వల్లనే ఓసి జనాభా పెరుగుదల ● రీ సర్వేకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపిన చిరంజీవులు ● అవసరమైతే గడువు పెంచాలని కోరిన బీసీ నేతలు



3లో

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ మేధావులతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో బీసీ సంఘాల నేతలు ,మేధావులు, ప్రొఫెసర్లు సమావేశం అయ్యారు.

## కాంగ్రెస్‌కు స్థానిక భయం

● అందుకే ఈ ఎన్నికలు నిర్వహించడం లేదు
● మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా?
● రేవంత్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్



3లో

## మినీ మేడారంకు పోటెత్తిన భక్త జనం

మినీ మేడారం సందర్భంగా వన దేవతలను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిపారుదల స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.



3లో

## బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు



2లో

● నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టాం ● రాష్ట్ర వ్యవసాయ, సహకార, శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుచున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.



# కేసు నుంచి తప్పించుకునేందుకు వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడు

● కక్షపూరిత రాజకీయాలు చేసి ఉంటే నెలలోపు అందరినీ లోపల వేయించేవాళ్లమన్న కొల్లు ● చట్టం తన పని తాను చేసుకుపోతుందని వ్యాఖ్య

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు నుంచి తప్పించుకునేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు పేట్రేగిపోయారని మండిపడ్డారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారని... కక్షపూరితంగా రాజకీయాలు చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ లోపల వేయించేవాళ్లమని రవీంద్ర అన్నారు. ఒక నాయకుడు క్యాసినో పెట్టి, నోరుంది కదా అని బూతులు తిట్టాడని... మరో నాయకుడు కట్టుకున్న భార్యనే బియ్యం స్కామ్ లో ఇరికించాడని... ఇంకో నాయకుడు టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడని... ఇలాంటి చర్యలను ఉపేక్షించాలా? అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ... ఫిర్యాదు చేసిన వ్యక్తినే కిడ్నాప్ చేసి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని మండిపడ్డారు. వంశీ వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డాడని అన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో ఫోన్ లో మాట్లాడారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వంశీ పాపాల పుట్ట బద్దలైందని అన్నారు.

# ఏపీ...హ్యాపీ

● ఈ ఏడాది టూరిజం శాఖలో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి ● టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి ● టూరిజం, కల్చరల్ రంగాల్లో ఈవెంట్ క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు ● పర్యాటకశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఏపీ...హ్యాపీ అనుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృాఎద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు. 2025-26 మధ్య 20 శాతం వృాఎద్ధిరేటును పర్యాటక శాఖ సాధించాలన్నారు. సచివాలయంలో పర్యాటకశాఖపై ముఖ్యమంత్రి గురువారం సమీక్షించారు. టూరిజం ఈవెంట్స్, కల్చరల్ ఈవెంట్స్, హోటల్ రూముల నిర్మాణం, పెట్టుబడులు, ల్యాండ్ లీజ్ పాలసీ, హోంస్టేలు వంటి వాటిపై సమీక్షలో చర్చించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రూ.1,217 కోట్లు పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నామని, రూ.45 కోట్లతో 11 టూరిజం రిసార్టులు, హోటళ్లు వునరుద్ధరించామని అధికారులు వివరించారు. కేంద్రం ప్రభుత్వం నుంచి ప్రసాద్ పథకంలో భాగంగా అన్నవరం దేవాలయం, ఎస్ఎఎస్‌సీఐ కింద గండికోట, అఖండ గోదావరి, స్వదేశ్ దర్శన్ 2.0 కింద అరకు, లంబసింగి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలెప్మెంట్ కింద అహోబిలం, నాగార్జున సాగర్ ఎంపికైనట్లు అధికారులు వివరించారు. వివరించారు.

**పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈవెంట్స్**

పర్యాటకులను ఆకట్టుకునేందుకు 2025-26 ఏడాదికి సంబంధించి టూరిజం ఈవెంట్స్ క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులోభాగంగా మొత్తం 37 టూరిజం ఈవెంట్స్‌లో 2 కీ ఇంటర్నేషనల్ ఈవెంట్స్, 12 మెగా ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. మెగా ఈవెంట్స్, కీ ఈవెంట్స్ యూనివర్సిటీల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. మ్యూజికల్ కల్చర్‌ను ఈవెంట్స్‌లో ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో యేడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నంది అవార్డుల ప్రదానంపైనా కసరత్తు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఎంటర్‌టైన్మెంట్‌కు సంబంధించిన క్యాలెండర్ కూడా రూపొందించాలని సీఎం సూచించారు. చిల్డ్రన్స్, యూత్, మహిళలు, సీనియర్ సిటిజన్స్ వారీగా కార్యక్రమాల కేలండర్ రూపొందించాలన్నారు. కల్చరల్ ఈవెంట్స్ లో భాగంగా స్టేట్ ఈవెంట్, జిల్లా ఈవెంట్, అన్ని జిల్లాల్లో ఈవెంట్స్ నిర్వహించాలని సూచించారు. ఇందులో సంక్రాంతి సంబరాలు, ఉగాది ఉత్సవాలు అన్ని జిల్లాల్లో నిర్వహించనుండగా, 10 జిల్లాల్లో 9 స్టేట్ లెవెల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు.

**గండికోటను బ్రాండింగ్ చేయండి**

జల, గిరి, వన దుర్గంగా పేరుగాంచిన గండికోటలాంటి ప్రాంతం దేశంలో ఎక్కడా లేదని, దీన్ని మరింత బ్రాండ్ చేయాలని సీఎం సూచించారు. గండికోటతో పాటు కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృాఎద్ధి చేయాలని సీఎం సూచించారు. శ్రీశైలాన్ని శక్తి పీఠంగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం డ్యాం, అటవీ, మల్లన్న దేవాలయం అన్నీ ఒకేచోట పర్యాటకంగా మరింత అభివృాఎద్ధి చెందడానికి శ్రీశైలానికి కలిసొచ్చిన అంశమని, ఎకో టూరిజానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలానికి రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పెరుగుతోందని, రోడ్ల వెడల్పునకు చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు సంబంధించి ఎంత విలువ చేసే ఆస్తులున్నాయో అంచనా వేయాలని, ఎక్కడ రెవెన్యూ ఎక్కువగా వస్తుందో అక్కడ ప్రోత్సాహకాలు మరింత పెంచాలని అన్నారు. పర్యాటకంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా వెంటనే మంజూరు చేయాలని సీఎం అన్నారు.

**ప్రకృాఎతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయండి**

రాష్ట్రంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సాంప్రదాయక ఇళ్లు ఉన్నాయని, వాటిని ఆధునీకరణ చేయాలన్నారు. అదేవిధంగా టూరిజం హోటళ్లలో అందించే ఆహారం విషయంలోనూ మార్పులు తీసుకురావాలన్నారు. ప్రకృాఎతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయాలని సూచించారు. తద్వారా పర్యాటకుల ఆరోగ్యం బాగుండటంతో పాటు సాగురైతులకు కూడా మేలు చేకూరుతుందని సీఎం అన్నారు. ఏపీలో నెంబర్-1 ఫుడ్ లభిస్తుందన్న భావం పర్యాటకుల్లో కలిగించాలన్నారు. అవసరమైతే షెఫ్‌లకు ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ప్రపంచంలో హోటల్ రంగం వేగంగా అభివృాఎద్ధి చెందుతోందని, ట్రెడిషనల్ కాలేజీల్లో హోటల్‌మేనేజ్మెంట్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు.

**టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి**

తిరుపతి, విశాఖపట్నంలో జూ పార్కులు ఉన్నట్లు ఇప్పటికీ చాలామందికి తెలియడం లేదని, ప్రచారం కల్పించి సందర్శకులను పెంచాలని సూచించారు. వాటర్ ఫాల్స్ రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఉన్నాయో గుర్తించి ప్రచారం కల్పించాలన్నారు. విశాఖ, రాజమండ్ర, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగా అభివృాఎద్ధి చేయాలన్నారు. కోనసీమలో హౌస్ బోట్స్ ప్రవేశపెట్టడంతో పాటు విశాఖ బీచ్‌ను మరింత అభివృాఎద్ధి చేయాలన్నారు. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా అభివృాఎద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో వూర్తి చేయాలని ఆదేశించారు. రూఫ్‌వేల నిర్మాణానికి కూడా అవకాశాన్ని బట్టి పీపీపీ విధానంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నింటికీ 3 నెలల్లోనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మరో నాలుగు నెలల్లో ఏపీ హ్యాపీ స్టేట్ అని పర్యాటకులు అనుకనే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలెప్మెంట్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, అధికారులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు లోకేష్ దంపతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కుంభమేళ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగస్వామ్యులు కానున్నారు ఏపీ మానవ వనరుల అభివృాఎద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఆయన భార్య బ్రాహ్మణి. ఈ నెల 17వ తేదీన ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరి వెళ్లనున్నారు లోకేష్ దంపతులు. మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో వుణ్యస్నానాలను ఆచరించనున్నారు. అనంతరం వారాణశీకి బయలుదేరి వెళ్లనున్నారు. కాశీ క్షేత్రపాలకుడైన మహా కాలభైరవేశ్వరుడి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తరువాత కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకుంటారు. విశ్వనాథుడి సన్నిధిలో ప్రత్యేక వూజల్లో పాల్గొననున్నారు. వారణాశి ఘాట్‌లను సందర్శించి, గంగా హారతిలో పాల్గొనే అవకాశం ఉంది.

## 23వ తేదీన జనసేన శాసనసభా పక్ష సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 23వ తేదీన జనసేన శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఆ రోజు సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో స్మావేశం కానున్నారు. 24వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మొదలుకాబోతున్నాయి. ఈ క్రమంలో పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణకు చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోదని దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన రాష్ట్ర పశుసంవర్ధక,వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా వూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలక్టర్లు, పశు సంవర్ధక శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని కలక్టర్లకు పంపామని ఆ స్టాండర్డ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తుచ తప్పక పాటించాలన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిని రెడ్ జోన్ గా ప్రకటించి అక్కడ రాకపోకలను,దాణా రవాణాను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని ఈవిషయంలో పశుసంవర్ధక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ ఆదేశించారు. విషయంలో ఎక్కడైనా ఏవైనా ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేసినా వాటిని నమ్మి ఆందోళన చెందవద్దని,అదే సమయంలో అలాంటి వార్తలు,వదంతులు ప్రసారం చేసే వారి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూ సోకిన ఏలూరు జిల్లా బాదంవూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు,కానూరు మరియు ఎన్టిఆర్ జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫ్రౌల్ట్రీల్లో చేపట్టిన చర్యలను కలక్టర్లను అడిగి తెల్సుకున్నారు.

# వంశీ అరెస్టుపై ఎమ్మెల్యే యార్లగడ్డ, ఆర్టీసీ ఛైర్మన్ స్పందన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ మంత్రి వల్లభనేని వంశీని పోలీసులు ఈ రోజు ఉదయం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన అరెస్టుపై గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ధన, మాన, ప్రాణాలను రక్షించాల్సినవారే చీడ వురుగుల్లా తయారయ్యారని, నాయకుడు మంచోడైతే సమాజానికి మంచి జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెద్ద పెద్ద మహానుభావులు వుట్టిన నేలపై వల్లభనేని వంశీ వుట్టి ఈ నేలను అపవిత్రం చేశారన్నారు. గత 10 సంవత్సరాల నుంచి గన్నవరంలో మట్టిని అక్రమంగా తరలించారని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ దాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందని, వంశీలో ఏం చూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదన్నారు. నేడు ప్రజలు జగన్ కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. చంద్రబాబు హోదా పోగొట్టడానికి రాజీ పడమంటే నేను రాజీ పడలేదని తెలిపారు. తనకు క్యారెక్టర్ ముఖ్యమని చెప్పానని, జగన్ ఇలాంటి విష సంస్కృాఎతిని ప్రోత్సహిస్తారన్నారు. 2014, 2019లో పోటీ చేసిన డాక్టర్ రామచంద్ర గానీ, తాను గానీ ఎప్పుడూ బూతులు మాట్లాడలేదన్నారు. తాము పోటీ చేసినప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదని పేర్కొన్నారు. తనపై అనేక నిరాధార నిందలు మోపారని, గన్నవరంలో 400 మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ గాలికొదిలి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడన్నారు. వైసీపీలో అవమానాలు మోయలేక తాను పార్టీ మారినట్లు చెప్పారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసేయాలనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడని తెలిపారు. ఆయనకు రౌడీలంటే ఇష్టమని, వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి అతడిని జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నాడని విమర్శించారు. వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశాడని ఆరోపించారు. విజయవాడ రూరల్ మండలంలో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్ లో లేకుండా చేశారని, రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్ లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చి అన్ని కబ్జాలు చేశారని మండిపడ్డారు. బ్రహ్మానంద చెరువు, పోలవరం మట్టిని అమ్ముకున్న పాపం ఊరికే పోదని, అది శాపంలా వెంటాడుతుందని వంశీకి నేను పలుమార్లు చెప్పానని గుర్తు చేశారు. పోలవరం మట్టిని తవ్వడం వల్లనే అంబావురం వద్ద ఇటీవల బుడమేరు



పొంగి విజయవాడను ముంచాయన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకుడైన తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్ ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. పదేళ్లుగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారిమీద ప్రభుత్వం విచారణ చేయాల్సిందిగా కోరారు.



# బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన పనిలేదు

● నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టాం ● రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుచున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సమస్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు బోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృాఎందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని ఆయన తెలిపారు. బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటు వంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారి పై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా బాదంవూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు మరియు కృాఎష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫ్రౌల్ట్రీల్లో ఈ వ్యాధి సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నామని, ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని మరియు ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటు వంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గ్రడ్లను నాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీలో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## రంజాన్ మాసంలో ఏర్పాట్ల కోసం అన్నీ శాఖల అధికారులకు ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు, ఏర్పాట్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా పరిపాలన, అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ వక్ఫ్ బోర్డ్ తరవున లేఖ రాసినట్లు ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఇప్పటికే వక్ఫ్ బోర్డ్ కార్యాలయం నుండి రాష్ట్రంలోని ఇన్స్పెక్టర్ ఆడిటర్ వక్ఫ్ లకు, వక్ఫ్ సంస్థల నిర్వాహకులకు రంజాన్ మాసానికి సంబంధించి ఏర్పాట్లు చేపట్టవలసిందిగా ఆదేశించామని ఆయన తెలిపారు. ఆరోగ్య జాగ్రత్తలు, పారిశుధ్యం, భద్రతా ప్రమాణాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు, ప్రార్థన మందిరాల్లో తగిన నీటి సౌకర్యం కల్పించేందుకు, విద్యుత్ కు అంతరాయం కలగకుండా చూసేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఉపవాస దీక్షలు ఉండే ముస్లిం ప్రజానీకం కోసం దుకాణాలకు, కూరగాయల మార్కెట్లకు, హోటళ్లకు లేట్ నైట్ అనుమతులు అలాగే తెల్లవారుజామున తెరిచేందుకు తగిన అనుమతులు ఇచ్చే విధంగా పోలీస్ శాఖ ను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# పెద్ద సైకో డైరెక్షన్‌లో చిన్న సైకో వల్లభనేని వంశీ జైలు పాలయ్యాడు

● అన్నం పెట్టిన పార్టీని బజారుకీడ్చాడు ● గ్రావెల్ దోపిడీ, హత్యలు, దందాలు వెలుగులోకి రావాలి ● వంశీని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు ● అన్నింటికీ సమాధానం చెప్పాలి ● మాజీ మంత్రి దేవినేని ఉమా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాపాల వుట్ట బద్దలైందని మాజీ మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. జగన్ 2.0 కన్నుసన్నల్లో పని చేస్తున్న బ్రోకర్ వంశీ కటకటాల పాలయ్యాడని గురువారం మీడియా సమావేశంలో ఆరోపించారు. పార్టీ నేత బచ్చుల అర్జునుడు గన్నవరం ఇంచార్జ్ గా పనిచేస్తున్న సమయంలో చావు బతుకుల్లో హాస్పిటల్లో ఉన్న సమయంలో ఈ సైకో బ్లేడ్ బ్యాచ్ వైసీపీ నాయకులతో వందలాది మందితో గన్నవరం టీడీపీ కార్యాలయం మీద దాడి చేయించటమే కాకుండా దగ్గరుండి కార్యాలయాన్ని, కార్లను తగలబెట్టించాడన్నారు. ఇంత చేసిన కూడా జగన్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో వంశీని ప్రజలకు పరిచయం చేస్తూ మంచివాడు, సౌమ్యుడు, మంచి స్నేహితుడు అంటు గొప్పలు చెప్పాడన్నారు. అన్నం పెట్టిన పార్టీ, కన్న తల్లిలాంటి పార్టీ విజయవాడ పార్లమెంటులో ఓడిపోతే మళ్లీ వంశీకి రాజకీయ బిక్ష పెట్టిందన్నారు. గన్నవరంలోకి పార్టీ కార్యాలయం పెట్టి నాయకులు, కార్యకర్తల శ్రమతో రెండు సార్లు గెలిచి అదే నాయకులకు, కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచాడన్నారు. నువ్వు శ్రీ రంగ నీతులు చెప్తావా..? నువ్వు చేసిన అరాచకాలు.. దోపిడి.. భూ కబ్జాలు చాలానే ఉన్నాయన్నారు. విమానాశ్రయం బాధితులకు అక్కడ భూములు ఇస్తే ఆ భూములను కూడా కొల్లగొట్టి గ్రావిలు అమ్ముకున్నాడని వివరించారు. సెంటు పట్టా పేరుతో పేదవాడికి ఇచ్చిన పొలం కూడా 10 లక్షలకు, 50 లక్షలకు ప్రభుత్వానికి అంటకట్టి మళ్ళీ మెరక పేరుతో వందల కోట్లు దోపిడి చేశాడని ఆరోపించారు. పోలవరం మట్టి, పట్టిసీమ కాలువనను పందికొక్కులాగా వంశీ, అతని అనుచరులు దోచుకున్నారని చెప్పారు. బ్రహ్మలింగం చెరువు మట్టి.. ఆ పోలవరం గట్లు మట్టి.. పట్టిసీమ కాలువల, పోలవరం రైట్ కెనాల్ గ్రావులు అమ్మకుని వందల కోట్లు దోపిడి చేశాడని చెప్పారు. ఇవన్నీ కూడా విజిలెన్స్ విచారణలో వెల్లడి అవుతాయని, కేసులు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. .అరాచక శక్తులు, సైకోలు ఇటువంటి దోపిడి కార్యక్రమాలు చేసేవాళ్ళు ప్రజా జీవితంలో ఉండటానికి అనర్హులన్నారు.. మీ పాపం బద్దలై ఫిర్యాదుదారుణ్నే కిడ్నాప్ చేసి సాక్ష్యాలు చెప్పిస్తావా..? అని ప్రశ్నించారు. చట్టం అంటే గౌరవం లేదు.. వ్యవస్థలు అంటే గౌరవం లేదు.. పెద్ద సైకో జగన్ అయితే చిన్న సైకో వంశీ.. ఇదా నీ 2.0.. ఇదా నీ అరాచకాలు.. ఆ పాపాల ఫలితమే నీ అరెస్ట్ వంశీ అని జగన్ ఉద్దేశించి మాట్లాడారు. చట్టబద్ధంగా అర్ధరాత్రి కూడా పోలీసులు గోడలు దూకలా.. కరోనా సమయాల్లో డైఫర్ లో నేచర్ కాల్ కి వెళ్ళమని చెప్పలా పోలీసులు.. లేకపోతే కొల్లి రవీంద్రను అరెస్ట్ చేసి తప్పుడు కేసులు పెట్టి 70-80 రోజులు జైల్లో పెట్టలా., నరేంద్రని కరోనా టైంలో అరెస్టు చేయించావ్.. అచ్చెనాయుడిని ఫైల్స్ ఆపరేషన్ అప్పుడు చేయించావ్..ఇవాళ సంకల్ప సిద్ధి.. ఎన్ని కోట్ల కుంభకోణం అది అని కూడా బయటికి రావాలన్నారు. వుచ్చలపల్లి సుందరయ్యప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం గన్నవరం..అటువంటి నియోజకవర్గంలో నువ్వు చేసిన పాపాలు, కుట్రలు, కుతంత్రాలు, దందాలు, భూ సెటిల్మెంట్లు, ఎన్ని వందల కోట్లు బ్యాంకుల నుంచి డ్రా చేసావని విమర్శించారు. హైదరాబాద్లో అవ్వచ్చు.. ఇక్కడ అవ్వచ్చు.. రెండు రాష్ట్రాల్లోని భూదందలు ఎన్ని ఇవన్నీ కూడా బయటికి రావాలి. మట్టి మాఫియా ఎంత దోపిడి జరిగిందో బయటికి రావాలి. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క దళారి, ఎక్కడికక్కడ భూ సెటిల్మెంట్లు, ఎక్కడికక్కడ అరాచకాలు. బయటకు రావాలన్నారు. తొమ్మిది నెలలుగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కూడా ఇటువంటి దోపిడిలు, అరాచకాలు చేసిన వ్యక్తులు కటకటాల పాలు అవ్వాలని కోరుకున్నారో.. నీ పాపం బద్దలై నువ్వు చేసిన దుర్మార్గానికి.. నువ్వు చేసిన ఈ కిడ్నాప్ భాగవతానికి మూల్యం చెల్లించుకొని నీ 2.0 జగన్ రెడ్డి నీ డైరెక్షన్ లో నీ వంశీ కటకటాల పాలయ్యాడు. ఎక్కడెక్కడ ఎన్ని వందల కోట్లు ఎటు వెళ్ళాయి.. బ్రహ్మలింగం చెరువు అవ్వచ్చు.. ఎయిర్పోర్టు భూములకు సంబంధించిన దందాలు, భూ కబ్జాలు, కాసినోళ్ళు, దందాలు మొత్తం ఉభయ రాష్ట్రాల్లో నీ దందాలన్నీ కూడా.. నీ



కార్యక్రమాలన్నీ కూడా.. నీ దోపిడీలన్నీ కూడా.. రంగబాబు అనే నాయకుడి మీద దాడి చేయించి కేసులు పెట్టావు. లోకేష్ బాబు పాదయాత్రలో రంగన్నగూడెంలో మేము వెళ్తా ఉంటే పాదయాత్రలో ఫ్లెక్సీలు కట్టి మా మీద దాడి చేయించే ప్రయత్నం చేసి మా మీదే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించావు. గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు, కొనకళ్ల నారాయణ, కొల్లి రవీంద్ర, నేను మొత్తం మా నాయకులు అందరి మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, 307 కేసులు పెట్టించావని వివరించారు. అలాగే గన్నవరంలోని మా పార్టీ కార్యాలయం మీద దాడి చేసి, కార్లు తగలబెట్టి మళ్ళీ మా నాయకుల మీదే 27 మంది మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, 307 కేసులు, అడ్డగోలు సెక్షన్లు పెట్టి రాజమండ్ర సెంట్రల్ జైల్లో, రకరకాల జైల్లో పెట్టించావు. ఇటువంటి ఇట్లా అరాచకాలు చేసిన ప్రతి ఒక్కళ్ళు కూడా శిక్షారులే. ఇటువంటి వాళ్ళందరికీ కూడా కటకటాలు లెక్కపెట్టే సమయం వచ్చింది. ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని దేవినేని ఉమా అన్నారు.

## వంశీకి మరో షాక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అయితే రెండజుల క్రితం హఠాత్తుగా సత్యవర్ధన్ కేసును వెనక్కి తీసుకున్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు ఇవాళ (గురువారం) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అయితే రెండజుల క్రితం హఠాత్తుగా సత్యవర్ధన్ కేసును వెనక్కి తీసుకున్నారు. అయితే వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరింవులు దిగారని టీడీపీ శ్రేణులు ఆరోపించారు. అందుకే అతను కేసు వెనక్కి తీసుకున్నారని పోలీసులకు చెప్పారు. ఈ మేరకు సత్యవర్ధన్‌ను పోలీసులు విచారించగా నిజమేనని తేలింది. దీంతో హైదరాబాద్‌లో ఉన్న వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. అయితే వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. గన్నవరం నియోజకవర్గంలో 2019 ఎన్నికల సందర్భంగా నకిలీ పట్టాల పంపిణీ సహా వైసీపీ హయాంలో మట్టి కుంభకోణంపైనా వంశీపై కేసులు నమోదు అయ్యేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. నకిలీ పట్టాల కేసులో వంశీ పాత్ర లేదని పోలీసులు గతంలో తేల్చారు. అయితే అప్పట్లో విచారణ సరిగ్గా జరగలేదంటూ ప్రస్తుతం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు కేసులు రీఓపెన్ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కేసులు వునఃవిచారణకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మట్టి అక్రమ తవ్వకాలపై కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై విచారణ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రూ.210 కోట్ల మేర అక్రమ తవ్వకాలు జరిగాయని తేల్చింది. రాయల్టీ, సీనరేజ్ చెల్లించకుండానే తవ్వకాలు జరిపారని, అక్రమ తవ్వకాలతోపాటు విధించిన జరిమానా మొత్తం కలిపి ఆ విలువ రూ.210 కోట్లకు చేరిందని అధికారులు నివేదిక రూపొందించారు.



## 19న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 19 వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృఎత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావును ఆదేశించారు.

అధినేత ఆదేశాలమేరకు.. ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం1 గంట నుంచి హైద్రాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో పార్టీ విస్తృఎత స్థాయి సమావేశం జరగనుంది. అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు హాజరవుతారు.

ఈ ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృఎతస్థాయిలో చర్చించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు

# మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు ఉద్యోగాలు

## హైదరాబాద్ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి

● భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే ● తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు

● గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంతడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృఎద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్కు తోడవుతుందని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు

## కుల గణన, బీసీ రిజర్వేషన్‌లకు చట్ట బద్ధత అనే అంశాలపై చర్చ

● బీసీ మేధావులతో మంత్రి పొన్నం సమావేశం

● సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ మేధావులతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో బీసీ సంఘాల నేతలు ,మేధావులు, ప్రొఫెసర్లు సమావేశం అయ్యారు. సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు నూతి శ్రీకాంత్ గౌడ్, ఈరవత్రి అనిల్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య , జజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, వినయ్ కుమార్, వకుళాభరణం కృష్ణ మోహన్, దాసు సురేష్, ఇతర బీసీ సంఘాల నేతలు , మేధావులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కుల గణన 42 రిజర్వేషన్ లకు చట్టబద్దత తదితర అంశాలపై చర్చ ప్రధానంగా చర్చించారు. ఇటీవల బిసి కుల గణన సర్వే లో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 మధ్య సర్వే లో పాల్గొనడానికి అవకాశం ఇవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లకు బీసీ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయం

● అందుకే ఎన్నికలు నిర్వహించడం లేదు

● మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా? ● రేవంత్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: సీఎం రేవంతడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర్ఖత్వమని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని తేటతెల్లమైందన్నారు. కరీంగనర్లో బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయమని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం తథ్యమని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుంచి ముస్లింలను తొలగించాల్సిందేనని పట్టుబట్టారు. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు.రేవంత్రెడ్డి ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్నారని మండిపడ్డారు. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్కు లేదని అన్నారు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా? అని ప్రశ్నించారు. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా అని నిలదీశారు. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదని చెప్పారు.73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోందని గుర్తుచేశారు. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా? అని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.... రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలని హితవు పలికారు. సర్పంచ్ లేకుంటే గ్రామసభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా? అని ప్రశ్నించారు. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఓడిపోతామనే భయంతోనే రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ విమర్శించారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

EE-Div 16 /EE/Divn. 16/(SBZ)/GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.44/CIR-16/engg-Div-16/SBZ/GHMC/2024-25, తేది: 13-02-2025

పని పేరు: అంబర్‌పేట్ సర్కిల్-16, సికింద్రాబాద్ జోన్, GHMC లో సివిల్ పనులు టెండర్ మొత్తం రూ. 118.00 లక్షలు క్ర.సంఖ్య 1 నుండి 8 ప్రారంభ తేదీ: 14-02-2025 మ॥ 3.00 గంటల నుండి బిడ్ అందుకోవడానికి చివరి తేదీ & సమయం 21/02/2025 మ॥ 3:00 గంటలకు. సంబంధిత అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ కె.రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16 అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC. అబిడ్స్, GHMC. సెల్: 6309920591/8790374055. మరిన్ని వివరాలను ఈ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ GHMC

DIPR.RO.No.10257-PP/CL/Advt/1/2024-25 , Dt: 13-02-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సంక్షిప్త 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.51/EE/Divn.15/Sec'bad Zone/GHMC/2024-25, తేది: 12-02-2025

పని పేరు: GHMC - రవాణా - 2024-25 ఆర్థిక సంవత్సరానికి సికింద్రాబాద్ జోన్, GHMC యొక్క వివిధ రకాల వాహనాలు మరియు యంత్రాల కోసం టైర్ల సేకరణ అంచనా వ్యయం: 25.81 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం : 12-02-2025 సా॥ 5.00 గం॥ల నుండి 19-02-2025 మ॥ 2.00 గం॥ల వరకు. బిడ్ తెరచు తేది: 19-02-2025 మ॥ 2.15 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 15, GHMC, సెల్: 9704456422. తదుపరి వివరములను www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 15, GHMC

DIPR.RO.No.10236-PP/CL/Advt/1/2024-25 , Dt: 13-02-2025

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.03.2024 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.06.2024 and MSGB, SME Suvarna & EMI due up to 31.12.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 01.03.2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**MEDAK DISTRICT - CHEGUNTA:** 402100972, 402101067, 402101084, 402101168, 402101208, 402101253, 402101280, 402101282, 402101292, 402101305, 402101307, 402101312, 402101378, 402101398, 402101405, 402101421, 402101427, 402101433, 402101442, 402101451, 402101452, 402101474, 402101498, 402101524, 402101526. **MEDAK:** 185900640, 185900656, 185900714, 185900723, 185900730, 185900738, 185900746, 185900758, 185900776, 185900802, 185900814, 185900817, 185900830, 185900859, 185900862, 185900868, 185900891, 185900908, 185900929, 185900947, 185900949, 185900961, 185900966, 185900982, 185901003, 185901008, 185901049, F10785. **RAMAYANPET:** 3261000842, 3261000901, 3261000909, 3261000926, 3261000933, 3261000962, 3261000976, 3261000995, 3261001024, 3261001099, 3261001100, 3261001109, 3261001111, 3261001133, 3261001139, 3261001140, 3261001148, 3261001156, 3261001178, 326100118, 3261001184, 3261001208, 326100147, 326100153, 326100155, 326100164, 326100214, 326100249, 326100250, 326100272, 326100274, 326100279, 326100283, 326100286, 326100307, F16167. **TUPRAN:** 425000401, 425000611, 425000646, 425000675. **VIKARABAD DISTRICT - PARGI:** 258801103, 258801124, 258801151, 258801152, 258801157, 258801171, 258801172, 258801179, 258801187, 258801193, 258801213, 258801215, 258801216, 258801233, 258801239, 258801242, 258801254, 258801256, 258801259, 258801283, 258801292, 258801307, 258801317, 258801347, 258801369, 258801377, 258801421, 258801426, 258801431, 258801499, 258801502, 258801529, 258801530, 258801539, 258801556, 258801593, 258801602, 258801603, 258801604, 258801619, 258801635, 258801642, 258801649, 258801653, 258801663. **TANDUR:** 396100852, 396100873, 396100885, 396100887, 396100898, 396100914, 396100938, 396100944, 396100979, 396100988, 396101002, 396101003, 396101034, 396101052, 396101080, 396101105, 396101130, 396101134, 396101137, 396101148, 396101154, 396101184, 396101189, 396101190, 396101202, 396101206, 396101221, 396101226, 396101227, 396101228, 396101233, 396101243, 396101246, 396101247, 396101270, 396101280, 396101289, 396101301, 396101304.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 13.03.2025 ఉ.10.00 గం.లకు **CHEGUNTA:** Muthoot FinCorp Ltd., First Floor, Durgam Srinivas Rao Building, 31533, Main Road, Above MRF Showroom, Chegunta, Telangana - 502255. **PARGI:** Muthoot FinCorp Ltd., First Floor, Door No:7, Above Hero Showroom, Opp: Vignan Jr Collage, Bijapur Highway Road, Pargi Vikarabad Dist, Telangana - 501501. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

## ప్రైవేట్ రంగంలో 85% స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**సీఎం రేవంత్‌ని విజ్ఞప్తి చేసిన టిపియుఎస్ అధ్యక్షులు గంధం రాములు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో స్థానికులకు 85% ఉద్యోగ వసతులు కల్పించాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘ అధ్యక్షులు గంధం రాములు సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి గంధం రాములు, సంపత్ కుమార్ లు కులబుకి అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంధం రాములు మాట్లాడుతూ మాదిగల 30 సంవత్సరాల న్యాయ పోరాటాన్ని గుర్తించిన సుప్రీం కోర్ట్ రాష్ట్రాల వారిగా వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు నిచ్చిన సందర్భంగా 82 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేసిన దేశంలోని మొట్ట మొదటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రైవేట్ రంగంలో సైతం నిబంధన ప్రకారం 85% ఉద్యోగ వసతికి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

# మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం

● భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ● వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం

● రాష్ట్ర ప్రజలకు,ప్రజా ప్రభుత్వంనికి వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మినీ మేడారం సందర్భంగా వన దేవతలను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృఎద్ధి,గ్రామీణ నీటిపారుదల స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శీతక్క మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మినీ మేడారం సందర్భంగా వన దేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి సీతక్క అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాటు చేసిందని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్ క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని ఎప్పటికప్పుడు అధికారులు జాతర పై దృఎష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారు ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట



ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

# వీర రాఘవ రెడ్డి అరెస్ట్

## అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో

● ఏడుగురిని అరెస్ట్ చేసిన మొయినాబాద్ పోలీసులు

● శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, భద్రాచలంకు చెందిన వారు

● ఈ కేసులో ఇప్పటికే 11 మందిని అరెస్ట్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్ దాడి కేసులో మరో ఏడుగురిని మొయినాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, భద్రాచలంకు చెందిన ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన విషయం తెలిసిందే. మొత్తం 18 మందిని ఇప్పటివరకు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు. కాగా.. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానార్చకులు సీఎస్ రంగరాజన్పై దాడి కేసులో దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఇప్పటి వరకూ ఈ కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవ రెడ్డి సహా 11 మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు వీర రాఘవ రెడ్డిపై అబిడ్స్, బంజారాహిల్స్, గోల్కొండ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నిందితుల రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 7న 20 మంది నిందితులు (మహిళలు, పురుషులు) సీఎస్ రంగరాజన్ ఇంటికి వెళ్లారు. రామదండు కోసం మనుషులను రికట్ చేయాలని, అలానే ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. రంగరాజన్ అందుకు వ్యతిరేకించినందుకు మొహం, శరీరంపై దాడికి పాల్పడ్డారు. మణికొండ పంచవటి కాలనీలో ఈనెల 8న వీర రాఘవరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో చేసిన నేరాన్ని రాఘవ రెడ్డి ఒప్పుకున్నాడు. దాడికి ముందు ఏ2గా ఉన్న నిందితుడు సాయన్నను దమ్మాయిగూడలోని ఉదా రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కలుసుకున్నారు.

**Standard Glass™**

Customer Inspired Excellence

**STANDARD GLASS LINING TECHNOLOGY LIMITED**

**Registered Office:** D.12, Phase-1, IDA Jeedimetla, Hyderabad, Telangana-500055, India; **Corporate Office:** 10th Floor, PNR High Nest, Hydernagar, KPHB Colony, Hyderabad, Telangana - 500085, India

**Tel:** + 040 3518 2204; **E-mail:** corporate@standardglr.com; **Website:** www.standardglr.com

**EXTRACT OF STATEMENT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2024**

(All amounts are in Rs. Lakhs except share data or unless otherwise stated)

| Sl. No. | Particulars | Standalone | | | | | | Consolidated | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | | Nine months ended | | Year Ended | Quarter Ended | | | Nine months ended | | Year Ended |
| | | December 31, 2024 | September 30, 2024 | December 31, 2023 | December 31, 2024 | December 31, 2023 | March 31, 2024 | December 31, 2024 | September 30, 2024 | December 31, 2023 | December 31, 2024 | December 31, 2023 | March 31, 2024 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total Income | 4,414.04 | 6,406.02 | 5,258.04 | 15,136.56 | 14,727.69 | 21,712.71 | 14,283.40 | 16,795.72 | 13,783.31 | 45,493.22 | 34,323.86 | 54,968.08 |
| 2 | Net Profit for the period/year (before tax and exceptional items) | 687.45 | 1,004.24 | 839.29 | 2,357.24 | 2,295.77 | 3,445.62 | 2,157.02 | 2,934.10 | 1,702.22 | 7,130.92 | 4,886.48 | 7,980.10 |
| 3 | Net Profit for the period/year before tax (after exceptional items) | 687.45 | 1,004.24 | 839.29 | 2,357.24 | 2,295.77 | 3,445.62 | 2,157.02 | 2,934.10 | 1,702.22 | 7,130.92 | 4,886.48 | 7,980.10 |
| 4 | Net Profit for the period/year after tax (after exceptional items) | 546.24 | 800.40 | 609.10 | 1,832.46 | 1,682.06 | 2,637.20 | 1,589.20 | 2,090.45 | 1,247.45 | 5,216.02 | 3,588.35 | 6,001.08 |
| 5 | Total Comprehensive Income for the period/year | 545.06 | 791.31 | 607.35 | 1,829.45 | 1,683.39 | 2,638.93 | 1,586.38 | 2,078.29 | 1,245.69 | 5,213.56 | 3,596.73 | 6,005.01 |
| 6 | Equity Share Capital | 18,449.16 | 18,163.45 | 1,803.18 | 18,449.16 | 1,803.18 | 1,816.34 | 18,449.16 | 18,163.45 | 1,803.18 | 18,449.16 | 1,803.18 | 1,816.34 |
| 7 | Reserves (excluding Revaluation reserve) | | | | | | 31,561.10 | | | | | | 38,917.66 |
| 8 | Earnings per equity share (EPS) | | | | | | | | | | | | |
| | (1) Basic Earnings per equity share* | 0.30 | 0.44 | 0.37 | 1.01 | 1.04 | 1.59 | 0.82 | 1.07 | 0.67 | 2.71 | 2.18 | 3.52 |
| | (2) Diluted Earnings per equity share* | 0.30 | 0.44 | 0.37 | 1.01 | 1.04 | 1.59 | 0.82 | 1.07 | 0.67 | 2.71 | 2.18 | 3.52 |

*Not Annualised

**Note:**

1. The above is extract of the detailed format of Unaudited Standalone and Consolidated Financial results for the Quarter and Nine months ended December 31, 2024 filed with stock exchange(s) on February 12, 2025 under regulation 33 of securities and exchange board of India (Listing obligations and disclosure requirements ) Regulation, 2015. The full format of the aforementioned financial results is available on the stock exchange websites (www.nseindia.com & www.bseindia.com) and the company's website (www.standardglr.com).
2. The above results have been reviewed by audit committee and approved by board of directors at their meeting held on February 12, 2025.

The Financial Resutls can be accessed by scanning the QR Code

Place: Hyderabad
Date: February 12, 2025

**For and on behalf of the Board of Directors of**
Standard Glass Lining Technology Limited
Sd/-
Kandula Nageswara Rao
Managing Director
DIN: 00762497

CONCEPT



వ్యక్తి నుంచి బడా పరిశ్రమల వరకు వారి వారి ఉత్పాదకతకు పెంచి పోషించడానికి అనునిత్యం కావలసిన నాణ్యత పై దృష్టి, ఆరోగ్యకర పోటీతత్వం, క్రియాశీలత, మానవ వనరుల అభివృద్ధి, విలక్షణ ఆవిష్కరణలు లేదా ఇన్నొవేషన్లకు ప్రోత్స హించి, పెద్ద పీట వేస్తూ సుస్థిర దేశాభివృద్ధికి బాటలు వేయ డాన్ని జాతీయ ఉత్పాదకత దినం వేదికలు ఉపయోగపడు తున్నాయి. ఆధునిక డిజిటల్ ఏఐ యుగం అందిపుచ్చుకున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాంప్రదాయ పద్ధతులకు అవసరమైన సవరణలు చేసుకుంటూ ప్రగతి పరుగులు పెట్టించాలనే ఉద్దేశంతో జాతీయ ఉత్పాదకత దినం-2025 ఇతివృత్తంగా "ఆలోచనల నుంచి ప్రభావితం కావడం : స్టార్ట్అప్లో పోటీతత్వం పెంచడానికి మేధో సంపత్తి పరిరక్షణ" అనే అంశాన్ని తీసుకున్నారు. జాతీయాభివృద్ధి పరుగులు పెట్టించడానికి మనలో ఉద్భవించిన విలక్షణ ఆలోచనలు, ఆవిష్కరణలను క్షేత్ర స్థాయిలో ఆచరణలో పెట్ట డం నేటి కనీస అవసరంగా మారిందని ఈ వేదికలు వివరిస్తు న్నాయి. ఆర్థికాభివృద్ధి, ఆవిష్కరణలు, పరిశ్రమల్లో ఆరోగ్యకర పోటీతత్వం, దీర్ఘకాలిక విజయాలకు మేధో సంపత్తిని రక్షించు కోవడం, వినుత్న ఆలోచనలకు ఆజ్యం పోయడం లాంటివి సుసాధ్యం చేయడానికి వ్యక్తులు, మేధావులు, విద్యావేత్తలు,

## 'ప్రపంచ స్టార్ట్అప్ల హబ్'గా భారతం !

పాలసీ మేకర్స్, పరిశ్రమలు కృషి చేయడం అవసరమని ప్రచారం చేయడం కొనసాగుతున్నది.
జాతీయ ఉత్పాదకత దినం రోజున అంకుర సంస్థలను ప్రోత్సహించడానికి పరిశ్రమల్లో లేదా కంపెనీల్లో కార్యశాలలు, వెబినార్లు, ఆన్లైన్ పోటీలు, హాకథాన్లు, కేసు స్టడీస్, సిఎస్ఆర్ చొరవ, ఐపిఆర్ రిజిస్ట్రేషన్లు, అర్హులకు అవార్డులు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్పాదకత అంటే తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తులు చేయడం మాత్రమే కాదని, మనం స్మార్ట్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం, నవ్య ఆలోచనలను ఆచరణలో పెట్టడం, భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని నూతన ఆవిష్కరణలకు ఆజ్యం పోయడం కొనసాగాలని గమనించాలి. ఈ మార్గంలో ఔత్సాహికులు, విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగులు, ఆవిష్కర్తలు, సృజనశీల మేధావులు తమ తమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని భావించాలి.
నేటి నవ్య ఆలోచనలు, ఆవిష్కరణలను సత్వరమే ఆచరణలో పెడుతూ, నేటి టెక్నాలజీ రేపు అవుట్డేట్ అవుతుందని గమనించి తమ తమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి అందురు కృషి చేస్తే ప్రపంచం దేశాల్లో "స్టార్ట్అప్ల హబ్గా భారతం" గుర్తించబడుతుందని ఆశిద్దాం, అత్యధిక ఉత్పాదకత రికార్డు చేసే స్థాయికి చేరుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజెపి తెలంగాణాలో కూడా పాగా వేయబోతుందా?

■ ఎమ్మెల్సీ ఎన్నికలలో చేతులెత్తేసిన బిఆర్ఎస్ ■ బి ఆర్ ఎస్ పార్టీకి పాతికేళ్ళు అయిన సందర్భంగా కెసి ఆర్ అందరిని కలిసే అవకాశం ■ వారిలో ఎందరిని తమ వైపు తిప్పుకోగలమన్నవ్యూహాలు రచిస్తున్న బిజేపి ■ అయితే బిజెపి కి తమ ఓటు బ్యాంకుని మళ్ళించి కాంగ్రెస్ ను ఓడించడానికి పథకం? ■ కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకుంటున్న కమలనాథులు



(తేజస్వి - హైదరాబాద్)

ఈ ఫిబ్రవరి 27 న తెలంగాణాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతు న్నాయి. ఉమ్మడి మెదక్,కరీంనగర్ ,ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాలకు ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోస్ట్ ,ఒక టీచర్ ఎమ్మెల్సీ పోస్ట్ బీఅలాగే ఉ మ్మడి నల్గొండ,ఖమ్మం ,వరంగల్ జిల్లాలకు ఒక టీచర్ ఎమ్మెల్సీ పోస్ట్ కి ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం మీద మూడు పోస్ట్ లకు ఎన్నికలు జరగబోతున్నాయి. బిజెపి మూడు పోస్ట్ లకు కూడా తమ అభ్యర్థులను బరిలో నిలబెట్టింది. కాంగ్రెస్ ఒక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటుకు మాత్రమె పోటి చేస్తుంది. ఈ పోటిలకు కాంగ్రెస్ ,బిజెపి బలంగానే పోటి పడబోతున్నాయి. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బిఆర్ ఎస్ అసలు ఈ పోటికి దూరంగా ఉండటం. అలాగే ఇండిపెండెంట్ లకు కూడా మద్దతు ప్రకటించే పరిస్థితి కూడా లేకపోవడం.బి ఆర్ ఎస్ మౌనం దేనికి సంకేతం?
గ్రాడ్యుయేట్ సీటుకి బి ఆర్ ఎస్ తరపున పోటి చేయడానికి పార్టి నేతలు ఆసక్తి చూపించినా కెసి ఆర్ మాత్రం పార్టిని ఎన్నికలకు దూరం గానే ఉంచాలని నిర్ణయించుకున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు డిఎస్సి నోటిఫికేషన్ల విషయంలోనూ అలాగే రాష్ట్ర గ్రూప్స్ పరిక్షల విషయంలోనూ నిరాశపరిచి,ఎక్కువ ఈ కారణం వల్లే ఓటమి పాలైన బిఆర్ ఎస్ ను మళ్ళి ఆ ఓటమి భయమే వెంటాడుతుందా? పోటి చేసి ఓడిపోవడం కన్నా మిన్నకుండటం మేలన్న భావనతో ఉన్నారా? పరోక్షంగా బిజెపికి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారా? ప్రస్తుతం బి ఆర్ ఎస్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండటం మాత్రం అనేక సందేహాలకు తావిస్తున్నది. కరీం నగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ,డాక్టర్ బి ఎన్ రావు, శేఖరరావు, రాజారాం యాదవ్ లాంటి వారు కరీంనగర్-మెదక్-నిజామాబాద్ -ఆదిలాబాద్ గ్రాడ్యు యేట్ సీటు కోసం ప్రయత్నం చేసినా కెసి ఆర్ అంగికరించ లేదన్నది పార్టినేతలు ఇచ్చిన సమాచారం.
ఇక్కడ బిఆర్ ఎస్ ఈ ఎమ్మెల్సీకి దూరంగా ఉండటానికి ఇంకో కారణం కూడా బలంగా వినిపిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటున్న బిఆర్ ఎస్ స్థానిక ఎన్నికలకు మాత్రం రెడి అన్న ధోరణిలో ఉందన్న ప్రచారం వినిపిస్తుంది. మరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెంటాడిన ఓటమి భయం స్థానిక ఎన్నికల్లో ఉండదా అంటే దానికి కొన్ని వాదనలు వినిపిస్తూ ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉం డరు కనుక కాంగ్రెస్ తన అధికార ప్రభావంతో గెలుపును తనకు సానుకూలంగా మార్చుకునే అవకాశం ఉందన్న కెసి ఆర్ లో ఉందని, అదే నిజమై బి ఆర్ ఎస్ ఓటమి పాలైతే అది పార్టీ ఇమేజ్ ని దెబ్బ తీస్తుందని కెసి ఆర్ అనుకోవడం వల్ల ఈ ఎన్నికలకు దూరంగా ఉ న్నారని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితి వేరు. ఇక్కడ ఓటర్లు కోట్ల సంఖ్యలో ఉంటారు. జనరల్ ఎన్నికల్లో ఎంతమంది ఓట్లు వేస్తారో స్థానిక ఎన్నికల్లో కూడా అంతేమంది ఓట్లు వేస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో లా కాకుండా ఇక్కడ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉంటాయని భావించడం వల్లే ఇలా కెసి ఆర్ చేసి ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
ఇంకో పక్క ఈ ఫిబ్రవరి 19 వ తేదిన కేసి ఆర్ నాయకత్వంలో ఒక ముఖ్యమైన సమావేశం జరగబోతుందన్న ప్రకటన వచ్చింది. ఈ సమావేశం పార్టి ఆఫీసు ఉన్న తెలంగాణ భవన్ లో ఆ రోజు మధ్యా హ్నం పన్నెండు గంటలకు జరగబోతుంది. ఈ సభకు ప్రజాప్రతి నిధులు,జిల్లాల అధ్యక్షులు,కార్పోరేషన్ల చైర్మేన్లు,నియోజకవర్గ స్థాయి నేతలతో సహా హాజరు కాబోతున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ బి ఆర్ ఎస్ పార్టి స్థాపించి పాతికేళ్ళు అయిన సందర్భంగా మాత్రమె కెసి ఆర్ అందరిని కలవబోతున్నారని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ఆ వేడుకలు, పార్టి సభ్యత్వ నమోదు, పార్టి నిర్మాణ విషయాలను విస్తృతంగా చర్చించడానికే కెసి ఆర్ ఈ సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి,కాంగ్రెస్ వైఫల్యాల గురించి కూడా చర్చ జరుగుతుందని చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైఫల్యాలను వ్యతిరేకించడానికి పార్టి పరంగా రూపొందించాల్సిన కార్యాచరణ గురించి కూడా పార్టి నాయకులు కెసి ఆర్ ప్రకటించబోతున్నారని కూడా కెటి ఆర్ ప్రకటిం చారు. అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టు లకు నేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం,ఇంకోవైపు ప్రజలను చైతన్యపరచటం వంటి విషయాల మీద ఈ సభ జరుగు తుందని కూడా స్పష్టం చేసారు. ఇవన్ని చెప్పినప్పటికీ కూడా ముందు జరగబోతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటి చేయకపోవడం గురించి నాయకుల తో చర్చించే సందర్భం ఈ సమావేశం కావొచ్చని కొందరు విశ్లేషకుల అభిప్రాయం.
ఇప్పటికే కెసి ఆర్ ప్రజల్లోకి రాకపోవడం, ఇంకో వైపు కెటిఆర్ ,హరీష్ రావు లాంటి నేతలు గట్టిగానే ప్రతిపక్షంగా నిలబడే ప్రయత్నం చేస్తున్నా ప్రజలు మాత్రం బి ఆర్ ఎస్ నేతగా గుర్తింపును కెసి ఆర్ కె ఇస్తూ ఉ ఒడటం వల్ల బీఇన్నాళ్ళకు కెసి ఆర్ ఈ సమావేశం నిర్వహించడం గురించి అనేకానేక అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఏదేమైనా ఇప్పటికే కొంత నమ్మకం కోల్పోతున్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల, సభ్యుల అందరిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత మాత్రం ఇప్పుడు కెసి ఆర్ మీద ఉంది అన్నది మాత్రం కాదనలేని సత్యం.
మరి ఈ సందర్భాన్ని బిజేపి తన పాగాను తెలంగాణాలో కూడా వేయ డానికి అనుకూలంగా వాడుకోబోతుంది అనేది ఇంకా బలంగా వినిపి స్తున్న వాదన. ఇప్పుడు కెసి ఆర్ కొత్త వ్యూహ రచనతోనే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నుండి తప్పుకున్నారని బిజెపి కి తమ ఓటు బ్యాంకుని మళ్ళిం చడానికి, తద్వారా కాంగ్రెస్ ను ఓడించడానికే ఈ సారి ప్రత్యక్షంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనబడకుండా పోయారన్నది కాంగ్రెస్ నాయకుల వాదన. ఈ విషయం గురించి పీసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ మధ్యనే జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గెలిపించినట్లే ఇప్పుడు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా గెలిపించేం దుకు వ్యూహ రచన చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ ఓట్లను బిజెపి పార్టీ గెలుపుకి దోహదపడేలా చేయడానికి లోపాయికారీ ఒప్పందాలు కూడా చేసుకుంటున్నారని కూడా ఆరోపణలు చేసారు. ఇంకో పక్క ఈ బి ఆర్ ఎస్ ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రం తీవ్రంగానే ప్రయత్నం చేస్తూ ఉంది.
ఇంకో పక్క డిల్లిలో సాధించిన ఘన విజయంతో బిజెపి ఇప్పుడు అదే నమ్మకాన్ని ఇక్కడ తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వ్యక్తం చేస్తుంది. డిల్లి ఎన్నికల్లో విజయం సాధించినట్టే ఈ నెలాఖరులో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా గెలిచి తీరుతామని ధీమాగా బిజెపి నేతలు అంటున్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ అదే స్థాయి నమ్మకాన్ని కనబరుస్తున్నారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ మాత్రం కాంగ్రెస్ బిజెపి మధ్యే ఉండబోతుంది. ఈ ఎన్నికల్లో మూడు పోస్ట్ లలో విజయం సాధించి తెలంగాణను కమలం బాట పట్టేలా చేయడానికి ఒక ట్రాక్ సిద్ధం చేయడమే బిజెపి టార్గెట్ గా పెట్టుకుంది. కాంగ్రెస్ కూడా ఎంతోకాలం నుండి పెండింగ్ లో ఉన్న డిఎస్సిని నిర్వహించి, కొంత ఉపాధ్యాయులను ఆకర్షించే చర్యలు కూడా చేబట్టింది. కొంత కాంగ్రెస్ కూడా గ్రౌండ్ వర్క్ చేసింది. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ నేతల మధ్య ఉన్న విభేదాల వల్ల ప్రభుత్వ పథకాలు అలాగే ప్రభుత్వ కార్యాచరణ ప్రజల మధ్యలోకి ఊహించిన స్థాయిలో వెళ్ళలేదు. చేసిన పనులను కూడా తగిన స్థాయిలో కాంగ్రెస్ ప్రచారం చేసుకోలేకపోతుంది. ఇప్పుడు కనుక గట్టి ప్రచారం చేసుకోకపోతే అటూ బిఆర్ ఎస్ ,ఇటు కాంగ్రెస్ కి కాకుండా ఐఇ ఎమ్మెల్సీ ఎన్నికలు బిజెపికి కలిసి వచ్చే విషయంగా మారినా ఆశ్చర్యం లేదు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల పెద్దగా తెలంగాణ రాజకీయ చిత్రం మారిపోయేది ఏమి ఉండదు కాని ఈ గెలుపు కొంత పార్టీల బలాబలాలకు బహిరంగ వేదికగా మారుతుంది.
ఇప్పటికే బిజేపి దేశం అంతా తన అధికార పట్టుని బిగించుకోవడానికి గట్టి వ్యూహాలతోనే ముందుకు సాగుతుంది.అసాధ్యాలను సుసాధ్యాలు చేస్తూ, ఎంతో కసరత్తు చేసే బిజెపికి ఒక చిన్న ఊతం తెలంగాణలో దొరికినా చాలు, ఇక తెలంగాణ కూడా బిజెపి ఖాతాలో పడటం ఖాయం. ఎందుకంటే ఒక్కసారి బిజెపి స్థిరపడ్డాక ఆ పార్టిని కదల్చడం ఎంత కష్టమో వివిధ రాష్ట్రాల రాజకీయాలు స్పష్టం చేస్తూనే ఉన్నాయి. ఆ ఊతం ఇప్పుడు తెలంగాణలో బిఆర్ ఎస్ కాబోతుంది అన్నది ప్రత్యక్షంగా కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణ అయినప్పటికీబీ తమ పార్టికి బలం ఉన్న ఉత్తర తెలంగాణలో అసలు నామినేషన్ కూడా వేయకపోవడం, కనీసం ఇండిపెండెంట్లకు కూడా మద్దతు ప్రకటించే పరిస్థితి లేకపోవడం చూస్తూ ఉంటే కొంత బిఆర్ ఎస్ బిజెపికి పరోక్ష మద్దతు,సహకారం అందించడానికి ఈసారి మౌనంగా ఉందేమో అన్న అనుమానాలు బలపడుతున్నాయి.
ఇక కాంగ్రెస్ కన్నా ముందే అభ్యర్థులను ప్రకటించడం బిజెపి కొంత ప్రయోజనకరమే అని చెప్పాలి. కాని వారు ఇంకా ఊహించిన స్థాయిలో ప్రచారంలోకి దిగలేదు.
కనుక కాంగ్రెస్ అధికారంలో ఉండటం వల్ల ఆలస్యంగా ప్రకటించినా కాంగ్రెస్ కూడా కొంత సానుకూల వాతావర ణం లోనే ఉందని అనుకోవచ్చు. ఏదేమైనా ఈ సారి బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉ ఒడకపోవడం అన్నది కాంగ్రెస్ నే ఎక్కువ భయపె దుతున్న అంశం. ఒక ప్రాంతీయ పార్టిని ఎదుర్కోవడానికి, దేశమంతా విస్తరిస్తూ పోతూ ఉన్న బిజెపి తో తలపడటానికి చాలా తేడా ఉంది.ఈ నేపథ్యంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు బిజెపికి సానుకూల వాతావరణాన్ని ఇచ్చి భవిష్యత్తులో ఇక్కడ కూడా డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడటానికి దోహదం అవుతాయో లేక కాంగ్రెస్ కి అనుకూలించి బిజెపి ఆశలపై నీళ్ళు చల్లుతాయో ఇక వేచి చూడాల్సిందే!

# బంగ్లా అల్లర్లలో రహస్య అజెండా

■ హిందు కుటుంబాలే లక్ష్యంగా అనేక దాడులు ■ 1400 మంది మృతి చెందినట్టు అధికారిక లెక్కలు ■ నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన 44 మంది పోలీసు అధికారులు ■ ఇళ్లు, వ్యాపార సముదాయాలు, ఆలయాలపై ప్రణాళికాబద్ధమైన దాడులు ■ ఇటీవల బంగ్లాలో పర్యటించిన ఐరాస బృందం ప్రత్యేక నివేదిక



బి.వి.రమణ
94407 40015

బంగ్లాదేశ్ వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో అల్లర్లు కొనసాగుతున్నాయి. ఇప్పికే ఆ దేశ ప్రధాన మంత్రి షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వదిలి పెట్టి పారిపోయారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం పోరాడిన వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వే షన్లు ఇవ్వాలని హసీనా ప్రభుత్వం 2018లో నిర్ణయించింది. అప్పుడు తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ ప్రతిపాదనను పక్కనపెట్టింది. అయితే, రిజర్వేషన్లు కల్పించాలని ఈ ఏడాది జూన్లో హైకోర్టు తీర్పు ఇవ్వడంతో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు 'స్టూడెంట్స్ అగైనెస్ట్ డిస్క్రిమినేషన్' అనే పేరుతో జూలైలో ఉద్యమాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ప్రారంభమైన ఈ ఉద్యమంలో క్రమంగా రోడ్లపైకి చేరి హింసాత్మకంగా మారింది. పోలీసుల కాల్పుల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు, నిరసనకారులు మరణించారు. దీంతో జూలై 21న 30 శాతం రిజర్వేషన్లను ఐదు శాతానికి కుదించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ నిరసనకారులు శాంతించలేదు.
బంగ్లాదేశ్ లో గతేడాది విద్యార్థుల ముసుగులో చెలరేగిన హింసాకాండలో హిందు కుటుంబాలే లక్ష్యంగా అనేక దాడులు జరిగాయని ఐక్యరాజ్య సమితి నివేదిక విడుదల చేసింది. అలర్లను అడ్డుగా పెట్టుకుని అనేక మతోన్మాద శక్తులు పెచ్చురిల్లాయని తెలిపింది. బంగ్లాలోని హిందువులపై విచక్షణారహిత దాడులు, హత్యలు, మానభంగాలు చోటుచేసుకున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లోని హిందూ సమూహాలు, అహ్మదీయ ముస్లిం వర్గాల మానవ హక్కులకు తీవ్ర ఉల్లంఘనలు జరిగినట్లు తేల్చింది.
హింసాత్మక ఘటనలు మొదలైన తర్వాత జూలై 1 నుంచి ఆగష్టు 15 మధ్య వరకు బంగ్లాదేశ్ లో దాదాపు 1,400 మంది మరణించినట్లు తేల్చారు. వీరితో పాటుగా వేలాది మంది తీవ్రంగా గాయపడ్డారని, మరింత మంది వికలాంగులుగా మారారని ఐరాస బృందం తేల్చింది. వీరిలో ఎక్కువ మంది బంగ్లా భద్రతా దళాల కాల్పుల్లో మరణించినట్లు నివేదిక అంచనా వేసింది. మొత్తం మృతుల్లో 12-13 శాతం మంది చిన్నారులు ఉన్నట్లు నిపుణుల బృందం తేల్చింది. ఈ నిరసనల్లో 44 మంది పోలీసు అధికారులు సైతం ప్రాణాలు కోల్పోయారు.
ప్రస్తుత బంగ్లా తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ అభ్యర్థన మేరకు ఆ దేశంలో పర్యటించిన ఐరాస బృందం.. ఈ ప్రత్యేక నివేదికను రూపొందించింది. ప్రభుత్వ కోరిక మేరకు వివిధ అంశాల్లో నిపుణులను బృందాలుగా ఏర్పాటు చేసి అక్కడికి పంపించారు. వీరిలో మానవ హక్కుల పరిశోధకులు, ఫోరెన్సిక్ వైద్యులు, ఆయుధ నిపుణులు వంటి వారున్నారు. వీరంతా.. వివిధ అంశాలను, ప్రభుత్వ నిఘా సమాచా రాన్ని, నివేదికల్ని ఆధారంగా చేసుకుని ఈ విషయాలను కనుక్కొన్నారు. కాగా.. ఈ మొత్తం దుర్ఘటనలకు అప్పటి అధికార యంత్రాగం, అధికారుల చర్యలే కారణమని తేల్చింది.
బంగ్లా మాజీ ప్రభుత్వం, భద్రతా, నిఘా వర్గాలతో పాటుగా అవామీ లీగ్ పార్టీతో సంబంధాలున్న అనేక హింసాత్మక అంశాలతో పాటుగా విద్యార్థుల ఆందోళనలో చోటుచేసుకున్న మానవ హక్కులపై ప్రత్యేకంగా ఐరాస ప్రత్యేక నివేదికను విడుదల చేసింది. దేశంలో మొదలైన అల్లర్లను అణిచివేసేందుకు అప్పటి ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించిందని తేల్చింది.
ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారుల్ని అణిచివేసేందుకు, సానుభూతిపరులను హింసాత్మకంగా అణిచివేసేందుకు ప్రభుత్వంలోని పెద్దలు అనుమతిచ్చిన్నట్లు గుర్తించింది.
ఈ అల్లర్లను అడ్డుగా పెట్టుకుని హిందువులకు చెందిన ఇళ్లు, వ్యాపార సముదాయాలు, ఆలయాలపై ప్రణాళికాబద్ధమైన దాడులు జరిగినట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక తేల్చింది. ఠాకుర్ గావ్, లాల్ మొనిర్ హట్, దినాజ్ పూర్, సిల్హెట్, కుల్నా, రంగ్ పూర్ వంటి ప్రాంతాలతో పాటు అనేక ఇతర గ్రామాల్లో హిందువులపై హింసాకాండ కొనసాగినట్లు తెలిపింది. రిజర్వేషన్ల పేరుతో మొదలైన ఉద్యమం క్రమంగా.. మతం రంగుపూసుకోగా ఆదేశంలోని హిందువులే లక్ష్యంగా దాడులకు పాల్పడ్డట్టు గుర్తించారు. అలాగే.. ఇక్కడ భారీగా చెలరేగిన హింసకు తట్టుకోలేక.. ఆస్తులు, సంపదలు వదిలేసి దాదాపు 30-40 వేల మంది హిందువులు భారత్ సరిహద్దు దగ్గర ఆశ్రయం పొందారని తెలిపింది. ఈ దాడులకు పాల్పడిన వాళ్లు.. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ ప్రాటీ, జమాత్ ఏ ఇస్లామీ సహా.. అనేక ముస్లిం మద్దతుదారులున్నారు, వారి సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని తేల్చారు. బంగ్లాలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్య్ర సమరయోధుల పిల్లలకు ప్రత్యేక కోటా వ్యవస్థను పునరుద్ధరిస్తూ షేక్ హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆదేశంలో అల్లర్లు చెలరేగాయి. ఇవి క్రమంగా చిలికి చిలికి గాలివానలా మారగా.. ఏకంగా ఆ దేశ రాజకీయ, సామాజిక అస్థిరతకు కారణమయ్యాయి. లక్షల మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తీవ్ర నిరసనలు తెలుపగా.. ఆదేశ ప్రధానమంత్రి షేక్ హసీనా దేశ విడిచి పారిపోవాల్సి వచ్చింది.
**ఎగసి'పడిన' కెరటం :** బంగ్లాదేశ్ ప్రధానిగా ఎక్కువ కాలం పని చేసిన రికార్డు షేక్ హసీనాది. 1975లో హసీనా తండ్రి రెహ్మాన్, తల్లి, సోదరులు హత్యకు గురైనప్పుడు హసీనా, ఆమె సోదరి రెహానా జర్మనీలో ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డారు. అప్పుడు ఆరేండ్ల పాటు ప్రవాస జీవితం గడిపిన తర్వాత 1981లో ఆమె అవామీ లీగ్ పార్టీ నాయకత్వ బాధ్యతలు తీసుకున్నారు. రాజకీయాల్లోకి వచ్చాక అనేక నిర్బంధాలను ఎదుర్కొని నిలదొక్కుకున్నారు. 1991 ఎన్నికల్లో ఓడిపోయినా.. 1996 ఎన్నికల్లో గెలిచి మొదటిసారి ప్రధాని అయ్యారు. 2001 ఎన్నికల్లో మళ్లీ బీఎన్పీ చేతిలో ఓటమి చవిచూశారు. 2009లో మరోసారి ప్రధాని అయిన హసీనా అప్పటినుంచి 15 ఏండ్లుగా అప్రతిహతంగా నాలుగు పర్యాయాలు గెలిచి ప్రధానిగా కొనసాగారు. హసీనాపై 19 సార్లు హత్యాయత్నాలు జరిగాయి. 2004లోగ్రనేడ్ దాడి నుంచి ఆమె తృటితో తప్పించుకున్నారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి బంగ్లాదేశ్ దిశ, దశను మార్చారని ఆమె పేరు తెచ్చుకున్నారు. సైన్యం పెత్తనం, తిరుగుబాట్లతో దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగవుతున్న వేళ బంగ్లా రాజకీయాల్లోకి వచ్చిన ఆమె ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. అయి-ఽతే, అదే స్థాయిలో ఆమె నియంతృత్వ శైలిని ప్రదర్శించారనే విమర్శలూ ఉన్నాయి.

# అమెరికా అభ్యంతరాలతో.. అయోమయంలో భారత్ యువత...!

■ భారత్పై విషం చిమ్ము తున్న తెల్లదొరల దేశం ■ చదువుకోసం వస్తే... సదువుకోండన్న అమెరికా అధ్యక్షుడు ■ పార్ట్ టైం మాటున ఉద్యోగం అంటే సహించబోమని ప్రకటన ■ ఇప్పటికే అక్రమంగా నివాసముంటున్నారంటూ పలువురి భారతీయుల గెంటివేత ■ ప్రత్యేక సైనిక విమానాలలో భారత్ కు తరలిస్తున్న అమెరికన్ అధికారులు



వి.వి.వెంకటేశ్వరరావు
63008 66637

అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలు.. అభ్యంతరాలతో భారత యువత అయోమయంలో పడిందని చెప్పాలి. దూరపు కొండలు ఎంతో నునుపు.. అన్న చందాన తయారైంది అగ్రరాజ్యమైన అమెరికాలో ఉన్నత విద్యా.. పార్ట్ టైం ఉ ద్యోగం. తెల్లదొరల దేశం భారత్పై విషం చిమ్ముతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ దేశాలన్నీ అమెరికా చెప్పుచేతల్లోనే ఉండాలన్న ఏకైక ఆకాంక్షతో ఆదేశ నూతన అధ్యక్షుడు డొనాల్డ్ జె. ట్రంప్ తాజా నిర్ణయాలు ఇతర దేశాల వారికి మరణ శాసనంగా మారుతున్నాయడంలో ఎటువంటి సందేహం లేదు. అమెరికా అంటే.. అందరికీ అదో ఉత్సాహం. కొద్దోగొప్పో ఆస్తులున్నవారి కుటుంబ సభ్యుల పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తరువాత పీజీ కోర్సులు చేయడానికి అమెరికాతో పాటు విదేశాలకు పంపించడం పరిపాటైపోయింది.
మే 2024 నాటికి, దేశం వెలుపల నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన వారు దాదాపు 35.42 మిలియన్ల మంది ఉన్నారు. వీరిలో 15.85 మిలియన్ల మంది నాన్-రెసిడెంట్ ఇండియన్లు (ఎన్.ఆర్.ఐలు), మరో 19.57 మిలియన్ల మంది భారత సంతతికి చెందినవారు ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో భారతీయులు ఉన్నారు , యునైటెడ్ కింగ్డమ్, కెనడా, యునైటెడ్ స్టేట్స్, జర్మని, జపాన్, టోక్యో, మలేషియా, దక్షిణాఫ్రికా, యూఏఈ, సౌదీ అరేబియా, సింగపూర్, మారిషస్, మయన్మార్ వంటి ప్రదేశాలలో గణనీయ సంఖ్యలో ఉ న్నారు. వీరంతా ఉన్నత విద్యాభ్యాసం కోసం పెద్ద సంఖ్యలో మన దేశం నుండి వెళ్తున్నవారే. దశాబ్దాల కాలం నుండి జరుగుతున్న ఈ సాంప్రదాయానికి అమెరికా నూతన అధ్యక్షుడిగా రెండవ సారి పదవీ బాధ్యతలు చేపట్టిన ట్రంప్ విద్యార్థులపై కొరడా ఝుళిపించడం ప్రారంభమైంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం వచ్చిన విద్యార్థులు అమెరికాలో చదువుకోవాలే తప్ప.. ఎటువంటి పార్ట్టైమ్ ఉ ద్యోగాలు చేయడానికి వీలులేదని శాసనం చేయడంతో కథ అడ్డం తిరిగినట్లు అయ్యింది. నిన్నమొన్నటి వరకూ అమెరికాలో ఎంతో ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఆడుతూ..పాడుతూ.. మాతృదేశాన్ని.. పుట్టినగడ్డను కూడా మర్చిపోయి.. సమయం దొరికినప్పుడు మాత్రమే అమ్మానాన్నలతో మాట్లాడే ఎంతో మంది విద్యార్థుల నెత్తిన ట్రంప్ నిర్ణయం పిడుగు పడినట్లు అయ్యింది. దీంతో అక్కడ ఉన్నత చదువులు కొనసాగించలేక కొంతమంది.. పార్ట్టైమ్ ఉద్యోగాలతో ఇప్పటి వరకూ నెట్టుకు వస్తున్న వారి పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లైంది. విదేశీ విద్యాభ్యాసం అంటే తలకు మించిన భారం అన్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయినా.. అప్పోసొప్పో చేసి మరి వారి పిల్లల్ని విదేశాలకు పంపేందుకు ఎంతో మంది తల్లితండ్రులు పడుతున్న పాట్లు లెక్కకు మించినన్ని ఉన్నాయి. కానీ పిల్లల భవిష్యత్తు కోసమే తాము ఈ నిర్ణయం తీసుకున్నా మంటూ.. బావురుమంటున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉందనే చెప్పాలి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అమెరికాలో గోప్యంగా ఉద్యోగం చేస్తూ... పార్ట్టైమ్ పనులు చేస్తున్న వారి గుర్తించి తిరిగి స్వదేశానికి పంపిచేవారి సంఖ్య కూడా దాదాపు 1800 మందికి పైగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వర్క్ వీసాతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారికంటే.. పీజీ చదువుల కోసం వెళ్ళి అక్కడ విద్యాభ్యాసంతోపాటు స్థానిక ఖర్చులను భరించడానికి పార్ట్టైమ్ పనులు చేసేవారి చేతులకు అమెరికా బేడీలు వేసే పరిస్థితి ఏర్పడింది. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో అగ్రరాజ్యం నుండి మాతృదేశానికి కట్టుదిట్టమైన భద్రత మధ్య తిరిగి చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న వారికి అక్కడి కంపెనీలు ఉద్యోగ అవకాశం కల్పించేంత వరకూ వారు స్వదేశంలో ఉండాల్సిందే. లేదంటే.. వారి స్వదేశానికి తిరిగి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అలా ఉంటే.. వారిని అక్రమ వలసదారులుగా గుర్తించి.. అమెరికా దేశ చట్టా ప్రకారం వారికి శిక్షించేందు ట్రంప్ సర్కార్ నిర్ణయించింది.

**స్వదేశానికి తిరిగొస్తున్న వారి ప్రభావంతో నిరుద్యోగ సమస్య..?!**

ఈ నేపథ్యంలో అమెరికా నుండి స్వదేశానికి తిరిగి వస్తున్న యువతతో.. మన దేశంలో నిరుద్యోగ సమస్య తలెత్తే ప్రమాదం పొంచి ఉందనే భయాందోళనలు కలుగుతున్నాయి. ఇప్పటికే భారత్లో విద్యావంతుల సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉంది. జూన్ 2024 నాటికి భారతదేశంలోని నిరుద్యోగుల రేటు 9.2 శాతం ఉ న్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

(మిగతా రేపటి సంచికలో)

# వరుసగా ఏడో రోజూ నష్టాల్లోనే



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో ఈ ఉదయం సూచీలు రాణించాయి. వరుస నష్టాల నుంచి ఊరట లభించవచ్చనుకున్న తరుణంలో గురువారం ఎఫ్అండ్ఓ వీక్లీ ఎక్స్పైరీ ఉండడం, అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మళ్లీ సూచీలు వెనక్కి మళ్లాయి. దీంతో వరుసగా ఏడో రోజూ సూచీలు నష్టాలకే పరిమితం అయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 76,201.10 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,171.08) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల మద్దతుతో దాదాపు 600 పాయింట్ల మేర లాభపడి 76,764.53 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో మళ్లీ అమ్మకాల ఒత్తిడి కారణంగా 32.11 పాయింట్ల నష్టంతో 76,138.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 13.85 పాయింట్ల నష్టంతో 23,031.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 3 పైసలు బలపడి 86.92 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, ఎల్అండ్టీ, నెస్లే ఇండియా, ఎస్బీఐ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటా స్టీల్, బజాజ్ ఫిన్సర్వ్, సన్ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, జొమాటో షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2941.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## అపోలో హెల్త్కో మూడో త్రైమాసిక ఆర్థిక నివేదిక




2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ఆదాయాలు 14% పెరిగి రూ.5,527 కోట్లకు చేరుకున్నాయి 3 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ఈబీఐటీడీఏ 24% పెరిగి రూ. 762 కోట్లకు చేరుకున్నాయి. 3 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ పేట్ 52% పెరిగి రూ. 372 కోట్లకు చేరుకున్నాయి. 2026 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి 3 నుంచి 4 సంవత్సరాల కాలంలో 3,512 పడకలను జోడించే దిశగా అడుగులు వేస్తోంది. బెంగళూరు & చెన్నై అంతటా 1000 కంటే ఎక్కువ రోబోటిక్ కార్డియాక్ సర్జరీలను పూర్తి చేయడం ద్వారా అపోలో హాస్పిటల్స్ కార్డియాక్ కేర్లో ఒక మైలురాయిని సాధించింది మరియు వ్యాధి పురోగతి మరియు జన్యుశాస్త్రంపై దృష్టి సారించే ఏఐ మరియు డిజిటల్ ఆవిష్కరణల ద్వారా ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి అపోలో హాస్పిటల్స్ మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి, అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి, మాట్లాడుతూ "అపోలో హాస్పిటల్స్లో, మేము ఎల్లప్పుడూ మేము తాకిన జీవితాలను మరియు ఆరోగ్యకరమైన దేశం కోసం మేము సృష్టించే ప్రభావం ద్వారా విజయాన్ని కొలుస్తాము. 25 మూడో త్రైమాసికంలో ఆదాయాలు 14% పెరిగి ? 5,527 కోట్లకు మరియు ఈబీఐటీడీఏ 24% పెరిగి ? 762 కోట్లకు చేరుకున్నాయి, మా పనితీరు అవసరమైన ప్రతి ఒక్కరికీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను తీసుకురావడం ద్వారా ఆరోగ్యకరమైన భారతదేశం పట్ల మా నిబద్ధతను నిరూపిం. ఆర్థిక ఏడాది 26 నుండి 3 నుండి 4 సంవత్సరాలలో 11 ప్రదేశాలలో 3,512 పడకలను జోడించడానికి మేము ట్రాక్లో ఉన్నాము. భారతదేశాన్ని నయం చేయడం మరియు ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది జీవితాలను తాకడం అనే మా ఉద్దేశ్యాన్ని నొక్కి చెప్పే మా వృద్ధి కథను ఫలితాలు ప్రతిబింబిస్తాయి. ముంబై నుండి వారణాసి మరియు చెన్నై నుండి గురుగ్రామ్ వరకు, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అనేది ఒక ప్రత్యేక హక్కు కాదు, అందరికీ ప్రాథమిక హక్కు అని నిర్ధారించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.

## యూనికార్న్ నియామకాల్లో ముందంజలో హైదరాబాద్




:నౌక్రీ జాబ్స్పీక్ ఇండెక్స్ ప్రకారం, భారతీయ వైట్ కాలర్ ఉద్యోగ మార్కెట్ 2025ను 4% వృద్ధితో ప్రారంభించింది. ఇండెక్స్ 2,550 పాయింట్ల వద్ద నిలిచింది, ఇది ఎఫ్ఎంసీజీ (౦16%), ఇన్సూరెన్స్ (౦15%), ఫార్మా (౦11%) వంటి ప్రధాన రంగాలలో శక్తివంతమైన పనితీరును సూచిస్తుంది. ఐటీ నియామకాలు స్థిరంగా ఉన్నప్పటికీ (-1%), జైపూర్ వంటి కొత్త టెక్ హబ్లు 38% వృద్ధితో ప్రాముఖ్యతను చూపించాయి. నూతన నియామకాలు 3% వృద్ధితో స్థిరంగా కొనసాగాయి. ముఖ్యంగా నాన్-ఐటీ రంగాల ద్వారా. బ్యూటీ మరియు వెల్నెస్ రంగం 21% వృద్ధిని, కేపీఓ/రిసెర్చ్/అనలిటిక్స్ మరియు హాస్పిటాలిటీ రంగాలు వరుసగా 26% మరియు 18% వృద్ధిని నమోదు చేశాయి, ఇది యువ ప్రతిభకు విస్తృతమైన అవకాశాలను సూచిస్తుంది. హైదరాబాద్ యూనికార్న్ నియామకాల్లో ముందంజలో ఉంది. ప్రాంతీయ విస్తరణ థీమ్ను కొనసాగిస్తూ, యూనికార్న్లు జనవరిలో 25% నియామక వృద్ధిని చూపించాయి, హైదరాబాద్ 74% వృద్ధితో ముందంజలో ఉంది, తరువాత చెన్నై 60% వృద్ధితో ఉంది. ఈ ట్రెండ్ అనేక రంగాలను కవర్ చేస్తుంది, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్ యూనికార్న్లు 35% వృద్ధిని, ఐటీ మరియు ఇంటర్నెట్/ఇకామర్స్ యూనికార్న్లు వరుసగా 16% మరియు 18% వృద్ధిని చూపించాయి. నౌక్రీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ డాక్టర్ పవన్ గోయల్ మాట్లాడుతూ, "2024లో, జనవరిలో 11% డీ-గ్రోత్తో మాకు నిరాశ కలిగించింది. దానికి విరుద్ధంగా, 2025 సానుకూలంగా ప్రారంభమైంది. ఐటీ పునరుద్ధరణ స్థిరపడుతున్నందున 4% నియామక వృద్ధి మితంగా ఉందిబీ అయితే, ఎఫ్ఎంసీజీ, ఫార్మా, ఇన్సూరెన్స్ మరియు హాస్పిటాలిటీ వంటి ప్రధాన రంగాలలో శక్తివంతమైన వృద్ధి వైట్ కాలర్ నియామకాలకు 2025లో మంచి సూచనలను ఇస్తుంది." అన్నారు.

## టాటా ఎల్క్సీ - గరుడ ఏరోస్పేస్ అవగాహన ఒప్పందం




డిజైన్ మరియు టెక్నాలజీ సేవలలో ప్రపంచ అగ్రగామి అయిన టాటా ఎల్క్సీ మరియు మార్గదర్శక మానవరహిత వైమానిక వాహనం తయారీదారు అయిన గరుడ ఏరోస్పేస్, ఏరో ఇండియా 2025, ఫిబ్రవరి 14.10 నుంచి జరగనున్న ఆసియాలో అతిపెద్ద ఎయిర్షోలో అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ భాగస్వామ్యం 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు మద్దతునిస్తూ వ్యవసాయం మరియు స్మార్ట్ సిటీలతో పాటు భారతీయ రక్షణ అనువర్తనాల కోసం ప్రత్యేకంగా స్వదేశీ డ్రోన్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకమైన మానవరహిత వైమానిక వాహనం డిజైన్, ఇంజనీరింగ్ మరియు ధృవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. టాటా ఎల్క్సీలోని ఏరోస్పేస్, రైల్ & ఆఫ్-హైవే హెడ్ జయరాజ్ రాజపాండియన్ మాట్లాడుతూ: "గరుడ ఏరోస్పేస్తో మా భాగస్వామ్యం భారతదేశం ఏరోస్పేస్ ఆశయాలలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. ఏఐ -ఆధారిత మానవరహిత వైమానిక వాహనం పురోగతిని నడపడం ద్వారా, మేము భారతదేశ రక్షణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాము మరియు ఏరోస్పేస్ టెక్నాలజీలలో దేశం యొక్క స్వావలంబనను బలోపేతం చేస్తున్నామన్నారు.

## ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్
## మూడవ త్రైమాసిక రాబడి రూ.700 కోట్లు

Payments Bank

ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ నేడు డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికానికి తన ఏకీకృత ఫలితాలను ప్రకటించింది. త్రైమాసిక ఆదాయం రూ.700 కోట్లను అధిగమించగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 49% వృద్ధి చెందింది. బ్యాంక్ నికర లాభాలు రూ.18.5 కోట్లు కాగా, ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే, ఈ ఆర్థిక సంవత్సరంలోని మూడవ త్రైమాసికంలో 70% వార్షిక వృద్ధితో రూ.87 కోట్లకు చేరుకుంది ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ అనుబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ, "మా బ్యాంకింగ్ మోడల్ బలాన్ని పునరుద్ఘాటిస్తూ, మరో త్రైమాసికంలో అద్భుతమైన వృద్ధిని ప్రకటిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. పూర్తిగా ఇంటిగ్రేటెడ్, టెక్నాలజీ ఆధారిత బ్యాంకింగ్ ప్లాట్ఫామ్గా, మేము పట్టణ మరియు గ్రామీణ వినియోగదారుల విభిన్న ఆర్థిక అవసరాలను తీరుస్తూనే ఉన్నాము. ముఖ్యంగా, మేము ఇప్పుడు భారతదేశంలో మూడవ అతిపెద్ద మొబైల్ బ్యాంక్ మరియు సురక్షితమైన రెండవ ఖాతా కోసం ఇష్టపడే ఎంపికగా మేము నిలిచాము" అని వివరించారు

# బుక్ ఏ ఛేంజ్ను ఆవిష్కరించిన బుక్ మై షో ఫౌండేషన్




బుక్ మై షో ఫౌండేషన్ సగర్వంగా బుక్ ఏ ఛేంజ్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఇది సంగీతం, ప్రదర్శన కళల పరివర్తన శక్తి ద్వారా నిరుపేద ప్రతిభావంతుల జీవితాలను సుసంపన్నం చేయడానికి అంకితం చేయబడింది. బుక్ ఏ ఛేంజ్ ప్రారంభం గురించి బుక్ ఏ ఛేంజ్ హెడ్ ఫర్జానా కామా బాల్పాండే మాట్లాడుతూ, "బుక్ ఏ ఛేంజ్ ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇక్కడ కళల ద్వారా మార్పు తీసుకురావాలనే మా నిబద్ధత మరింత లోతుగా, విస్తరించే విధంగా ఉంటుంది. కలలను పెంపొందించడం, అంతరాలను తగ్గించడం, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న సమ్మిళిత ప్రాప్యతను సృష్టించడం ద్వారా మా ప్రభావాన్ని విస్తరించాలని బుక్ ఏ ఛేంజ్తో మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. సంగీతం, ప్రదర్శన కళలకు ప్రాప్యతను అందరికీ అందుబాటు లోకి తీసుకురావాలని, అట్టడుగున ఉన్న వ్యక్తులు, సమూహాలకు సాధికారత కల్పించాలని, తదుపరి తరం పరిశ్రమ మార్గదర్శకులకు స్ఫూర్తినివ్వాలని మేం కోరుకుంటున్నాం. మా ప్రయాణం కేవలం కళల గురించి కాదుబీ ఇది ప్రేరణ, భాగస్వామ్యం, అందరికీ ప్రకాశవంతమైన ప్రపంచం కోసం అవిశ్రాంతంగా ప్రయత్నించడం గురించి" అని అన్నారు. ఢిల్లీకి తన పరిధిని విస్తరిస్తూ, బుక్ఏచేంజ్ మ్యూజిక్ బస్ అనే మొబైల్ రికార్డింగ్ స్టూడియోకు మద్దతు ఇచ్చింది. ఇది 6,000 మందికి పైగా పిల్లలకు గేయ రచన, రికార్డింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్లో చక్కటి అనుభ వాన్ని అందిస్తుంది. సంగీతపు ఆనందాన్ని మరింత వ్యాప్తి చేస్తూ, »#MusicForAll కార్యక్రమం సీనియర్ సిటిజన్ గృహాలు, అనాథాశ్రమాలలో థెరప్యూటిక్ మ్యూజిక్ సెషన్లను నిర్వహించడం ద్వారా తరతరాలుగా కొనసాగుతూ వచ్చిన సంగీతంతో నయం చేసే శక్తిని పునరుద్ఘాటిస్తుంది. ఈ ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా, బుక్ ఏ చేంజ్ సంగీతాన్ని సాధికారత, వ్యక్తీకరణ, సామాజిక మార్పునకు ఒక శక్తిగా సమర్థిస్తూనే ఉంది. తన ప్రభావాన్ని శక్తివంతంగా ప్రదర్శించే విధంగా బుక్ ఏ ఛేంజ్ ఇటీవల 20 మంది విద్యార్థులు, ఐదుగురు సంగీత అధ్యాపకులతో కూడిన 25 మంది లబ్ధిదారులను ముంబైలోని కోల్డ్ప్లే యొక్క మ్యూజిక్ ఆఫ్ ది స్పి యర్స్ వరల్డ్ టూర్కు పరివర్తనకరమైన ప్రయాణంలో తీసుకెళ్లింది. ఇది చాలా మందికి జీవితాన్ని మార్చే మొదటి అడుగుగా గుర్తించబడింది. ఈ కచేరీకి హాజరు కావడం విద్యార్థులకు ఉత్సాహాన్నిచ్చింది. లబ్ధిదారు లలో ఒకరైన నిఖిల్ బిడ్లాన్ తన ఉత్సాహాన్ని పంచుకుంటూ, "నా జీవితంలో మొదటి కచేరీకి హాజరైనందుకు నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను! సంగీతం, లైట్లు, శక్తి - ప్రతిదీ ఒక కలలా అనిపించింది. మీరు నమ్మితే ఏదైనా సాధ్యమే అనే భావన నాకు కలిగింది. నేను ఈ రోజును ఎప్పటికీ మర్చిపోలేను" అని అన్నాడు. ఆర్య భోయిర్ ఈ భావాన్ని ప్రతిధ్వనిస్తూ, "సంగీతం ప్రారంభమైనప్పుడు, నేను లోపల చాలా సంతోషంగా ఉన్నా ను. నేను కళ్ళు మూసుకుని విన్నాను. ఇది ఇప్పటివరకు అత్యుత్తమ అనుభూతి. ఇప్పుడు, నేను మరింత నేర్చుకోవాలనుకుంటు న్నాను, మరింత సాధన చేయాలనుకుంటున్నాను. బహుశా ఏదో ఒక రోజు నేను కూడా అలాంటి వేదికపై ఉండగలను" అని అన్నాడు.

# ఇండియా ఎనర్జీ వీక్ 2025లో టయోటా కిర్లోస్కర్ మోటార్




న్యూఢిల్లీ - 2047 నాటికి ఇంధన స్వాతంత్ర్యం మరియు 2070 నాటికి నికర జీరో అనే భారతదేశ దార్శనికతకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, టయోటా కిర్లోస్కర్ మోటార్ ఫిబ్రవరి 11 నుండి 14 వరకు ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ 2025లో పాల్గొంది. ఇంధన స్వావలంబనను సాధించడానికి మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి ఆచరణాత్మకమైన మరియు స్కేలబుల్ క్లీన్ ఎనర్జీ పరిష్కారాలను ప్రదర్శించడానికి ఇండియా ఎనర్జీ వీక్ 2025 ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమం ప్రపంచ రాజకీయ నాయకులు, విధాన నిర్ణేతలు, ఆలోచనా నాయకులు, నిపుణులు మరియు తుది-వినియోగదారులను ఇంధన దృశ్యం, సాంకేతికతలు, పరిశ్రమ ధోరణులు మరియు విధాన దృక్పథంపై చర్చించడానికి ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్పొరేట్ వ్యవహారాలు మరియు పాలన యొక్క కంట్రీ హెడ్ & ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ గులాటి మాట్లాడుతూ, "ఇండియా ఎనర్జీ వీక్ శక్తి, చలనశీలత మరియు సాంకేతిక ఆటగాళ్లను ఒకే ఉమ్మడి వేదిక కిందకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుంది, తద్వారా అవగాహనను సృష్టిస్తుంది మరియు స్వచ్ఛమైన శక్తి మరియు స్థిరమైన చలనశీలత యొక్క కారణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. సమగ్ర పర్యావరణ నిర్వహణను కొనసాగించ డంలో భాగంగా, పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు, నీటి కొరత మరియు జీవవైవిధ్య నష్టం వంటి పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి టయోటా గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఛాలెంజ్ 2050 ను 2015లో ప్రకటించారు. గ్రహం మరియు సమాజంపై నికర సానుకూల ప్రభావాన్ని సృష్టించే సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన టయోటా గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఛాలెంజ్ 2050 వాహన ఉత్పత్తికి మించి ప్లాంట్ కార్యకలాపాలను మరియు మొత్తం విలువ గొలుసును డీకార్బనైజ్ చేయడానికి క్లీన్ ఎనర్జీ స్వీకరణ మరియు శక్తి సామర్థ్యాన్ని పెంచడానికి వ్యూహాలను ఏకీకృతం చేస్తుంది.

# స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ మొదటి ఎడిషను ప్రారంభించనున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : నాయకత్వ చర్చలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తూ సోల్ లీడర్షిప్ కాన్క్లేవ్ యొక్క మొదటి ఎడిషన్ 2025 ఫిబ్రవరి 21 మరియు 22 తేదీలలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమం రాజకీయాలు, క్రీడలు, కళలు మరియు మీడియా, ఆధ్యాత్మిక ప్రపంచం, ప్రజా విధానం, వ్యాపారం మరియు సామాజిక రంగాలకు చెందిన నాయకులను వారి వ్యక్తిగత నాయకత్వ ప్రయాణాల గురించి మాట్లాడటానికి, పరిజ్ఞానం తో కూడిన సంభాషణలలో పాల్గొనడానికి మరియు కొత్త తరం ఆలోచనాపరులను ప్రేరేపించడానికి పరివర్తనాత్మక నాయకత్వ అనుభవాలను పంచుకోవడానికి ఒకచోట చేర్చుతుంది. సోల్ లీడర్షి ప్ కాన్క్లేవ్ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు, అక్కడ ఆయన అధికారికంగా స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్అ నే ప్రీమియర్, ప్రైవేట్ నిధులతో నడిచే నాయకత్వ సంస్థను ప్రకటిస్తారు. టోరెంట్ గ్రూప్ చైర్మన్ ఎమెరిటస్ సుధీర్ మెహతా, హెచ్డిఎఫ్సి లిమిటెడ్ మాజీ చైర్మన్ దీపక్ పరేఖ్బీ సన్ ఫార్మాస్యూటికల్స్ దిలీప్ సంఘ్వీబీ జైడస్ లైఫ్సైన్సెస్ లిమిటెడ్ చైర్మన్ పంకజ్ పటేల్బీ జెఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్బీ మరియు కోటక్ మహీంద్రా బ్యాంక్ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉదయ్ కోటక్ వంటి ఒకే తరహా ఆలోచనలు కలిగిన వ్యక్తుల బృందం దీనిని స్థాపించింది. సోల్ లీడర్షిప్ కాన్క్లేవ్ యొక్క ప్రారంభ ఎడిషన్ నాయకత్వాన్ని మనము చూసే మరియు చర్చించే విధానాన్ని పునర్నిర్మించే ఒక మైలురాయి కార్యక్రమంగా ఉంటుందని హామీ ఇస్తుంది, వారి సంబంధిత రంగాలలో స్పష్టమైన ప్రభావాన్ని చూపిన వారి నుండి అమూల్యమైన పరిజ్ఞానం ను అందిస్తుంది.స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ డైరెక్టర్ ఇన్-చార్జ్ ( సౌరభ్ జోష్రి మాట్లాడుతూ, "నాయకత్వం అంటే ఇతరులకు మార్గనిర్దేశం చేయడం మాత్రమే కాదుబీ ఇది వారిని దార్శ నికత, ఉద్దేశ్యం మరియు సమగ్రతతో - ప్రజా శ్రేయస్సు కోసం - పనిచేయడానికి ప్రేరేపించడం గురించి. మన గౌరవనీయ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా, సోల్ వద్ద మా లక్ష్యం ఏమిటంటే, అధికారిక శిక్షణ ద్వారా భారతదేశంలో రాజకీయ నాయకత్వం యొక్క దృశ్యాన్ని విస్తృతం చేయడం మరియు రాజకీయ వంశపారంపర్యంగా కాకుండా యోగ్యత, నిబద్ధత మరియు ప్రజా సేవ పట్ల మక్కువ ద్వారా ఎదిగే వారిని తీర్చిదిద్దటం. సోల్ లీడర్షిప్ కాన్క్లేవ్ నాయకత్వం పై అర్థవంతమైన సంభాషణను మరియు సమాజంపై దాని లోతైన ప్రభావం ప్రేరేపించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది, కొత్త ఆలోచనలు వృద్ధి చెందడానికి, తదుపరి తరం నాయకులు ప్రేరణ పొందగల వేదికను సృష్టిస్తుంది" అని అన్నారు.

SOUL SCHOOL OF ULTIMATE LEADERSHIP | LEADERSHIP CONCLAVE 2025

# హైదరాబాద్లో క్యు & ఐ టు డే




హైదరాబాద్ : విద్యా రంగపు భవిష్యత్తుపై దృష్టి సారించే ఒక ప్రముఖ విద్యా కార్యక్రమం అయిన క్యు &ఐ టుడేను హైదరాబాద్లో క్యు & ఐ నిర్వహించింది. ఈ కార్యక్రమం నగరం అంతటా 50 కి పైగా విశిష్ట పాఠశాలలను ఒకచోట చేర్చింది, విద్యా నాయకులు మరియు దార్శనికులు సహకరించడానికి ఒక వేదికను సృష్టించింది కార్యక్రమం విద్యా రంగంలో ఆవిష్కరణ మరియు సహకారం కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చింది , భవిష్యత్తు కోసం విద్యార్థులను సిద్ధం చేయడానికి సంస్థలు సన్నద్ధం అయ్యేలా చూసింది. సాంకేతిక అనుసంధానం, అభివృద్ధి చెందుతున్న విద్యావేత్తల పాత్ర మరియు విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడానికి అవసరమైన నైపుణ్యాలు వంటి కీలకమైన అంశాలపై కీలక చర్చలు కేంద్రీకృతమయ్యాయి. కార్యక్రమానికి హాజరైనవారు ప్యానెల్ చర్చలలో పాల్గొన్నారు, సహచరులతో నెట్వర్క్ చేయబడ్డారు మరియు ఈ రంగంలోని నిపుణుల నుండి విలువైన పరిజ్ఞానం పొందారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్ , ఎసవికెఎం స్కూల్, కెనరీ ది స్కూల్, నల్ల మల్లా రెడ్డి ఫౌండేషన్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్, రేడియంట్ తపోవన్ స్కూల్, పియర్సన్ స్కూల్, కొంపల్లి , గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సహా పలు పాఠశాలల నుండి డైరెక్టర్లు, ప్రిన్సిపాల్లు మరియు నిర్ణయాధికారులు పాల్గొన్నారు, స్వాగతోపన్యాసం మరియు క్యు&ఐ గురించి పరిచయంతో కార్యక్రమం ప్రారంభమైంది. దీనిని అనుసరించి "వ్యక్తిగతీకరించిన అభ్యాసం యొక్క భవిష్యత్తు: సాంకేతికత, తరగతి గదులను ఎలా మారుస్తోంది" అనే అంశంపై చర్చ జరిగింది, ఇది మొత్తం కార్యక్రమాన్ని అనుసంధానితంగా మరియు ప్రేక్షకులకు ఆకర్షణీయంగా మార్చింది. ఈ చర్చలో ఎస్ వి కె ఎం స్కూల్ నుంచి సీనియర్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎబినేజర్ , నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, డైరెక్టర్, డాక్టర్ స్నేహ నల్ల, విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్ , సీనియర్ ప్రిన్సిపాల్, అరుణ కుమారి, కెనరీ ది స్కూల్, ప్రిన్సిపాల్ , డాక్టర్ ఇమ్మడి నవీన్ కుమార్, శివగంగ గ్రూప్ డైరెక్టర్ , తోట నివేదిత యాదవ్ పాల్గొన్నారు.

# కౌశల్ మేళా ప్రారంభించిన వెల్ స్పన్ ఫౌండేషన్




దిల్సుఖ్నగర్ ప్రాజెక్ట్ సెంటర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ లో జరిగిన ఆకర్షణీయమైన 'కౌశల్ మేళా' ద్వారా వెల్స్పన్ ఫౌండేషన్ తమ ఉపాధి అనుసంధానిత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ('ఎంప్లాయ్మెంట్ లింక్డ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ )ని ప్రారంభించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని అందుకుంది. ఈ ప్రభావవంతమైన ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించేందుకు కమ్యూనిటీ నాయకులు, వాటాదారులు మరియు లబ్ధిదారులను ఒకచోట చేర్చి, పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో గ్రామీణ యువతకు సాధికారత కల్పించడం మరియు అర్థవంతమైన ఉపాధి అవకాశాలకు వారిని అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా, 330 మంది యువతకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, మేసన్ - టైలింగ్, మరియు ప్లంబర్ - జనరల్ వంటి కోర్సులలో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు . పూర్తయిన తర్వాత వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి. కార్యక్రమంలో వెల్స్పన్ ఫౌండేషన్ ప్రతినిధి. మాట్లాడుతూ "ఈ కార్యక్రమం సమ్మిళిత వృద్ధిని పెంపొందించడానికి మరియు గ్రామీణ వర్గాల సాధికారత పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. యువతను ఉపాధి నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా, వ్యక్తిగత జీవనోపాధికి మించి పెద్ద సమాజానికి విస్తరించే అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించాలని మేము కట్టుబడి ఉన్నాము." అని అన్నారు

## 2027 నాటికి అనప్టిస్ శ్రామిక శక్తి రెట్టింపు

anaptyss PERFORMANCE : RECODED

న్యూఢిల్లీ : ప్రపంచ బిఎఫ్ఎస్ & ఐ పరిశ్రమలో డిజిటల్గా ఎనేబుల్ చేయబడిన మేనేజ్డ్ సర్వీసెస్ ప్రొవైడర్ అయిన అనప్టిస్ - 2027 నాటికి దేశంలో తన శ్రామిక శక్తిని రెట్టింపు చేయనుంది. గురుగ్రామ్, నోయిడా, పూణే, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు మరియు జైపూర్తో సహా బహుళ నగరాల నుండి 600 మందికి పైగా నిపుణులను నియమించాలని కంపెనీ యోచిస్తోంది. మోడల్ రిస్క్ మేనేజ్మెంట్, ఎంటర్ప్రైజ్ రిస్క్ మేనేజ్మెంట్, క్రెడిట్ రిస్క్ మేనేజ్మెంట్, క్రిప్టోకరెన్సీ, ఫ్రాడ్ అనలిటిక్స్, ఫండ్ మేనేజ్మెంట్ మరియు లాస్ మిటిగేషన్ వంటి అత్యంత ప్రత్యేక డొమైన్లలో నిచ్ డొమైన్ ప్రతిభను ఆకర్షించడంపై నియామక ప్రచారం దృష్టి పెడుతుంది. కంపెనీ నియామక ప్రయత్నాలపై , అనప్టిస్ సహ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ అనుజ్ ఖురానా మాట్లాడుతూ, " బిఎఫ్ఎస్ & ఐ లో మా మేనేజ్డ్ సర్వీసెస్ నైపుణ్యం కోసం బలమైన డిమాండ్ అద్భుతమైన వృద్ధికి దారితీసింది, ఇందులో గత సంవత్సరంలో టాప్లైన్ ఆదాయంలో 200% పెరుగుదల మరియు ఉద్యోగుల సంఖ్యలో 150% పెరుగుదల ఉన్నాయి. భారతదేశం మా వృద్ధి వ్యూహానికి కేంద్రంగా ఉంది, మా ప్రపంచ విస్తరణను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిభ మరియు ఆవిష్కరణల సరైన మిశ్రమాన్ని అందిస్తుంది. ఆర్థిక రంగం అభివృద్ధి చెందుతున్నప్పుడు, మార్కెట్ డిమాండ్ల కంటే ముందుండటానికి అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి చాలా అవసరం." అని అన్నారు.

## ఆన్లైన్ సురక్షితం కోసం లింక్డ్ఇన్ చిట్కాలు




లింక్డ్ఇన్ యొక్క తాజా వినియోగదారు పరిశోధన ప్రకారం, భారతదేశంలోని 10 మందిలో 8 మంది (82%) మంది నిపుణులు 2025 లో కొత్త ఉద్యోగం కోసం చూస్తున్నారు. నిపుణులు చురుకైన ఉద్యోగ మార్కెట్ను నావిగేట్ చేస్తున్నప్పుడు, ఆన్లైన్ ఉద్యోగ స్కామ్లు మరింత అధునాతనంగా మారుతున్నాయని గమనించడం ముఖ్యం. నకిలీ రిక్రూటర్ల నుండి చాలా మంచి ఆఫర్ల వరకు, చెడ్డ నటులు ఉద్యోగార్థులను వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడానికి లేదా డబ్బు పంపడానికి మోసగించడానికి కొత్త వ్యూహాలను ఉపయోగిస్తున్నారు. ఈ సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం, ఆన్లైన్ ఉద్యోగ శోధనలను మనం ఎలా సంప్రదిస్తామో పునరాలోచించడానికి ఇది మంచి సమయయిదేనిని జాగ్రత్తగా చూసుకోవాలి, దేనిని నివారించాలి మరియు ఎలా రక్షించబడాలి. స్కామ్లను గుర్తించడంలో, మీ సమాచారాన్ని కాపాడుకోవడంలో మరియు లింక్డ్ఇన్లో నమ్మకంగా ఉద్యోగ అవకాశాలను నావిగేట్ చేయడంలో మీకు సహాయపడే కొన్ని ముఖ్యమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. లింక్డ్ఇన్ ఇండియా లీగల్ & పబ్లిక్ పాలసీ హెడ్ అదితి ఝా మాటలాడుతూ, "సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం అనేది ఇంటర్నెట్ అంతటా భద్రతను ఎలా మెరుగుపరచవచ్చో ఆలోచించడానికి ఒక అవకాశం. లింక్డ్ఇన్లో, ప్రజలు తమ ఉద్యోగ శోధనలో సురక్షితంగా ఉండటానికి సహాయం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఉద్యోగ పోస్టింగ్లను జాగ్రత్తగా సంప్రదించడం మరియు దరఖాస్తు చేసుకునే ముందు అందుబాటులో ఉన్న అన్ని సమాచారాన్ని సమీక్షించడం చాలా అవసరం. దీనికి మద్దతుగా, ఉద్యోగ పోస్టింగ్లు, కంపెనీలు మరియు రిక్రూటర్ల గురించి ధృవీకరించబడిన వివరాలను హైలైట్ చేసే చర్యలను మేము ప్రవేశపెట్టామన్నారు.

## రోల్స్ రాయిస్ 'మేక్ ఇన్ ఇండియా'

ROLLS ROYCE

భారతదేశం పట్ల తన నిబద్ధతను రోల్స్ రాయిస్ బలోపేతం చేస్తోంది, రాబోయే ఐదు సంవత్సరాలలో దేశం నుండి సరఫరా గొలుసు సోర్సింగ్ను రెట్టింపు చేయాలనే ఉద్దేశ్యాన్ని సూచిస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి బలమైన ప్రతిపాదకుడిగా, రోల్స్ రాయిస్ తన సివిల్ ఏరోస్పేస్, డిఫెన్స్ మరియు పవర్ సిస్టమ్స్ వ్యాపారాల కోసం అనేక రకాల హై-ప్రెసిషన్ భాగాలు మరియు ఇంజిన్ భాగాలను అనేక భారతీయ భాగస్వాముల నుండి సేకరిస్తుంది మరియు దాని ప్రపంచ సరఫరా గొలుసులో భారతదేశం యొక్క భాగస్వామ్యాన్ని పెంచడానికి దీర్ఘకాలిక ప్రణాళికలను కలిగి ఉంది. భారతదేశ రక్షణ రంగంలో తన ఉనికిని మరియు భాగస్వామ్యాన్ని పెంచుకునే ప్రణాళికలతో, రోల్స్ రాయిస్ ఇప్పుడు అధునాతన ఏరోస్పేస్ ఇంజిన్లు, నావల్ ప్రొపల్షన్ సిస్టమ్స్, డీజిల్ ఇంజిన్లు మరియు గ్యాస్ టర్బైన్ ఇంజిన్ల కోసం సంక్లిష్ట భాగాల సోర్సింగ్ను పెంచడానికి ప్రయత్నిస్తుంది. కంపెనీ ప్రణాళికల గురించి రోల్స్-రాయిస్ చీఫ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫీసర్ నికోలా గ్రేడీ-స్మిత్ మాట్లాడుతూ "భారతదేశం గ్లోబల్ సోర్సింగ్కు ప్రాధాన్యత గల కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది, మరియు మా వ్యాపార వృద్ధికి మరియు 'మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్' అనే భారత ప్రభుత్వ దార్శనికతకు మద్దతు ఇవ్వడానికి ఇక్కడ మా భాగస్వామ్యాలను విస్తృతం చేయాలని మేము చూస్తున్నాము. సంవత్సరాలుగా, రోల్స్-రాయిస్ అత్యున్నత ప్రపంచ నాణ్యతా ప్రమాణాలను చేరుకోవడానికి దేశీయ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో సహాయపడింది. ప్రపంచ మార్కెట్ల కోసం స్థానికంగా సంక్లిష్టమైన ఇంజిన్ భాగాలను తయారు చేసే సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడటానికి, ప్రస్తుత మరియు సంభావ్య భవిష్యత్ భారతీయ సరఫరాదారులతో సంబంధాలను బలోపేతం చేయడంపై ఇప్పుడు దృష్టి కేంద్రీకరించబడింది." అన్నారు.

## కెఎస్ఎస్ఎల్తో ఎల్3 హర్రీస్ ఒప్పందం




పుణే, ౨భారత్ ఫోర్జ్ లిమిటెడ్ పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ అయిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ మరియు భారతదేశంలో అధునాతన రక్షణ మరియు భద్రతా పరికరాలకు మద్దతు ఇవ్వడంలో విస్తృత సహకారం కోసం ఎల్3 హర్రీస్ టెక్నాలజీస్ ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. రెండేళ్ల ఒప్పందం ప్రకారం, కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్ మరియు రికనైసెన్స్ టెక్నాలజీలలో పరస్పరం అంగీకరించబడిన అవకాశాలకు పరిష్కారాలను అందించడానికి రెండు కంపెనీలు సన్నిహిత సహకారంతో పని చేస్తాయి. భారతదేశంలో వ్యూహాత్మక కమ్యూనికేషన్ నెట్వర్క్ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి, యుఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ మరియు అనుబంధ ఇన్వెంటరీలలో 1 మిలియన్ కంటే ఎక్కువ ఫీల్డ్ రేడియోల ప్రస్తుత ప్రపంచ ఇన్స్టాల్ ఫుట్ప్రింట్ను విస్తరించడానికి ఎల్3 హర్రీస్ కు బలమైన, స్థానిక భాగస్వామిని అందిస్తుంది. "ఈ ఎంఓయు భారతదేశంలో భవిష్యత్ భాగస్వామ్యాలు మరియు అవకాశాలకు వేదికను ఏర్పాటు చేస్తుంది, ఇక్కడ ఎల్3 హర్రీస్ మరియు కెఎస్ఎస్ఎల్ ఉమ్మడి బలాలు దేశానికి జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి దోహదపడతాయి" అని ఎల్3 హర్రీస్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డేవ్ జాన్సన్ అన్నారు

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
14 ఫిబ్రవరి 2025


## సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉంది

### సైన్యం కీలక ప్రకటన

న్యూఢిల్లీ : భారత్-పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. "భారత్-పాక్ సైన్యాల మధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఈడీ పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలం రేగింది. కానీ, ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాము. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదు" అని భారత సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది. చెదురుమదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకొన్నాయన్న సైన్యం.. అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. జమ్మూకశ్మీర్ లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్ లో బుధవారం రాత్రి కాల్పుల విరమణ ఉల్లంఘన చోటుచేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వర్డ్ పోస్ట్ పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు 'భారీగా ప్రాణనష్టం' జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య వివరాలను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పుల విరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ ఏడాదిలో ఇదే తొలి ఘటన. అయితే, గత కొన్ని రోజులుగా వివిధ మార్గాల్లో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఫిబ్రవరి 4, 5 తేదీల మధ్య అర్ధరాత్రి కొంతమంది చొరబాటుదారులు భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా భారత సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఏడుగురు హతమయ్యారు. వీరిలో కొందరు పాక్ భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇక, ఫిబ్రవరి 8న రాజౌరీ సెక్టార్లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. జమ్మూ కశ్మీర్లోని అఖ్నూర్ సెక్టార్ సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్ వోసీ) వద్ద మంగళవారం జరిగిన బాంబు పేలుడులో ఇద్దరు సైనికులు మరణించారు. మరొకరు గాయపడ్డారు. మృతుల్లో ఒకరు కెప్టెన్.



# అమెరికాతో మిత్రబంధం

- యూఎస్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ తో మోడీ భేటీ
- అమెరికాలో ప్రధాని మోడీకి భారత సంతతి ప్రజల ఘన స్వాగతం
- నేడు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యే అవకాశం!

వాషింగ్టన్ : రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాకు చేరుకున్నారు. ఈసందర్భంగా అక్కడి భారత సంతతి ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. 'చల్లని వాతావరణం ఉన్నప్పటికీ, వాషింగ్టన్ డీసీలో తనకు ప్రత్యేకంగా స్వాగతం పలికినందుకు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్లో పోస్ట్ చేశారు. అంతే కాకుండా అమెరికాకు చేరుకున్న తర్వాత ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ తో భేటీ అయినట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలపై ఆమెతో చర్చలు జరిపినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత్ – అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో కొత్త అధ్యయనం మొదలైందని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాంగ్రెస్ చట్టసభ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులతో మోదీ భేటీ కానున్నట్లు వెల్లడించింది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. స్టార్లింక్ సేవలపై ఆయనతో చర్చించే అవకాశం ఉందంటూ పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇక, అమెరికాతో ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతమయ్యేందుకు తన పర్యటన దోహదపడుతుందని ఫ్రాన్స్, అమెరికా పర్యటనలకు బయలుదేరి వెళ్లే ముందు మోదీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్యం, రక్షణ, ఇంధన సరఫరా రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని సుదృఢం చేయడానికి తన పర్యటన ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇరువురు నేతలు తొలిసారి భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, సుంకాల రాయితీ, అక్రమ వలసదారులు తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.దీనికి ముందు ఫ్రాన్స్ లో పర్యటించిన మోదీ, ఏఐ యాక్షన్ సమ్మిట్కు ఆ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక అంశాలతో పాటు పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపైనా విస్తృతంగా చర్చలు జరిపారు.










## 16 నాటికి ఢిల్లీ సీఎం ఎంపిక

### ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించే అవకాశాలు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి ఐదు రోజులైనా ఇంకా నూతన ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. దీనిపై పార్టీ అధినాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ ఆదివారం భాజపా (BJP) శాసనసభా పక్ష నేతల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ భేటీలో పార్టీ జాతీయ నాయకత్వం నుంచి ఇద్దరు సీనియర్ సభ్యులు కూడా హాజరుకానున్నారు. ఈ సమావేశంలోనే తదుపరి ముఖ్యమంత్రి (Delhi New CM)ని ఎన్నుకోనున్నట్లు పార్టీ వర్గాలు తాజాగా వెల్లడించాయి.

ఇక, ఉప ముఖ్యమంత్రి పదవిని ఇద్దరికి ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రస్తుతం భాజపా పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, యూపీ, రాజస్థాన్లో ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉన్న సంగతి తెలిసిందే. సామాజిక సమీకరణాలకు అనుగుణంగా ఢిల్లీలోనూ అదే ఫార్ములాను అనుసరించాలని కమలదళం యోచిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, 'మినీ ఇండియా'ను ప్రతిబింబించేలా కొత్త కేబినెట్ ఎంపిక ఉండనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మాజీ సీఎం కేజ్రీవాల్ను ఓడించిన జాట్ వర్గానికి చెందిన పర్వేశ్ వర్మ ముందంజలో ఉన్నారు. ఆయనతో పాటు సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్ గుప్తా, ఆశిష్ సూద్, పవన్ శర్మ వంటి పలువురు నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యే, సిక్కు లేదా మహిళను సైతం పరిగణనలోకి తీసుకొనే అవకాశం ఉండొచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రస్తుతం ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న తర్వాతే సీఎం ఎంపిక, ప్రమాణస్వీకారం ఉండనుంది. ఇటీవల జరిగిన ఢిల్లీ (Delhi) అసెంబ్లీ ఎన్నికల్లో (Assembly Elections) మొత్తం 70 స్థానాలకు గాను భాజపా 48 స్థానాల్లో విజయఢంకా మోగించి తన 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. కాంగ్రెస్ ఖాతా తెరవలేక చతికిలపడిన విషయం తెలిసిందే.

## కన్నడ కాంగ్రెస్‌కు కొత్త సారథి

### పార్టీ అధ్యక్షుడి మార్పుపై జోరుగా ఊహాగానాలు



బెంగళూరు: రాష్ట్రంలో గ్రూపు విభేదాలతో పాటు నాయకత్వ మార్పు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా (Congress President) కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే చర్చలు సాగుతున్న తరుణంలోనే రాష్ట్ర ప్రజాపనుల శాఖా మంత్రి సతీశ్ జార్కిహొళి రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్లను కలిశారు. ఆయన ఏ అంశాలపై చర్చలు జరిపారనేది అంతుచిక్కని రహస్యంగా మారింది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తున్నా త్వరలోనే మంత్రివర్గ విస్తరణతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిని మార్పు చేయాలనే డిమాండ్ సాగుతున్న తరుణంలోనే సతీశ్జార్కిహొళి ఢిల్లీ వెళ్ళడం రాష్ట్ర రాజకీయాల్లో కుతూహలంగా మారింది. ఇదే సందర్భంలోనే సహకార శాఖా మంత్రి రాజణ్ణ కూడా ఢిల్లీ వెళ్ళడం ఆసక్తి రేకెత్తిస్తోంది. వీరిద్దరూ మంత్రులు సీఎం సిద్దరామయ్య గ్రూపునకు చెందినవారనే పేరుంది. పలు సందర్భాల్లో డీకే శివకుమార్ వ్యాఖ్యలకు తిప్పికొట్టేలా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. జనవరి మొదటి వారంలో హోంమంత్రి పరమేశ్వర్ ఏర్పాటు చేసిన దళిత మంత్రులకు విందు రాజకీయంగా మారుతుందనే కారణంతో గంటల వ్యవధిలో అధిష్ఠానం బ్రేక్ పెట్టిన తర్వాత తాజాగా అటువంటి విందు భేటీలకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలోనే సతీశ్ జార్కిహొళి ఢిల్లీ వెళ్ళడం, మరో వైపు హోంమంత్రి పరమేశ్వర్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలవడంతో రాజకీయంగా చర్చలు జోరందుకున్నాయి.

## ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతాం

- చర్చలకు అంగీకరించిన పుతిన్ : ట్రంప్
- మ్యూనిక్ భద్రతా సదస్సులో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ కు అవకాశం
- ఉక్రెయిన్-రష్యా యుద్ధం గురించి పుతిన్‌తో ఫోన్‌లో ట్రంప్ మాటామంతి
- ఈ సమావేశంలో సౌదీ యువరాజు కూడా భాగం కావచ్చని వెల్లడి

వాషింగ్టన్ : ఉక్రెయిన్ తో యుద్ధం ముగింపు దిశగా తమ బృందంతో చర్చలు జరిపేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకారానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఈ విషయంలో ఇద్దరం కలిసి పని చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. ఈ మేరకు పుతిన్తో ఫోన్లో మాడినట్లు ట్రంప్ తన సామాజిక మాధ్యమం ద్వారా పోస్టు చేశారు.

'కలిసి పని చేయడం వల్ల ఏదో ఒక రోజు గొప్ప లబ్ది చేకూరుతుంది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఇప్పటికే చాలా నష్టం వాటిల్లింది. యుద్ధంలో లక్షల మంది ప్రాణ నష్టాన్ని అరికట్టాలని అంగీకారానికి వచ్చాం. తక్షణమే చర్చలు మొదలు పెట్టేందుకు ఇరువురం అంగీకరించాం. కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాం. కామన్ సెన్స్ నినాదాన్ని ఇద్దరం గట్టిగా నమ్ముతున్నాం. ఒకరి దేశానికి మరొకరు సందర్శనకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాలర్ తదితర అంశాలతో పాటు ఇరుదేశాల బలాబలాల గురించి మాట్లాడుకున్నాం' అని రష్యాలో బందీగా ఉన్న అమెరికా టీచర్ మార్క్ ఫోగెల్ విడుదల అనంతరం పుతిన్తో మాట్లాడినట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి ముగింపు పలికేందుకు సిద్ధమైన అమెరికా జెలెన్ స్కీకి కీలక సూచనలు చేస్తోంది. ఉక్రెయిన్కు నాటో సభ్యత్వం ఇచ్చేదిలేదని స్పష్టమైన సంకేతాలు పంపింది. అలాగే రష్యా స్వాధీనం చేసుకున్న అన్ని భూభాగాలను తిరిగి దక్కించుకోవాలనే ఆశను వదులుకోవాలని సూచించింది. అంతర్జాతీయ మద్దతుతో చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి సిద్ధం కావాలని అమెరికా రక్షణమంత్రి పీట్ హెగ్సేత్ స్పష్టంచేశారు. ఉక్రెయిన్ రక్షణ కోసం ఐరోపా దేశాలు ఆర్థిక, సైనిక సహకారం అందించాలని కోరారు. శాంతిదళాలను కూడా పంపాలని సూచించారు. అయితే అమెరికా బలగాలు ఉండబోవని స్పష్టంచేశారు. ఇక రష్యా–ఉక్రెయిన్ల మధ్య పోరాటాన్ని ఆపేందుకు తన రాయబారి కీత్ కెల్లాగ్ను త్వరలో కీవ్కు పంపనున్నట్లు ట్రంప్ ఇటీవల తెలిపారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వచ్చే వారం మ్యూనిచ్లో జెలెన్స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు.

ఈ సమావేశంలో సౌదీ యువరాజు కూడా భాగం కావచ్చని వెల్లడించారు. ఇక



శాంతి చర్చలు వెంటనే మొదలవుతాయని పేర్కొన్నారు. రష్యా ఆక్రమణలో ఉన్న భూమి ఉక్రెయిన్ తిరిగి పొందే అవకాశాల్లేవని ట్రంప్ బాంబు పేల్చారు. దీంతో క్రిమియా సహా రష్యా ఆక్రమణల్లోని ప్రాంతాలపై ఉక్రెయిన్ ఆశలు సన్నగిల్లాయి. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్ రష్యాలో పర్యటించాలని పుతిన్ ఆహ్వానించారన్నారు.

ఇక ట్రంప్ తో ఫోన్కాల్ చర్చలపై జెలెన్స్కీ స్పందిస్తూ.. "మా మధ్య సమగ్రంగా చర్చలు జరిగాయి . కీవ్లో నిజమైన శాంతిని తీసుకొచ్చేందుకు ఏం చేయాలనే అంశంపై మాట్లాడుకొన్నాం. వీటిల్లో దౌత్య, సైనిక, ఆర్థిక అంశాలున్నాయి. తాను, పుతిన్తో మాట్లాడినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. పుతిన్, రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా శక్తి సరిపోతుందని నేను భావిస్తున్నాను" అని జెలెన్స్కీ టెలిగ్రామ్ ఛానెల్లో పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్ పై మ్యూనిచ్లో జరగనున్న సమావేశంలో జెలెన్ స్కీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో భేటీ కానున్నారు. మ్యూనిక్ భద్రతా సదస్సులో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించబోతున్నారు. మ్యూనిక్ సదస్సు తరువాత ట్రంప్ శాంతి ప్రక్రియ ప్రారంభిస్తారు.

## త్వరలో సౌదీలో పుతిన్‌తో ట్రంప్ భేటీ

### నాటో సభ్యత్వం, రష్యా ఆక్రమిత భూభాగాల విడుదలపై సన్నగిల్లిన కీవ్ ఆశలు



ఉక్రెయిన: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కీవ్ నాటో సభ్యత్వం ప్రాక్టికల్గా సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఉక్రెయిన్తో శాంతి చర్చల్లో రష్యా ప్రధాన డిమాండ్లలో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం.

ఆయన పుతిన్తో 90 నిమిషాల పాటు సుదీర్ఘంగా ఫోన్కాల్‌లో మాట్లాడిన తర్వాతే ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో తాను ఈ శాంతి చర్చల కోసం తొలిసారి సౌదీ అరేబియాలో భేటీ కావచ్చని ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్ పేర్కొన్నారు. తేదీలు ఇంకా ఫిక్స్ కాలేదని వెల్లడించారు. అలాగని ఈ భేటీలో భారీ జప్యం జరగదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సౌదీ యువరాజు కూడా భాగం కావచ్చని వెల్లడించారు. ఇక శాంతి చర్చలు వెంటనే మొదలవుతాయని పేర్కొన్నారు. రష్యా ఆక్రమణలో ఉన్న భూమి ఉక్రెయిన్ తిరిగి పొందే అవకాశాల్లేవని ట్రంప్ బాంబు పేల్చారు. దీంతో క్రిమియా సహా రష్యా ఆక్రమణల్లోని ప్రాంతాలపై ఉక్రెయిన్ ఆశలు సన్నగిల్లాయి. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్ రష్యాలో పర్యటించాలని పుతిన్ ఆహ్వానించారన్నారు.

ఇక ట్రంప్‌తో ఫోన్‌కాల్ చర్చలపై జెలెన్ స్కీ స్పందిస్తూ.. "మా మధ్య సమగ్రంగా చర్చలు జరిగాయి. కీవ్లో నిజమైన శాంతిని తీసుకొచ్చేందుకు ఏం చేయాలనే అంశంపై మాట్లాడుకొన్నాం. వీటిల్లో దౌత్య, సైనిక, ఆర్థిక అంశాలున్నాయి. తాను, పుతిన్తో మాట్లాడినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. పుతిన్, రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా శక్తి సరిపోతుందని నేను భావిస్తున్నాను" అని జెలెన్స్కీ టెలిగ్రామ్ ఛానెల్లో పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్ పై మ్యూనిచ్లో జరగనున్న సమావేశంలో జెలెన్ స్కీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో భేటీ కానున్నారు. మ్యూనిక్ భద్రతా సదస్సులో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించబోతున్నారు. మ్యూనిక్ సదస్సు తరువాత ట్రంప్ శాంతి ప్రక్రియ ప్రారంభిస్తారు.

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు

- ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- వాయిదా పడ్డ బడ్జెట్ సమావేశాలు
- మళ్లీ మార్చి 10వ తేదీన రెండో విడత సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి13: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లును గురువారం లోక్సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది. అలాగే అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక విధానాలకు అనుగుణంగా కొత్త నిబంధనలు ప్రవేశపెట్టవచ్చు. పన్నుల వ్యవస్థను ఆధునీకరించడంతోపాటు సరళీకృతం చేయడానికి ప్రభుత్వం విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ బిల్లును తీసుకువచ్చింది. ఇక ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం1961 స్థానంలో తీసుకు వస్తున్నారు. ఈ ఆదాయపు పన్ను బిల్లు 2025లో 536 సెక్షన్లు ఉంటాయి. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం –1961లోని 298 సెక్షన్ల కంటే ఇవి అధికం. అయితే ప్రస్తుత చట్టంలో 14 షెడ్యూల్స్ను కలిగి ఉంది. ఇవి కొత్త బిల్లులో 16కి పెరగనుంది. అలాగే ప్రతిపాదిత చట్టంలో మునుపటి సంవత్సరం పదాన్ని పన్ను సంవత్సరంగా పరిగణిస్తారు. అలాగే అసెస్ మెంట్ ఇయర్ అనే భావన కూడా తొలగించబడింది. 2024 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను చట్టం మారుస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో 1961 నాటి ఆదాయపు పన్ను చట్టాన్ని సమీక్షిస్తామని చెప్పారు. అయితే జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. అవి ఫిబ్రవరి 13వ తేదీతో ముగిశాయి. అంటే నేటితో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఇక రెండో విడత బడ్జెట సమావేశాలు..మార్చి 10న ప్రారంభమై.. ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగనున్న సంగతి తెలిసిందే.

**కొత్త ఆదాయపు పన్ను బిల్లులోని ముఖ్యాంశాలు..**

కొత్త బిల్లు ముసాయిదాలో 536 విభాగాలు, 16 షెడ్యూల్లు, 23 అధ్యాయాలు ఉన్నాయి. మినహాయింపుకు సంబంధించిన నియమాలు వివిధ విభాగాలలో ఇవ్వబడ్డాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు, 2025లో 536 విభాగాలు ఉన్నాయి. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం, 1961లో 298 విభాగాలు ఉన్నాయి. ప్రస్తుత చట్టంలో 14 షెడ్యూల్లు ఉండగా, కొత్త చట్టంలో 16 షెడ్యూల్లు ఉంటాయి. 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో వచ్చే కొత్త ఆదాయపు పన్ను బిల్లు 622 పేజీలను కలిగి ఉండగా.. 1961లో ఆదాయపు పన్ను చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు 880 పేజీలను కలిగి ఉంది. ఆ తర్వాత గత ఆరు దశాబ్దాలుగా ఈ చట్టానికి పలు సవరణలు చేయడంతో పేజీల సంఖ్య పెరుగుతూ వచ్చింది. కొత్త బిల్లులో చాలా ఉప విభాగాలను రద్దు చేశారు.



కొత్త ఆదాయపు పన్ను బిల్లులో, ఇప్పుడు పన్ను గణన వ్యక్తి (ఎ), హిందూ అవిభక్త కుటుంబం (బి), వ్యక్తుల సమూహం (సి) వంటి ఉప–విభాగాలకు బదులుగా పన్ను స్లాబ్ ప్రకారం జరిగింది. ఆర్మీ, పారా బలగాలు, ఇతర ఉద్యోగుల వంటి రక్షణ రంగానికి వచ్చే గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు ఇవ్వబడింది. కొత్త బిల్లులో అగ్నిపథ్ పథకం కింద ఇచ్చే విరాళాలపై ఎటువంటి పన్నుఉండదు. గృహ రుణాలు, వైద్య, పీఎఫ్, ఉన్నత విద్యకు రుణాలు, విద్యుత్ వాహనాలు, బీమాపై పన్ను మినహాయింపులు అలాగే ఉంచబడ్డాయి.

## బ్లేయర్ హౌస్ లో మోడీ బస



వాషింగ్టన్ : ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డీసీ చేరుకొన్నారు. అక్కడ అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్కో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లేయర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్క బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు.

ఇది కేవలం విలాసవంతమైన గెస్టౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్లు, 35 బాత్ రూమ్లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్స్టార్ ఆతిథ్యం ఇస్తారు.

అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లేయర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు,సైన్యాధినేతలు అక్కడే బసచేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం బ్లేయర్ హౌస్ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. నేడు అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

### విదేశీ జైళ్లలో

## 10,152 మంది భారతీయులు

### పార్లమెంటుకు తెలిపిన కేంద్రం

ప్రపంచవ్యాప్తంగా 86 దేశాల్లో మొత్తం 10,152 మంది భారతీయులు ప్రస్తుతం జైళ్లలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం గురువారం పార్లమెంటుకు తెలిపింది. తృణమూల్ కాంగ్రెస్ఎం పీ సాకేత్ గోఖలే అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానమిచ్చారు. విదేశీ జైళ్లలో ప్రస్తుతం 10,152 మంది ఖైదీలు ఉండగా వారిలో అత్యధికంగా సౌదీ అరేబియాలో 2,633 మంది, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో 2,518, నేపాల్లో 1317 మంది ఉన్నారని తెలిపారు. ఆ తర్వాత ఖతార్ 611, కువైట్ 387, మలేషియా 338, యూకే 288, పాకిస్తాన్ 266, చైనా 173, యుఎస్లో 169 మంది ఉన్నట్టు తెలిపారు. 54 మంది భారతీయ పౌరులకు విదేశీ కోర్టులు మరణశిక్ష విధించాయని వెల్లడించారు. మరణశిక్షలో అత్యధిక సంఖ్యలో భారతీయులు ఉన్న దేశాలు యూఏఈలో 29, సౌదీ అరేబియా 12 మంది ఉన్నారు. విదేశీ కోర్టుల నుంచి మరణశిక్షతో సహా శిక్ష పడిన భారతీయులకు భారత రాయబార కార్యాలయాలు అన్ని విధాలుగా సహాయం అందిస్తాయన్నారు. అలాగే ప్రస్తుతం ఇతర దేశాల్లో మొత్తం 307 మంది భారతీయ మత్స్యకారులు నిర్బంధించబడ్డారని, వీరిలో పాకిస్తాన్లో 217 మంది, శ్రీలంకలో 58 మంది, సౌదీ అరేబియాలో 28 మంది, బహ్రెయిన్లో నలుగురు ఉన్నారని తెలిపారు. 2024లో శ్రీలంక 479 మంది భారతీయ జాలర్లను విడుదల చేయగా, బంగ్లాదేశ్ 95 మందిని విడుదల చేసింది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- ఇటీవలే మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా
- అయినా ఆగని మణిపూర్లో మంటలు
- జాతుల మధ్య ఘర్షణలను ఆయన ప్రేరేపించినట్లు ఆడియో లీక్
- ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీ కూడా ముందుకు రాని వైనం
- తప్పని పరిస్థితిలో ప్రసిడెంట్ రూల్ విధింపు
- ఇప్పటికే 288కి చేరిన కంపెనీ బలగాల సంఖ్య
- ఇప్పటి వరకూ హింసలో ప్రాణాలు కోల్పోయిన 258 మంది పౌరులు

న్యూఢిల్లీ : దేశ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. మణిపూర్ లో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. రాష్ట్రపతి పాలన విధిస్తూ గురువారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఇటీవలే మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణలను ఆయన ప్రేరేపించినట్లు లీకైన ఆడియోలో ఉండటంతో గవర్నర్ ను కలిసి తన రాజీనామా లేఖను సమర్పించారు. అయితే, తదుపరి ఏర్పాట్లు జరిగేదాకా సీఎంగా కొనసాగాలని బీరెన్సింగ్ను గవర్నర్ కోరారు. అయితే.. బీరెన్ సింగ్ రాజీనామా అనంతరం ఏ పార్టీ కూడా ప్రభుత్వ ఏర్పాటుకు ఎందుకు ముందుకు రావడం లేదు. నాలుగు రోజులు పూర్తి కావడంతో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది.

ఇదిలా ఉండగా.. జాతుల మధ్య వైరంతో గతకొన్ని నెలలుగా మణిపూర్ తగలబడిపోతున్నది. ఈ నేపథ్యంలోనే మణిపూర్లో శాంతి నెలకొల్పే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా ఆ రాష్ట్రానికి భారీగా సైనికులను పంపుతోంది. రాష్ట్రానికి 10 వేల మందికిపైగా అదనంగా పంపుతోందని, దీంతో కంపెనీ బలగాల సంఖ్య 288కి చేరుతుందని మణిపూర్ సీఎంవో అధికారుల ద్వారా తెలిసింది. 90 కంపెనీలకు చెందిన 10,800 మంది కేంద్ర బలగాలు మణిపూర్



చేరుకుంటున్నాయని వారు చెప్పారు. మణిపూర్ హింసలో గతేడాది మే నుంచి ఇప్పటి వరకూ 258 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న కఠిన పరిస్థితులను అదుపు చేయలేక.. బాధ్యత వహిస్తూ బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. రాజీనామాకు ముందు కేంద్ర పెద్దలు జేపీ నడ్డా, అమిత్ షా వంటి పెద్దలను కలిసి తన అభిప్రాయాన్ని చెప్పి.. ఆ తర్వాత వెంటనే గవర్నర్కు రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

# ఏపీ పర్యాటకాభివృద్ధికి సరికొత్త వ్యూహం



అమరావతి: రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో పాటు ఉన్నతాధికారులు, అధికారులు హాజరయ్యారు. పర్యాటక రంగ అభివృద్ధికి శాఖ తరవున విస్తృత ప్రచారం కల్పించి రానున్న ఐదేళ్లలో 20 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా, భారీ సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సూచనలు చేశారని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం ఆదాయ వనరే కాదని రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రధాన వేదిక అని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన అన్ని సూచనలను త్వరలోనే ఆచరణలో పెడతామని, సరికొత్త ఆంధ్రప్రదేశ్ కు బాటలు వేస్తామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన పలు అంశాలను, సూచనలను, నిర్ణయాలను మంత్రి కందుల దుర్గేష్ వివరిస్తూ ఏమన్నారంటే... తిరుపతి, విశాఖ, అమరావతి, శ్రీశైలం, రాజమహేంద్రవరంలో టూరిజం హబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీశైలంను మెగా ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి స్థానికంగా ఉన్న సమూహాలను భాగస్వామ్యులుగా చేసి సమీపంలోని డ్యామ్, అటవీ ప్రాంతం, టైగర్ సఫారి లను కలుపుతూ సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు.

త్వరలో రాష్ట్రంలో ఐల్యాండ్ ల అభివృద్ధి..హోటల్స్ ఏర్పాటుకు ఇన్వెస్టర్లకు ఆహ్వానం: మంత్రి కందుల దుర్గేష్

విజయవాడలోని భవానీ ఐల్యాండ్, కాకినాడ సముద్రంలోని హోప్ ఐల్యాండ్, రాజమహేంద్రవరం సమీపాన ఉన్న పిచ్చుకలంక, అమరావతి సమీపంలోని ఐల్యాండ్స్ ను అభివృద్ధి చేసి సంబంధింత ప్రాంతాల్లో హోటల్స్ ఏర్పాటు చేసేలా ఇన్వెస్టర్లను ఆహ్వానించాలని సీఎం సూచించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

# వంశీ అరెస్టు

- హైదరాబాద్‌లో హైడ్రామా
- టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో కీలక నిందితుడు
- కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
- సెల్ డేటా, సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా గుర్తింపు
- అరెస్టుపై వైసీపీ నేతలు గరం..
- కృష్ణాజిల్లాలో 144 సెక్షన్ అమలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేత వల్లభనేని వంశీ పోలీసులకు చిక్కాడు. హైదరాబాద్ రాయదుర్గంలోని ఓ అపార్ట్మెంట్‌లో గురువారం ఉదయం ఏపీ పోలీసులు కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో వంశీని అరెస్ట్ చేసి గచ్చిబౌలి నుంచి ఔటర్ మీదుగా విజయవాడ తరలించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించినట్లు వంశీపై ఆరోపణలున్నాయి. టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో తనను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద వంశీని పోలీసులు అరెస్టు చేశారు.

**ఫ్ల కేసుల్లో కీలక నిందితుడు..**

వంశీని అరెస్టు చేస్తున్నట్లు ఆయన భార్యకు పోలీసులు నోటీసు ఇచ్చారు. వల్లభనేనిపై బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద కేసులు నమోదయ్యాయి. వంశీ ప్రస్తుతం పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. ఏపీలోని గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీని ఏ 71గా పోలీసులు చేర్చారు. బావులపాడు మండలం ఆరుగొలనులో టీడీపీ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు దుకాణాలను అక్రమంగా కూల్చివేసిన కేసులో వంశీ ఏ2గా ఉన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం కేసు, గన్నవరం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబుపై దాడి కేసు, హనుమాన్ జంక్షన్‌లో నకిలీ ఇళ్ల పట్టాల కేసుల్లో వంశీ నిందితుడిగా ఉన్నారు.

**పట్టించిన సెల్ డేటా, సీసీ కెమెరా ఫుటేజీ..**

గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాల యంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై కేసు నమోదైంది. పార్టీ కార్యాల యంలో పని చేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 20న తీర్పు రానుంది. ఈ సమయంలోనే నాలుగు రోజుల కిందట సత్యవర్ధన్ ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ ఇచ్చారు కావాలని పోలీసులే బలవంతంగా సాక్షి సంతకం పెట్టించారని పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకొనేలా వంశీ భయపెట్టారని పోలీసులు గుర్తించారు. సత్యవర్ధన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. సెల్‌ఫోన్ సీడీఆర్ .. ఆడియోలు పోలీసులకు దొరికాయి. సత్యవర్ధన్ ను కులం పేరుతో బెదిరించి.. కిడ్నాప్ పాల్పడ్డట్టుగా పోలీసులు తేల్చారు. సత్య వర్ధన్‌ను ఆ రోజు వంశీ అనుచ రులు కారులో కోర్టుకు తీసుకువచ్చినట్లు సీసీ ఫుటేజీ లో గుర్తించారు. దీంతో వంశీ సహా మరో అయిదుగురిపై కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుతో ఇక వంశీ అరెస్టు అనివార్య మైంది.

**హైద్రాబాద్‌లో హైడ్రామా..**

ఈ రోజు తెల్లవారుజామున హైదరాబాద్‌కు వచ్చిన విజయవాడ పటమట పోలీసులు.. రాయదుర్గం పోలీసుల సహకారంతో రాయదుర్గంలోని మైహోం భుజాలో అరెస్ట్ చేశారు.. అరెస్ట్ సందర్భంగా పోలీసులతో వంశీ తీవ్ర వాగ్వాదానికి దిగారు. ముందస్తు బెయిల్ కేసు కోర్టులో ఉండగా.. తనను ఎలా అరెస్ట్ చేస్తారంటూ పోలీసులతో వాదించారు. ఇది ఆ కేసు కాదు.. మరో కేసు అంటూ.. పోలీసులు వంశీని అరెస్ట్ చేశారు. ఇంతలో డ్రెస్ మార్చుకుని వస్తానని తన రూమ్ లో కి వెళ్లిన వంశీ తనను పోలీసులు అరెస్టు చేస్తున్న సమాచారాన్ని పార్టీ కార్యకర్తలు అందించారు. హైదరాబాద్ వైసీపీ నేతలు, మీడియా ప్రతినిధులు రామదుర్గం చేరుకున్నారు. ఇక ఏపీ పోలీసులు వంశీని అదుపులోకి తీసుకుని హుటాహుటిన ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా విజయవాడకు తరలించారు.

**వైసీపీ అగ్గిమీద గుగ్గిలం...**

వంశీ అరెస్ట్‌తో కృష్ణాజిల్లాలో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. విజయవాడ, గన్నవరంలో వంశీ అనుచర వర్గం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇక వైసీపీ ఈ అరెస్టును ఖండించింది. కూటమి సర్కారు కక్ష సాధింపుచర్యగా అభివర్ణించింది.

ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారని.. గన్నవరం టీడీపీ కార్యా లయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ లో ఉన్నారని తెలిపింది. ఇటీవల టీడీపీ ఆఫీస్ పై దాడి ఫిర్యాదును సత్యవర్ధన్ వెనక్కి తీసుకున్నాడని తెలిపింది. అయినప్పటికీ వంశీని కూటమి నేతలు టార్గెట్ చేశారని.. మరో అక్రమ కేసు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపింది. ఈ సందర్భంగా ఈ కక్ష పూరిత రాజకీయాలు ఇంకెన్నాళ్లు చంద్రబాబు అని ఎక్స్ వేదికగా వైసీపీ ప్రశ్నించింది. కృష్ణాజిల్లా పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఎలాంటి ఉద్రిక్త వాతారణాన్ని నివారించే చర్యలు చేపట్టింది. ఈ మేరకు కృష్ణాజిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. జిల్లా ఎస్పీ గంగాధరరావు.. తన సిబ్బందిని అలెర్ట్ చేశారు.

# లోకేష్‌తో కోకా-కోలా ప్రతినిధులు భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. బుధవారం ఉండవల్లి నివాసంలో హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రతినిధులు జువాన్ పాబ్లో ,రోడ్రిగ్జ్ ట్రోవాటో వారి బృందం సమావేశమైంది. ఈ భేటీపై నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌సిసిబి పెట్టుబడులు పెడుతుందని తెలిపారు.రాష్ట్రం వ్యాపార అనుకూల వాతావరణం, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రంగా నిలుస్తుందని, దానికి నిదర్శనం కోకా కోలా పెట్టుబడులు అని పేర్కొన్నారు. వృద్ధి, ఉపాధి కల్పన, సమాజ అభివృద్ధికి ఆ కంపెనీ నిబద్ధతను తాము స్వాగతిస్తున్నామని లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వురోగతికి దోహదపడే వ్యాపారాలకు తాము మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ అగ్ర నేతలు సర్వేలో పాల్గొనాలి

- వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటకీ మార్గదర్శకంగా నిలిచింది
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని బీఆర్ఎస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే బీఆర్ఎస్ అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కరీంనగర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీజేపీ వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే బీజేపీ నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీలోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# సచివాలయంలో హెల్త్ క్యాంప్ విశేష స్పందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పరిపాలనకు కేంద్ర బిందువు అయిన సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తు మేడం ప్రారంభించిన ఈ హెల్త్ క్యాంప్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సౌజన్యంతో ఎనమిది రకాల టెస్టులు, ఐదు విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల తో సహా 35 మంది తో కూడిన బృందం సేవలందిచింది. ఈ కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై వివిధ రకాల టెస్టులతో సహా స్పెషలిస్ట్ డాక్టర్ల తో కన్సల్టేషన్ జరిపి వారి సమస్యలు తెలిపి డాక్టర్ల సలహా సూచనలతో పాటు ప్రిస్కిప్షన్ కూడా తీసుకున్నారు. ఈ హెల్త్ క్యాంపు ను ఇంత విజయవంతగా నిర్వహించిన సచివాలయ సంఘం అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ కి మరియు కార్యవర్గ సభ్యులకు ఉద్యగులు కృతజ్ఞతలు తెలిపారు.

# రుణం కట్టలేదని.. ఇంత దారుణమా

- స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో కామెంట్స్ చేశారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని.. రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వాజాలు, కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చిందని కేటీఆర్ అన్నారు. కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతుకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్ఘన్పూర్లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూవునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూవుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. అయితే కొంత అప్పు కట్టినా రెండు గ్రూవులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వె ళ్లారు. ఈ సందర్భంగా గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

# ఫామ్‌హౌస్‌లో క్యాసినో, కోడిపందేల నిర్వహణ

- ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి పోలీసుల నోటీసులు
- నాలుగు రోజుల్లో ఆధారాలతో హాజరుకావాలి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః హైదరాబాద్ నగర శివారులోని మొయినాబాద్ మండలం తొల్కట్ట ఫామ్హౌస్లో క్యాసినో, కోడిపందేల నిర్వహణ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. కోడిపందేలు జరిగిన ల్యాండ్ శ్రీనివాస్కి చెందినదిగా నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. మాదాపూర్లోని శ్రీనివాస్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేసిన పోలీసులు.. కోడిపందేల నిర్వహణపై సమగ్ర వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/పై నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు హాజరుకావాలని పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. క్యాసినో, కోడిపందేల నిర్వహణ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని మొయినాబాద్ పోలీసులు నిందితుడిగా చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ తో పాటు సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. ఫామ్హౌస్ను భూపతిరాజు అనే వ్యక్తికి లీజుకు ఇచ్చామని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చెబుతున్న నేపథ్యంలో.. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారం ఇవ్వాలని పోలీసులు ఆయనకు ఈరోజు నోటీసులు ఇచ్చారు. తొల్కట్ట ఫామ్హౌస్లో మంగళవారం పోలీసులు నిర్వహించిన దాడుల్లో మొత్తం 64 మంది పట్టుబడిన విషయం తెలిసిందే. ఆర్గనైజర్లు భూపతి రాజు, శివకుమార్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఫామ్హౌస్పై దాడిలో 30 లక్షల రూపాయల నగదు, 55 లగ్జరీ కార్లు, 86 పందెం కోళ్లు, బెట్టింగ్ కాయిన్స్, పేకాట కార్డ్స్, పందెం కోళ్ల కోసం వాడే 46 కోడి కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన 64 మందిలో 51 మంది ఏపీ వారే ఉన్నారు. ఏడు మంది హైదరాబాద్ నగరంకు చెందిన వారున్నారు.

# కీసర హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు తాళం

- ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ ఏం చేస్తోంది
- బస్తీ దవాఖానాల పనితీరు దుర్భరం
- కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మేడ్చల్ జిల్లా, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కీసర హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ కు తాళం వేసే దుస్థితి వస్తే ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ ఏం చేస్తున్నట్లు? అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. హైదరాబాద్ సహా నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లో బస్తీ దవాఖానాల పనితీరు దుర్భరంగా ఉందని.. ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు అని ప్రశ్నించారు. తాజాగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానల్లో ఎందుకు ఓపీ పడిపోయింది? పల్లె, బస్తీ దవాఖానాలు ప్రారంభించి ప్రజల సుస్తీని బీఆర్ఎస్ ప్రభుత్వం పోగొడితే, ఆ దవాఖానాలకే సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన దవాఖానాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో దిక్కుమొక్కు లేక మూతబడటం దురదృష్టకరం. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేటర్ సహా రాష్ట్రవ్యాప్తంగా 500 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసింది. ఇదేవిధంగా గ్రామాల్లో పల్లె దవాఖానాలు ప్రారంభించింది. 15వ ఆర్థిక సంఘం ప్రశంసలను సైతం మన బస్తీ దవాఖానాలు అందుకున్నాయి. కేసీఆర్ పదేళ్లలో తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశానికే రోల్ మోడల్ గా నిలిపితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఖ్యాతిని దూరం చేస్తుంది. అని మాజీ మంత్రి పేర్కొన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల భారం కూడా పేదలపై లేకుండా ఉండాలని టీ డయాగ్నోస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసి, 134 రకాల ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు పేద ప్రజలకు అందించిందని హరీష్ రావు తెలిపారు. బీఆర్ఎస్ హాయంలో అద్భుతంగా పని చేసిన పల్లె, బస్తీ దవాఖానలు, టీ డయాగ్నోస్టిక్ సెంటర్లు కాంగ్రెస్ హయాంలో ప్రజాదరణ కోల్పోతున్నాయి. 14 నెలలు గడుస్తున్నా వైద్యారోగ్య శాఖ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం, వైద్యాధికారుల అలసత్వం పేద ప్రజలకు శాపంగా మారుతున్నది. దీంతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు వెళ్లి జేబులు గుల్ల చేసుకోవాల్సి వస్తున్నది. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలందించాల్సిన బస్తీ దవాఖానాలు మధ్యాహ్నం వరకే మూతబడుతున్నాయి. వైద్యులు సమయానికి రాకపోవడం వల్ల, బస్తీ దవాఖానకు వచ్చే రోగులు తిరిగి వెళ్లిపోతున్నారు. వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో తెలియని పరిస్థితి. కొన్ని చోట్ల వారానికి ఒకసారే వైద్యుడు వస్తుండటంతో ఓపీ గణనీయంగా పడిపోయింది. ఆదివారం బస్తీ దవాఖానలు సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, వైద్య సిబ్బంది రావడం లేదు. దీంతో దవాఖానలు తాళం వేసి ఉంటున్నాయి. టీ డయాగ్నోస్టిక్ ద్వారా బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు టెస్టులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కొన్ని చోట్ల ల్యాబ్ టెక్నీషియన్ లేక, మరికొన్ని చోట్ల సర్వర్ సమస్యల వల్ల ఉచిత పరీక్షలు పేదలకు అందటం లేదు. బస్తీ దవాఖానల్లో మందులు కొరత వేధిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీపీ, డయాబెటిస్, థైరాయిడ్ మెడిసిన్స్ సరఫరా జరగటం లేదు. సిబ్బంది కొరత వేదిస్తుండగా, వేతనాలు సకాలంలో అందక వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా సమస్యల వలయంలో బస్తీ దవాఖానలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ కొట్టుమిట్టాడుతుంటే, ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేకపోవడం సిగ్గుచేటు. అని హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు

# బీసీ బిల్లుల కోసం ఉద్యమం

- కేసీఆర్ వల్ల జనగామ జిల్లా ఏర్పడింది
- పెంబర్తి విశ్వకర్మ హస్తకళల కేంద్రంను సందర్శించిన కవిత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః జనగామ జిల్లా ఏర్పడిందంటే అది మాజీ సీఎం కేసీఆర్ కృషితోనే అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉమ్మడి పాలనలో జనగామ ప్రాంతం అన్యాయానికి గురైందని, ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయన్నారు. కేసీఆర్ వచ్చిన తర్వాతే జిల్లా ఏర్పడడం కాకుండా.. జిల్లా అభివృద్ధికి బాటలు పడ్డాయన్నారు. బీసీ ఉద్యమాలు చేసి.. బీసీలకు న్యాయం చేసే లాగా కేసీఆర్ ప్రభుత్వం అప్పుడు ప్రయత్నం చేసిందన్నారు. ప్రభుత్వం బిల్లులు సక్రమంగా పెట్టి బీసీ బిడ్డలకు లాభం చేసేలాగా, బీసీ బిల్లులు పెట్టేలాగా మనందరం ఐక్యంగా ఉద్యమం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలువునిచ్చారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు జనగామ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు పెంబర్తి గ్రామంలోని విశ్వకర్మ హస్తకళల కేంద్రంను సందర్శించిన కవిత.. 11.30కి పెంబర్తి గ్రామ్ పంచాయత్ కార్యాలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పెంబర్తి పర్యటన అనంతరం జనగామ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. జనగామ జిల్లా ఏర్పడిందంటే అది కేసీఆర్ కృషితోనే. ఉమ్మడి పాలనలో జనగామ ప్రాంతం అన్యాయానికి గురైంది. ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. కేసీఆర్ వచ్చిన తర్వాతే జిల్లా ఏర్పడడం కాకుండా.. అభివృద్ధికి బాటలు పడ్డాయి. మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ ఇలా అన్ని రకాల అభివృద్ధి జరిగిందంటే అది కేసిఆర్ ప్రభుత్వంతోనే. పెంబర్తిలో ఉన్న హస్తకళల సెంటర్ పరిశీలించాను. ఉచిత బస్సు పెట్టారు కానీ.. పెంబర్తిలో బస్సు ఆగుతలేదు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పెంబర్తి గ్రామంలో బస్సులు ఆగాలి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని బీఆర్ఎస్ మాట ఇచ్చింది. బీసీ ఉద్యమాలు చేసి.. బీసీలకు న్యాయం చేసేలాగా కేసీఆర్ ప్రభుత్వం అప్పుడు ప్రయత్నం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ బీసీల గురించి చెబుతుందంటే దాన్ని కారణం తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ చేసిన ఉద్యమమే కారణం. విద్యలో, ఉద్యోగాల్లో, రాజకీయ రిజర్వేషన్ల కోసం వేరువేరు బీసీ బిల్లులు పెట్టాలి. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మళ్లీ రీసర్వే చేస్తామని చెప్తున్నారు. మీరు ఇచ్చిన మాట ప్రకారం మళ్లీ రీసర్వే చేయండి. హైదరాబాదులో 40 శాతం ఇళ్లులు రాలేదని జనం చెబుతున్నారు. ఎవరైతే మిస్సయ్యారో వాళ్ళందరికీ తెలిసే లాగా విస్తృతంగా ప్రయత్నం చేయండి. ఉపకులాలు చేర్చుకునే లాగా అవకాశం కల్పించండి. బీసీ బిల్లు పెడతామని కాంగ్రెస్ చెప్పడం మన తొలి విజయం మాత్రమే. బిల్లులు సక్రమంగా పెట్టి బీసీ బిడ్డలకు లాభం చేసేలాగా బీసీ బిల్లులు పెట్టేలాగా మనందరం ఐక్యంగా ఉద్యమం చేయాలి అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు

# ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

- ఆన్‌లైన్‌తో మళ్లీ చిక్కులే
- గ్రామీణ ప్రాంత ప్రజల్లో అవగాహన లేదు..ముందుకు రారు
- ఇంటింటి సర్వే నిర్వహించాలి..లెక్కలు తేల్చాలి
- సర్వేలో పాల్గొనని కుటుంబాలకు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలను ఇవ్వబోమని ప్రభుత్వం ప్రకటించాలి
- సర్వేలో ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలి
- 25న బెంగళూరులో జాతీయ ఓబీసీ సెమినార్
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్లో కులగణన వివరాలను సేకరించడం వల్ల మరోసారి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఇంటింటి సర్వేతోనే కులాల లెక్కలు తెలుస్తాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆన్లైన్ పట్ల అవగాహన లేదని, అందుకోసం ప్రభుత్వయంత్రాగాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి, కులాల లెక్కలు సేకరించాలని కోరారు. గురువారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, అవినాశ్ సంయుక్తాధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేష్, నందగోపాల్ , గుండేటి శంకర్, జిల్లపల్లి అంజి, రామకృష్ణ, పగిళ్ల సతీష్, ఉదయ్ నేత, సుధాకర్ ముదిరాజ్, మోడీ రాందేవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టి స్థానిక సంస్థలతో పాటు విద్య ఉద్యోగాల రిజర్వేషన్లను 42 శాతం ప్రభుత్వం పెంచడానికి అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కులగణన పకడ్బంధీగా జరగాలి. అలాగే మార్చిలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణకు కృషి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. అయితే రి సర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందీగా జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచడానికి ముందుకు వస్తే అన్ని పార్టీలు సహకరిస్తాయన్నారు. గతంలో కులగణనలో మిగిలిపోయిన వారు ఈనెల 16 నుంచి 28 వరకు ఆన్ లైన్ టోల్ ఫ్రీ తో నమోదు. చేసుకోవాలని కోరడం సరికాదు. దీని వలన లక్ష్యం నెరవేరదు. రి సర్వే శాస్త్రీయంగా నిర్వహించాలి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకోవాలి అన్నారు రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్ల 10 లక్షల వరకు యున్నట్లు వివిధ ప్రభుత్వ నివేదికల ద్వారా తెలుస్తుంది. ఓటర్ లిస్టు ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షలు తేలింది. కానీ మొన్న సర్వేలో 3 కోట్ల 55 లక్షల మంది తేలింది. ఏ లెక్క చూసిన 4 కోట్లపై రాష్ట్ర జనాభా ఉన్నది. ఇది సరికాదు. ఇటీవల సేకరించిన వారు కొందరు వివరాలు చెప్పలేదని, కొందరు వలస వెళ్ళారు. కొందరు ఇంటికి తాళాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు కూడా అలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకే వివిధ సంఘాలతో, ప్రముఖులతో సర్వే వివరాలు చర్చించి పగడ్బందీగా నిర్వహించాలి. ఎలాగో ప్రభుత్వం ముందుకు వచ్చింది. పూర్తిస్థాయిలో చేయాలని కోరారు.

25న బెంగళూరులో ఓబిసి సిమినార్.

ఈనెల 25న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మన తెలంగాణ రాష్ట్రాల్లో యున్న మాదిరిగా స్కాలర్షిప్, ఫీజు రియంటర్స్మెంట్, హాస్టల్లో, గురుకుల పాఠశాలలో దేశమంతా అన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టాలని బీసీలను చదువుకునేందుకు ప్రోత్సహించాలని తెలువుతూ బెంగుళూరులో ఓబిసి సెమినార్ నిర్వహిస్తున్నారు.

నియామకపత్రం:సమావేశం అనంతరం పెద్దిగారి సంగీత ను గ్రేటర్ హైదరాబాద్ మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. జాతీయ అధ్యకులు ఆర్. కృష్ణయ్య చేతులమీదగా నియామకపత్రం తీసుకోవడం జరిగింది.



# ప్రేమికులకు ప్రత్యేకం

# వాలెంటైన్స్ డే

## ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉత్సవం

## ఖండంతరాలకు విస్తరించిన రెండు అక్షరాల ప్రేమ

**వాలంటైన్స్ డే (ప్రేమికుల రోజు) పాశ్చాత్య సంస్కృతి దేశాలలోనే కొనసాగిన ప్రేమ అనే రెండు అక్షరాల ఖండంతరాలు దాటి భారతదేశానికి సైతం విస్తరించింది. ప్రతి ఏడాది ఫిబ్రవరి 14వ తేదీన దశాబ్దాల కాలం నుండి కొనసాగుతున్న వాలంటైన్స్ డే ప్రేమికులు పండగ వాతావరణంలో జరుపుకుంటూ ప్రేమికుల రోజును మరింత పటిష్టం చేస్తున్నారు. ఒకరి హృదయం మరొకరి కోసం అంటూ ప్రేమికులు వాలంటైన్స్ డే ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే రోజు ఫిబ్రవరి 14. భారతదేశంలో అత్యధిక శాతం హిందువులు ఉన్నప్పటికీ కొన్ని దశాబ్దాలుగా మన భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర దేశాల్లో స్థిరపడడం అక్కడి పాశ్చాత్య సంస్కృతిని అలవర్చుకోవడంతో భారతదేశంలో సైతం వాలంటైన్స్ డే జరుపుకుంటున్నారు. వాలెంటెన్స్ డే సందర్భంగా సూర్య ప్రత్యేక కథనం...**

వాలెంటైన్ అనే ఒక ప్రవక్త ప్రేమికుల రోజు పుట్టడానికి ఆద్యుడు. సా.శ.పూ. 270లో రోమ్ దేశంలో జీవించిన వాలెంటైన్ యువతకు ప్రేమ సందేశాలు ఇవ్వడం, ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం చేసేవాడు. అదే సమయంలో రోమ్ను పాలిస్తున్న చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలెంటైన్ అభిమానిగా మారడంతో చక్రవర్తికి భయం పట్టుకుంది. దీంతో యువతకు ప్రేమ సందేశాలిచ్చి తప్పుడు దోవ చూపిస్తున్నాడన్న నెపంతో వాలెంటైన్కు మరణశిక్ష విధించి ఫిబ్రవరి 14న ఉరి తీయించాడు. ఈ ఘటన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత అప్పటి పోప్ గెలాసియస్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల రోజుగా ప్రకటించారు. అప్పటినుంచి ఖండాంతరాలను దాటుకుని ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు పండుగగా జరుపుకునేలా ప్రేమికుల దినోత్సవం విస్తరించింది. ఏటా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేమికులు తమకిష్టమైన కానుకలు ఇచ్చుపుచ్చుకుంటారు.



### వివిధ దేశాల్లో

భారతదేశంలో ప్రేమికుల రోజు దినోత్సవం జరుపుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కానీ విదేశీ సంస్కృతి కావడంతో చాలామంది దీనిని వ్యతిరేకిస్తున్నారు. విదేశాలలో ప్రేమికుల దినోత్సవం సందర్భంగా సెలవు ఇచ్చే విధానం ఉంది. మన దేశంలో లేదు. జర్మనీలో ప్రేమికుల రోజున పంది బొమ్మ ఉన్న గ్రీటింగ్ కార్డును ఇచ్చిపుచ్చుకోవడం శుభసూచకంగా భావిస్తారు. వాలెంటైన్ డేకు పంది బొమ్మలకు జర్మనీలో డిమాండ్ ఉంటుంది. అర్జెంటీనాలో ఇక్కడ విభిన్నంగా జూలై 13 నుంచి 20వ తేదీ వరకూ వారం పాటు వాలెంటైన్ వీక్గా జరుపుకొంటారు. కొరియాలో ఏప్రిల్ 14ను వైట్ డేగా భావిస్తూ ప్రేమికులు దినోత్సవం ఉత్సాహంగా తీసుకుంటారు

### ఏడు రోజుల పండగ

అర్జెంటీనాలో ఇక్కడ విభిన్నంగా జూలై 13 నుంచి 20వ తేదీ వరకూ వారం పాటు వాలెంటైన్ వీక్గా జరుపుకొంటారు. కొరియాలో ఏప్రిల్ 14ను వైట్ డేగా భావిస్తూ ప్రేమికులు దినోత్సవం ఉత్సాహంగా తీసుకుంటారు.

### వివాదాలు

ప్రేమికుల రోజును వ్యతిరేకించే వాళ్లలో దక్షిణ భారతదేశంలో కంటే ఉత్తరాదిలో ఎక్కువని ఓ సర్వేలో వెల్లడైంది. ప్రేమికుల రోజును వ్యతిరేకిస్తూ భారతదేశంలో ప్రేమికుల రోజుకు ప్రత్యామ్నాయంగా ఫిబ్రవరి 14న వివిధ దినోత్సవాలు నిర్వహిస్తున్నారు. మాతృ-పితృ పూజా దినోత్సవం:2012లో ఉత్తర్ ప్రదేశ్ సీఎంగా అఖిలేశ్ యాదవ్ ఉన్నప్పుడు ఫిబ్రవరి 14న మాతృ-పితృ పూజ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది యూపీ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

### బ్లాక్ డే:

మహారాష్ట్రలో రాజకీయ పార్టీ అయినా శివసేన ఫిబ్రవరి 14న 'బ్లాక్ డే'గా నిర్వహిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో అహర్నిశలు శ్రమించిన భగత్ సింగ్తో పాటు మరో ఇద్దరికి ఈ రోజునే న్యాయస్థానం మరణశిక్ష విధిస్తున్నట్టు తీర్పు వెలువరించింది. దీంతో స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన, ఇప్పటికీ ప్రతి భారతీయుడి గుండెల్లో నిలిచిపోయిన భగత్ సింగ్కు శిక్ష పడిన ఆరోజును ఆనందంతో కాకుండా వారికి నివాళిగా జరుపుకో వాలనేది శివసేన అభిమతంగా వస్తుంది. ఇతర ఉపయోగాల కోసం, వాలెంటైన్స్ డే సెయింట్ వాలెంటైన్స్ డే" "హ్యాపీ వాలెంటైన్స్ డే" ఇక్కడకు దారి మళ్లించబడ్డాయి. బింగ్ క్రాస్బీ ఆల్బమ్ కోసం, సెయింట్ వాలెంటైన్స్ డే (ఆల్బమ్) చూడండి . టీవీ ఎపిసోడ్ కోసం, సెయింట్ వాలెంటైన్స్ డే (30 రాక్) ఇతర ఉపయోగాల కోసం, హ్యాపీ వాలెంటైన్స్ డే (అయోమయ నివృత్తి) వాలెంటైన్స్ డే , సెయింట్ వాలెంటైన్స్ డే లేదా సెయింట్ వాలెంటైన్స్ విందు అని కూడా పిలుస్తారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న జరుపుకుంటారు. ఇది వాలెంటైన్ అనే అమరవీరుడిని గౌరవించే క్రైస్తవ విందు దినంగా ఉద్భవించింది తరువాత జానపద సంప్రదాయాల ద్వారా ఇది ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రేమ యొక్క ముఖ్యమైన సాంస్కృతిక, మతపరమైన మరియు వాణిజ్య వేడుకగా కూడా మారింది.

### వాలెంటైన్స్ వీక్

ఫిబ్రవరి 7: రోజ్ డే
ఫిబ్రవరి 8: ప్రపోజ్ డే
ఫిబ్రవరి 9: చాక్లెట్ డే
ఫిబ్రవరి 10: టెడ్డీ డే
ఫిబ్రవరి 11: ప్రామిస్ డే
ఫిబ్రవరి 12: హగ్ డే
ఫిబ్రవరి 13: కిస్ డే
ఫిబ్రవరి 14: వాలెంటైన్స్ డే

### వాలెంటైన్ కార్డు,

సుమారు 1909 ఇలా కూడా పిలుస్తారు. సెయింట్ వాలెంటైన్స్ డే లేదా సెయింట్ వాలెంటైన్ విందు. గమనించినవారు అనేక దేశాలలో ప్రజలు క్రైస్తవ, శృంగార, సాంస్కృతిక, వాణిజ్య ఆచారం ప్రాముఖ్యతసెయింట్ వాలెంటైన్ పండుగ రోజు బీ ప్రేమ మరియు ఆప్యాయత యొక్క వేడుకఆచారాలు, గ్రీటింగ్ కార్డులు, బహుమతులు పంపడం, డేటింగ్, చర్చి సేవలు, నోవెనాలు జరుగుతుంటాయి.

### సెయింట్ వాలెంటైన్

ఫిబ్రవరి 14తో సంబంధం ఉన్న వివిధ సెయింట్ వాలెంటైన్లతో సంబంధం ఉన్న అనేక బలిదాన కథలు ఉన్నాయి. మూడవ శతాబ్దంలో రోమన్ సామ్రాజ్యం కింద హింసించబడిన క్రైస్తవులకు సేవ చేసినందుకు రోమ్లోని సెయింట్ వాలెంటైన్ జైలు శిక్ష అనుభవించిన కథనంతో సహా ఒక ప్రారంభ సంప్రదాయం ప్రకారం, సెయింట్ వాలెంటైన్ తన జైలర్ యొక్క అంధ కుమార్తెకు చూపును పునరుద్ధరించాడు. పురాణానికి అనేక తరువాతి చేర్పులు దీనిని ప్రేమ యొక్క ఇతివృత్తంతో బాగా అనుసంధానించాయి: రోమన్ చక్రవర్తి వివాహం చేసుకోవడానికి నిషేధించబడిన క్రైస్తవ సైనికులకు సెయింట్ వాలెంటైన్ వివాహాలు చేశాడని సంప్ర దాయం చెబుతుంది. పురాణానికి 18వ శతాబ్దపు అలంకరణ ప్రకారం, అతను జైలర్ కుమార్తెకు ఉరిశిక్షకు ముందు వీడ్కోలుగా "మీ వాలెంటైన్"పై సంతకం చేసిన లేఖను రాశాడు. 8వ శతాబ్దపు గెలాసియన్ సాక్రమెంటరీ ఫిబ్రవరి 14న సెయింట్ వాలెంటైన్ విందు వేడుకను నమోదు చేసింది. 14వ, 15వ శతాబ్దాలలో ఈ రోజు శృంగార ప్రేమతో ముడిపడి ఉంది, ఆ సమయంలో మర్యాదపూర్వక ప్రేమ యొక్క భావనలు వసంతకాలం ప్రారంభంలో " ప్రేమపక్షుల "తో అనుబంధం ద్వారా వృద్ధి చెందాయి. 18వ శతాబ్దపు ఇంగ్లాండ్లో, జంటలు పువ్వులు సమర్పించడం, మిఠాయిలు అందించడం గ్రీటింగ్ కార్డులను పంపడం ("వాలెంటైన్స్" అని పిలుస్తారు) ద్వారా ఒకరిపై ఒకరు తమ ప్రేమను వ్యక్తపరచుకునే సందర్భంగా ఇది పెరిగింది. నేడు ఉపయోగించే వాలెంటైన్స్ డే చిహ్నాలలో హృదయ ఆకారపు రూపురేఖలు, పావురాలు మరియు రెక్కలుగల మన్మథుని బొమ్మ ఉన్నాయి . 19వ శతాబ్దంలో, చేతితో తయారు చేసిన కార్డులు భారీగా ఉత్పత్తి చేయబడిన శుభాకాంక్షలకు దారితీశాయి. ఇటలీలో, సెయింట్ వాలెంటైన్స్ కీలను ప్రేమికులకు "శృంగార చిహ్నంగా ఇచ్చేవారి హృదయాన్ని అన్లాక్ చేయడానికి ఆహ్వానంగా", అలాగే మూర్ఛను నివారించడానికి పిల్లలకు (సెయింట్ వాలెంటైన్స్ మాలాడీ అని పిలుస్తారు) ఇవ్వబడుతుంది. ఇది ఆంగ్లికన్ కమ్యూనియన్ లూథరన్ చర్చిలలో స్మారక దినం. తూర్పు ఆర్థోడాక్స్ చర్చిలోని అనేక ప్రాంతాలు జూలై 6న రోమన్ ప్రెస్బిటర్ సెయింట్ వాలెంటైన్ గౌరవార్థం సెయింట్ వాలెంటైన్స్ డేను మరియు జూలై 30న ఇంటెరామ్నా (ఆధునిక టెర్ని ) బిషప్ హిరోమార్టిర్ వాలెంటైన్ గౌరవార్థం జరుపుకుంటారు.

**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో 9391618181**

## భాగస్వామికి బహుమతి ఇచ్చే బదులు

వాలెంటైన్స్ డే కేవలం భాగస్వాములకు మాత్రమే కాదు. ఇది ప్రేమ, స్నేహం లోతును సూచించే రోజు. మన స్నేహితుడి పట్ల మనకున్న ప్రేమను స్పష్టంగా వ్యక్తపరచడం ముఖ్యమని మనకు తెలియజేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వాలెంటైన్స్ డే జరుపుకుంటారు. జంటలు ఒకరికొకరు కార్డులు, ఫ్లవర్స్, రొమాటింక్ శుభాకాంక్షలు పంపుకుంటారు. ఈ రొమాంటిక్ మార్గాల్లో వాలెంటైన్స్ డేని ప్రత్యేకంగా జరుపుకోవచ్చు.. మీ ప్రేమగల భాగస్వామికి బహుమతి ఇచ్చే బదులు ఈ పద్ధతులను ఓసారి ప్రయత్నించండి.

**1. ప్రేమలేఖ రాయండి :** ప్రేమలేఖ అనేది పాతదే అయినా చాలా వెరైటీగా కూడా ఉంటుంది. పాత రోజుల్లో ఈ ప్రేమలేఖతో ఎన్నో ప్రేమలు నడిచాయి. నిజమైన భావోద్వేగాన్ని ఈ పద్ధతి ద్వారానే



తెలియజేయొచ్చు. మీ ప్రేమను వ్యక్తపరచడానికి ఇదే అత్యంత మధు-రమైన మార్గం కావచ్చు. ఇందులో మీరు మీ భావాలను వ్యక్తపరచవచ్చు. ప్రియమైనవారితో గడిపిన ప్రత్యేక క్షణాలను ఈ లేఖ ద్వారా గుర్తుంచుకోవచ్చు.

**2. ఆల్బమ్ను క్రియేట్ చేయండి :** ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకునే ఈ విధానం కూడా చాలా ప్రత్యేకమైనది. మీరు మీ భాగస్వామితో గడిపిన జ్ఞాపకాలు, ఫోటోలను ఆల్బమ్లో సెట్ చేసుకోవచ్చు. మీరు ఆ ప్రత్యేక ఫోటోలను ఎంచుకుని వాటిపై కొన్ని లవ్ కోట్స్ రాయొచ్చు.

**3. డిన్నర్ ప్లాన్ చేయండి :** మీ వాలెంటైన్స్ డే ప్రత్యేకంగా ఉండేందుకు మీరు రొమాంటిక్ డిన్నర్ కూడా ప్లాన్ చేసుకోవచ్చు. ఇందుకోసం మీరు మీ భాగస్వామికి ఇష్టమైన విధంగా అన్ని ఏర్పాట్లు చేయొచ్చు. మీరు అతనికి/ఆమెకు ఇష్టమైన వంటకం వండవచ్చు లేదా ఏదైనా రెస్టారెంట్కు తీసుకెళ్లవచ్చు.

## మనదేశంలో సైతం



విదేశాలలో అనాదిగా వస్తున్న ఆచారం వాలెంటెన్స్ డే ను భారతదేశంలో సైతం జరుపుకుంటున్నారు. గతంలో వాలంటైన్స్ డే కేవలం క్రైస్తవ మతస్థులే ఆచారంగా కొనసాగించేవారు. అయితే భారత దేశానికి చెందిన వారు విదేశాలలో స్థిరపడడం అక్కడి పాశ్చాత్య సంస్కృతిని అలవర్చుకొని వాలెంటెన్స్ డే ను ప్రేమికుల రోజుగా జరుపుకుంటున్నారు. మరోవైపు బాల్య దశ నుండి యువ దశకు వెళ్లిన నవ యువ యువతీ యువకులు వాలెంటైన్స్ డే ను ప్రేమికులు ఇష్టంగా జరుపుకుంటున్నారు. మరోవైపు కొన్ని సంస్థలు వాలెంటెన్స్ డే ను జరుపుకోకూడదని హెచ్చరించినప్పటికీ పట్టించుకోకుండా యువత వాలెంటెన్స్ డే ను పండగ జరుపుకోవడం విశేషం.

## ఛాంపియన్స్ ట్రోఫీ వార్మప్ మ్యాచ్ ల షెడ్యూల్ విడుదల. ?

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వార్మప్ మ్యాచ్లకు సంబంధించిన షెడ్యూల్ను ఐసీసీ ప్రకటించింది. ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు వార్మప్ మ్యాచ్లు జరగనున్నాయి. పాకిస్తాన్, ఆఫ్గానిస్థాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్లు వార్మప్ మ్యాచ్లు ఆడనున్నాయి. అయితే.. భారత్తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు వార్మప్ మ్యాచ్లను ఆడడం లేదు.దీంతో భారత జట్టు అభిమానుల్లో ఆందోళన నెలకొంది. మెగాటోర్నీ ముందు వార్మప్ మ్యాచ్లు ఆడితే.. అక్కడి పరిస్థితులకు అలవాటు పడతారని, మ్యాచ్లు ఆడకపోతే మన టీమ్కే ఎక్కువ నష్టం అని కామెంట్లు పెడుతున్నారు.



వామప్ మ్యాచ్ వద్దని బీసీసీఐ చెప్పి నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల పై హెవీ వర్క్లోడ్ పడుతుండడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఫిబ్రవరి 12నే ఇంగ్లాండ్ జట్టుతో భారత్ మూడో వన్డే ఆడింది. 15న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యూఏఈ బయలుదేరనుంది. ఆ తరువాత నాలుగు రోజుల వ్యవధిలోనే భారత్ తన తొలి మ్యాచ్ను ఆడనుంది. కాబట్టి మధ్యలో వార్మప్ మ్యాచ్ ఆడితే ఆటగాళ్లు అలసిపోయే అవకాశం ఉ ందని బీసీసీఐ భావించిందట. ఈ నేపథ్యంలో వార్మప్ మ్యాచ్లు వద్దని చెప్పిందట.

**వార్మప్ మ్యాచ్ల షెడ్యూల్ ఇదే..**వార్మప్ మ్యాచ్ల కోసం పాకిస్తాన్ మూడు టీమ్లను ప్రకటించింది. ఫిబ్రవరి 14న అఫ్గానిస్థాన్తో షాదాబ్ ఖాన్ నేతృత్వంలోనే పాకిస్తాన్ షహీన్స్ తలపడనుంది. లాహోర్లోని గడాఫీ స్టేడియం ఈ మ్యాచ్కు వేదిక కానుంది. ఫిబ్రవరి 16న న్యూజిలాండ్, అఫ్గానిస్థాన్ జట్లు తలపడతాయి. కరాచీలోని నేషనల్ స్టేడియం ఈ మ్యాచ్కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక ఫిబ్రవరి 17న కరాచీలో దక్షిణాఫ్రికాతో ముహమ్మద్ హురైరా నేతృత్వంలోని పాకిస్తాన్ షాహీన్స్ తలపడనుంది. అదే రోజు దుబాయ్లో మొహమ్మద్ హరీస్ సారథ్యంలోని పాకిస్తాన్ షాహీన్స్ న్యూజిలాండ్ను ఎదుర్కొంటుంది

## క్రికెట్లో ఎన్ని రకాల కెమెరాలు ఉపయోగిస్తారు?



మన దేశంలో క్రికెట్కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్లేయర్ల ఫీజులే కాదు మ్యాచ్ నిర్వహణకు కూడా భారీగా ఖర్చు చేస్తారు. లైవ్ యాక్షన్ని ఎలాంటి అంతరాయాలు లేకుండా అభిమానులకు అందించేందుకు చాలా అడ్వాన్స్డ్ డివైజ్లు వినియోగిస్తారు. ఇందులో కెమెరాల పాత్ర కీలకం. మ్యాచ్ని ప్రత్యక్ష ప్రసారం చేయడంలోనే కాదు థర్డ్ అంపైర్లు కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కూడా కెమెరా విజువల్స్పైనే ఆధారపడతారు. బౌలర్, బ్యాటర్, కీపర్, అన్ని పొజిషన్లలోని ఫీల్డర్లు, అంపైర్లు, ప్రేక్షకులు, కామెంటేటర్లు ఇలా అన్ని యాంగిల్స్ని కెమెరాలు కవర్ చేస్తుంటాయి. క్రికెట్ మ్యాచ్లో అన్ని యాంగిల్స్ని, ప్రతి మూమెంట్ని క్యాప్చర్ చేయడానికి 30 కంటే ఎక్కువ కెమెరాలు అవసరం. వీటిలో ఎన్ని రకాల కెమెరాలు ఉంటాయి? ధర ఎంత? ఇప్పుడు చూద్దాం.

**స్పైడర్ క్యామ్ :** క్రికెట్లో ఉపయోగించే అడ్వాన్స్డ్ కెమెరాల్లో స్పైడర్క్యామ్ ఒకటి. ఇది కేబుల్స్ సాయంతో ఫీల్డ్లో కదులుతుంది. ప్రతి మూమెంట్ని వివిధ కోణాల నుంచి క్యాప్చర్ చేస్తుంది. ఈ కెమెరా హై జూమ్ కెపాసిటీ కలిగి ఉంటుంది, చాలా దూరం నుంచి కూడా క్లియర్ ఫుటేజీని అందిస్తుంది. అడ్వాన్స్డ్ ఫీచర్ల ఆధారంగా దీని ధర రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉంటుంది.




**హెల్మెట్ కెమెరా :** హెల్మెట్ కెమెరాలను ప్లేయర్లు అంపైర్లు ధరిస్తారు. ఈ కెమెరాలు ఫస్ట్-పర్సన్ వ్యూని అందిస్తాయి. అభిమానులు మ్యాచ్ని బ్యాటర్ లేదా అంపైర్ దృష్టికోణం నుంచి చూడటానికి వీలు కల్పిస్తాయి.

**బౌండరీ కెమెరాలు :** వీటిని బౌండరీ లైన్ వద్ద ఉంచుతారు. క్యాచ్లు పట్టే సమయంలో, బౌండరీని ఆపేటప్పుడు ఫీల్డర్ కదలికలను క్యాప్చర్ చేస్తాయి. ఒక మ్యాచ్లో మొత్తం ఎనిమిది బౌండరీ కెమెరాలు ఉపయోగిస్తారు.

**స్టాండర్డ్ బ్రాడ్కాస్ట్ కెమెరా :** ఈ కెమెరాని లైవ్ బ్రాడ్కాస్టింగ్ కోసం ఉపయోగిస్తారు. మ్యాచ్ని హై-క్వాలిటీ విజువల్స్తో ప్రసారం చేస్తుంది. ఈ కెమెరా ఖరీదు రూ.50 నుంచి రూ.80 లక్షల వరకు ఉంటుంది.




**స్టాండర్డ్ బార్డకాస్ట్ కెమెరా :** పిచ్ సైడ్ కెమెరా ఈ కెమెరా వివిధ కోణాల నుంచి మ్యాచ్ను క్యాప్చర్ చేస్తుంది. ఇది రిమోట్-కంట్రోల్డ్ కెమెరా. మ్యాచ్ని ప్రత్యేక కోణంలో చూపుతుంది. ధర రూ.10 నుంచి రూ.30 లక్షల వరకు ఉంటుంది.

**హై-స్పీడ్ కెమెరాలు :** ఇవి స్లో-మోషన్ రీప్లేలలో సహాయపడతాయి. క్లోజ్ రన్-అవుట్లు, క్యాచ్లు, ఇతర కీలక మూమెంట్లని పరిశీలించేందుకు ఉపయోగపడతాయి. ఈ కెమెరాల ధర దాదాపు రూ.1 నుంచి రూ.2 కోట్లు.



**అల్ట్రా హై డెఫినిషన్ కెమెరా :** ఈ 4కెకెమెరా మ్యాచ్ను అల్ట్రా-హై-డెఫినిషన్ క్వాలిటీలో క్యాప్చర్ చేస్తుంది. ప్లేయర్ల క్లోజ్-అప్ షాట్లు, కీలక మూమెంట్లను చాలా క్లియర్గా అందిస్తుంది.

**స్టంప్ కెమెరా :** ఇవి స్టంప్స్ లోపల ఉంటాయి. 1990 నుంచి 2000 వీటిని ఇంట్రడ్యూస్ చేశారు. ఇవి బంతిని ట్రాక్ చేస్తాయి, సౌండ్ని రికార్డు చేస్తాయి. ఈ కెమెరాలు బౌల్డ్ అయినప్పుడు, ఇతర స్టంప్-రిలేటెడ్ మూమెంట్లని ప్రత్యేక యాంగిల్లో చూపుతాయి.

**స్టంప్ కెమెరా :**

హెలి క్యామ్/డ్రోన్ కెమెరా డ్రోన్లు, హెలీ కెమెరాలు స్టేడియంలోని ఏరియల్ ఫుటేజీని క్యాప్చర్ చేస్తాయి. కీలక నిర్ణయాలు తీసుకోవడంలో అంపైర్లకు సహాయం చేస్తాయి. ముఖ్యంగా డెసిషన్ రివ్యూ సిస్టమ్ వంటి సందర్భాల్లో కీలకం అవుతాయి. ఈ కెమెరాల ధర రూ.5 నుంచి రూ.20 లక్షల వరకు ఉంటుంది.

**డ్రోన్ కెమెరా** రిఫరీ, థర్డ్ అంపైర్ కెమెరా ఈ కెమెరాలు కీలక నిర్ణయాలు తీసుకోవడంలో రిఫరీకి థర్డ్ అంపైర్కి సహకరిస్తాయి. రీప్లే చేసి చూసేందుకు చాలా యాంగిల్స్లో ఫుటేజీ అందిస్తాయి. కచ్చితమైన నిర్ణయం తీసుకునేందుకు ఉపయోగపడతాయి.



# హద్దులు దాటిన పాక్ ఆటగాళ్లు

### సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగ్గురిపై ఐసీసీ చర్యలు



సొంతగడ్డపై జరుగుతున్న ట్రై సిరీస్లో పాకిస్తాన్ ప్లేయర్లు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు. బుధవారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో పేసర్ షాహీన్ అఫ్రిది దక్షిణాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్కీతో దు-రుసుగా ప్రవర్తించగా.. బవుమా రనౌట్ సమయంలో సౌద్ షకీల్, కమ్రాన్ గులామ్ ఓవరాక్షన్ చేశారు. ఆ సంఘటనలను ఐసీసీ సీరియస్గా తీసుకుంది. ఆ ముగ్గురిపై చర్యలు చేపట్టింది. అఫ్రిది మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్ విధించగా.. షకీల్, కమ్రాన్ గులామ్ మ్యాచ్ ఫీజులో చెరో 10 శాతం కోతపెట్టింది. అంతేకాకుండా, ముగ్గురికి తలో డీమెరిట్ పాయింట్ కేటాయించింది.

అసలేం జరిగిందంటే.. సౌతాఫ్రికా ఇన్నింగ్స్లో 28వ ఓవర్లో బ్యాటర్ బ్రీట్జ్కీ, అఫ్రిది మధ్య రెండు సార్లు వాగ్వాదం చోటుచేసుకుంది. 5వ బంతి తర్వాత బ్రీట్జ్కేను ఏదో అంటూ అఫ్రిది అతని వైపు వెళ్లాడు. ఆ తర్వాత బంతికే ఇద్దరి మధ్య మళ్లీ గొడవైంది.అఫ్రిదివేసిన బంతి ఆడిన బ్రీట్జ్కే సింగిల్ తీయగా.. పరుగెత్తే క్రమంలో అఫ్రిదిని బ్రీట్జ్కే ఢీకొట్టాడు. దీంతో అఫ్రిది కోపంతో అతని మీదిమీదికి వెళ్లాడు. కొట్టేస్తా అన్నట్టు చూశాడు. చేతితో బ్రీట్జ్కేను నెట్టాడు. అంపైర్లు, ఇతర ఆటగాళ్లు జోక్యం చేసుకుని గొడవను సర్దిచేశారు. ఆ మరుసటి ఓవర్లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా రనౌటవ్వగా.. దీంతో సౌద్ షకీల్, కమ్రాన్ గులామ్ ఓవరాక్షన్ చేశారు. బవుమా దగ్గరికు వచ్చి అత్యుత్సాహం ప్రదర్శించారు. ఈ రెండు ఘటనలపై చర్యలు చేపట్టిన ఐసీసీ పాక్ ఆటగాళ్లకు మొట్టికాయలు వేసింది. కాగా, ఆ మ్యాచ్లో సౌతాఫ్రికాపై పాక్ విజయం సాధించి ట్రై సిరీస్లో ఫైనల్కు చేరుకుంది.

# రజత్ పాటిదార్కు పగ్గాలు

### స్పందించిన విరాట్ కోహ్లీ



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఐపీఎల్ వచ్చే సీజన్లో ఆర్సీబీని భారత యువ బ్యాటర్ రజత్ పాటిదార్ నడిపించనున్నాడు. తమ కొత్త కెప్టెన్గా పాటిదార్ను ఆర్సీబీ మేనేజ్మెంట్ గురువారం ప్రకటించింది. గత సీజన్లో కెప్టెన్గా వ్యవహరించిన ఫాఫ్ డుప్లెసిస్ ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. దీంతో తిరిగి విరాట్ కోహ్లీనే పగ్గాలు చేపడతాడని వార్తలు వచ్చాయి. మేనేజ్మెంట్ కూడా అతన్ని సంప్రదించింది. అయితే, అందుకు అతను నిరాకరించాడు. చాలా చర్చల తర్వాత ఫ్రాంచైజీ యువ బ్యాటర్ రజత్ పాటిదార్ను ఎంపిక చేసినట్టు టీమ్ డైరెక్టర్ మో బొబట్ వెల్లడించారు. ఆర్సీబీకి సారథ్యం వహించబోతున్న 8వ ప్లేయర్గా పాటిదార్ నిలిచాడు. రాహుల్ ద్రవిడ్, కెవిన్ పీటర్స్, అనిల్ కుంబ్లే, డానియల్ వెట్టోరి, విరాట్ కోహ్లీ, షేన్ వాట్సన్, ఫాఫ్ డుప్లెసిస్ బెంగూళూరును నడిపించారు. ఆర్సీబీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ చాంపియన్గా నిలువలేకపోయింది. మూడుసార్లు(2006, 2011, 2016) ఫైనల్కు చేరినా తుది మెట్టుపై బోల్తా పడింది. మరి, కొత్త కెప్టెన్ రజత్ పాటిదారైనా టైటిల్ నిరీక్షణకు తెరదించుతాడో లేదో చూడాలి.

**రజత్ వెన్నంటే ఉంటాం : కోహ్లీ**

ఆర్సీబీ కెప్టెన్గా నియామమైన రజత్ పాటిదార్కు ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ శుభాకాంక్షలు తెలిపాడు. అలాగే, తన వెన్నంటే ఉంటామని భరోసానిచ్చాడు. 'రజత్కు ఇది కచ్చితంగా చాలా పెద్ద బాధ్యత. నేనూ చాలా ఏళ్లు సారథిగా ఉన్నా. ఆర్సీబీ నడిపించడం నీకు దగ్గిన గౌరవంగా భావిస్తున్నా. అందుకు నువ్వు కచ్చితంగా అర్హుడివి. రెండేళ్లుగా రజత్ను చూస్తున్నా. ఆటగాడిగా ఎదుగుతున్నాడు. నేను, ఇతర సభ్యులు నీ వెనకాల ఉంటాం. కెప్టెన్సీ రోల్లో నువ్వు ముందుకు వెళ్లడానికి మద్దతు ఇస్తాం.' అని చెప్పుకొచ్చాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి అంతా సెట్!

### టోర్నీ లో ఆడనున్న 8 జట్ల ప్లేయర్లు వీరే



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. మంగళవారం (ఫిబ్రవరి 11)తో తుది జట్టులో మార్పులు, చేర్పులకు ఐసీసీ ఇచ్చిన గడువు ముగిసింది. ఆటగాళ్లు గాయాల బారిన పడటం వల్ల భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సహా పలు జట్లలో మార్పులు, చేర్పులు జరిగాయి. రెండుసార్లు ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా అత్యధికంగా 5 మార్పులు చేసింది. టీమ్ఇండియా రెండు మార్పులతో బరిలోకి దిగుతోంది.

**రెండు గ్రూపులుగా జట్లు :** ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8 జట్లను రెండు గ్రూపులు విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్- 2గా నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్కు అర్హత సాధిస్తాయి. గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉన్నాయి. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్ ఉన్నాయి. మార్పుల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8జట్ల స్క్వాడ్లపై ఓ లుక్కేద్దాం.

**టీమ్ ఇండియా :** రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్ మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ , రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్ దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి

**పాకిస్థాన్ జట్టు :** మొహమ్మద్ రిజ్వాన్ (కెప్టెన్), బాబర్ అజామ్, ఫకర్ జమాన్, కమ్రాన్ గులాం, సౌద్ షకీల్, తయ్యబ్ తాహిర్, ఫహీమ్ అష్రఫ్, ఖుష్దిల్ షా, సల్మాన్ అలీ ఆఘా, ఉస్మాన్ ఖాన్, అబ్రార్ అహ్మద్, హరిస్ రౌఫ్, మహ్మద్ హస్నైన్, నసీమ్ షా, షాహీన్ షా అఫ్రిదీ

**న్యూజిలాండ్ జట్టు :** మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), మైకెల్ బ్రేస్ వెల్, మార్క్ చాప్ మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, విల్ , గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, బెన్ సియర్స్, నాథన్ స్మిత్, కేన్ విలియమ్సన్, విల్ యంగ్

**బంగ్లాదేశ్ జట్టు :** నజ్ముల్ హొస్సేన్ శాంటో (కెప్టెన్), సౌమ్య సర్కార్, తంజిద్ హసన్, తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, ఎండీ మహ్మదుల్లా, జాకర్ అలీ అనిక్, మెహదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజర్ రెహమాన్, పర్వేజ్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, నహిద్ రాణా

**ఆస్ట్రేలియా జట్టు :** స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ క్యారీ, బెన్, నాథన్ ఎల్లీస్, జేక్ ఫ్రెజర్ మెక్గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోశ్ ఇంగ్లిష్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లబుషేన్, గ్లెన్ మాక్స్ వెల్, తన్వీర్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా

**ఇంగ్లాండ్ జట్టు :** జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జామీ స్మిత్, లివింగ్స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహ్మద్, ఫిల్ సాల్ట్, మార్క్ ఉడ్

**అఫ్గానిస్థాన్ టీమ్ :** హష్మతుల్లా షాహిది (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రహ్మనుల్లా గుర్బాజ్, సెదికుల్లా అటల్, రహ్మత్ షా, ఇక్రమ్ అలీఖిల్, గుల్బాదిన్ నయీబ్, అజ్మతుల్లా ఉమర్జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నాంగ్యాల్ ఖరోటి, నూర్ అహ్మద్, ఫజల్హాక్ ఫరూఖీ, ఫరీద్ మాలిక్, నవీద్ జద్రాన్

**సౌతాఫ్రికా టీమ్ :** టెంబా బవుమా (కెప్టెన్), టోనీ డి జోర్జీ, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ మహారాజ్, మార్ క్రమ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎంగిడి, కగిసో రబాడ, ర్యాన్ రికెల్టన్, తబ్రేజ్ షంశీ, స్టబ్స్, వాన్ డెర్ డస్సెన్, కార్బిన్ బాస్

# ఇద్దరు వికెట్ కీపర్లతో ఆడలేం



ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ చివరి వన్డే సిరీస్లో అదరగొట్టింది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్తో జరిగిన ఆఖరి వన్డేలో 142 పరుగుల తేడాతో గెలిచి సిరీస్ 3- 0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక భారత్ ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి పెట్టింది. టైటిల్ ఫేవరెట్గా బరిలో దిగనుంది. ఈ క్రమంలో రెండు రోజుల్లో ఈ టోర్నీ కోసం భారత జట్టు దుబాయ్ వెళ్లనుంది.

అయితే టీమ్ఇండియా తుది జట్టు ఎలా ఉండనుంది? అని అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ముఖ్యంగా వికెట్ కీపర్ కమ్ బ్యాటర్గా యంగ్ సెన్సేషన్ రిషభ్ పంత్కు జట్టులో చోటు ఉంటుందా? లేదా ఇంగ్లాండ్ సిరీస్లో రాణించిన కేఎల్ రాహుల్ను బరిలోకి దించుతుందా? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనిపై టీమ్ఇండియా హెడ్ కోచ్ గంభీర్ క్లారిటీ ఇచ్చాడు.

**'అతడే నెంబర్ వన్'**

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియాకు వికెట్ కీపర్గా కేఎల్ రాహులే ఫస్ట్ ఛాయిస్ అని గంభీర్ తెలిపాడు. 'కేఎల్ రాహుల్ ఇప్పుడు మా నంబర్ వన్ వికెట్ కీపర్. ఇప్పటికైతే ఇదే చెప్పగలను. రిషభ్ పంత్ ఏ క్షణంలోనైనా అవకాశం రావచ్చు. కేఎల్ రాహుల్ రాణిస్తున్నాడు. అయితే, ఒకే మ్యాచ్లో ఇద్దరు వికెట్ కీపర్ కమ్ బ్యాటర్లతో ఆడలేం. ఐదో స్థానంలోనే రాహుల్ను ఆడిస్తారా? అంటే అదీ కూడా స్పష్టంగా చెప్పలేం. ఏ ప్లేయర్ అయినా ఐదో స్థానంలో ఆడొచ్చు. ఆటగాడికన్నా జట్టు ప్రయోజనాలే ముఖ్యం. ఆ సమయంలో రికార్డులు చూడం. ఏ ఆటగాడు బాగా రాణించగలడో మాత్రమే చూస్తాం' అని గంభీర్ చెప్పుకొచ్చాడు. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి టీమ్ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ను తప్పించడాన్ని గంభీర్ సమర్థించుకున్నాడు. 'జైస్వాల్ బదులుగా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాం. దీనికి ఏకైక కారణం ఏమిటంటే బ్యాటర్ బదులుగా బౌలర్ను ఎంచుకున్నాం. జైస్వాల్కు ఇంకా చాలా భవిష్యత్ ఉంది. జట్టుకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపికచేయగలం' అని గంభీర్ అభిప్రాయపడ్డాడు.

ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మమ్మద్. షమీ, అర్ష్దీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి

# సమ్మర్ 2025.. ఏ సినిమా ఎప్పుడెప్పుడు..?

## 'శారీ' నుండి స్టన్నింగ్ అండ్ ఎగ్రెస్సివ్ ట్రైలర్

విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ మూవీ 'శారీ' లాగ్ లైన్: 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ LLP బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో



ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్స్లుగా పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' మూవీ రూపొందుతోంది. ఈ రోజు ఉదయం 10 ఘంటలకు డెన్‌లో 'శారీ' చిత్రానికి సంబందించిన ట్రైలర్ 'మాంగో మీడియా' ద్వారా విడుదల చేసారు. దర్శక, నిర్మాత రాంగోపాల్ వర్మ తన ఎమోషనల్ వాయిస్ తో..."సోషల్ మీడియాలో ఏవరెవరో ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయాలు పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో... ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలా చాలా విన్నాం! చూసాం!! అలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ'." అంటూ సినిమాల్లో బ్యాక్ గ్రౌండ్ వాయిస్‌ల చెప్పారు. నిర్మాత రవి శంకర్ వర్మ మాట్లాడుతూ "మా 'శారీ' చిత్రంలోని టీజర్, 'ఐ వాంట్ లవ్' అండ్ 'ఎగిరే గువ్వలాగా...' రెండు లిరికల్ సాంగ్స్ విడుదల చేసాము %%, అండ్ సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. ట్రైలర్ 'మాంగో మీడియా' ద్వార తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో విడుదల చేసాము. సినిమా ఈ నెల 28న అన్నీ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం" అన్నారు.




**2025 సమ్మర్ సినీ లవర్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా సినిమాలు రిలీజ్ షెడ్యూల్ అవుతున్నాయి. మార్చి చివర నుంచి వరుస సినిమాల రిలీజ్‌లు ఆడియన్స్‌ని ఎంటర్టైన్ చేసేందుకు వస్తున్నాయి. ముందుగా మార్చ్ 28న రాబిన్ హుడ్, 29న మ్యాడ్ 2 రాబోతున్నాయి. ఇక ఏప్రిల్ లో మొదటి వారం ఏప్రిల్ 3న భైరవం రిలీజ్ లాక్ చేశారు. ఏప్రిల్ 10న సిద్ధు జొన్నలగడ్డ జాక్ వస్తుంది. ఏప్రిల్ 18న అనుష్క ఘాటి రిలీజ్ ఫిక్స్ చేశారు.**

సుందరకాండ సినిమా కూడా ఏప్రిల్ 18నే రిలీజ్ అనుకుంటున్నారు. ఇదే క్రమంలో ఏప్రిల్ 25న కన్నప్ప రిలీజ్ లాక్ చేశారు. ఇక మే లోనే ఛ సింగిల్ రిలీజ్ అని అనౌన్స్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా మే లోనే రిలీజ్ అంటున్నారు. అఫీషియల్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేయలేదు. ఐతే మే 1న నాని హిట్ 3 రిలీజ్ లాక్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమా మే 9న రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ డేట్ మిస్సైతే మాత్రం జూలైలో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. ఇక మే 30న విజయ్ దేవరకొండ కింగ్ డం రిలీజ్ ఫిక్స్ చేశారు. సమ్మర్ కి ప్రేక్షకులకు పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ అందించేలా ఈ సినిమాలన్నీ రిలీజ్ అవుతున్నాయి. లాస్ట్ ఇయర్ సమ్మర్ అదే 2024 సమ్మర్ చాలా చప్పగా సాగింది. స్టార్ సినిమాలన్నీ సమ్మర్ ని వదిలేయగా వచ్చిన మీడియం బడ్జెట్ సినిమాలు మిస్ ఫైర్ అయ్యాయి. ఐతే ఈసారి మాత్రం ఫుల్ ప్యాక్ గా అటు స్టార్ సినిమాలతో పాటు టైర్ 2 హీరోల సినిమాలు కూడా సమ్మర్ రేసులో దిగుతున్నాయి. ఈ సినిమాల మధ్య పోటీ ఎలా ఉన్నా ప్రేక్షకులకు మాత్రం పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ అందించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. స్టూడెంట్స్ కి హాలీడేస్ ఉండే సమ్మర్ లో అసలైతే స్టార్ సినిమాలు వస్తే రికార్డులు తిరగరాస్తాయి. ఐతే ఈ సమ్మర్ కి స్టార్ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా కంటెంట్ ఉన్న సినిమాలు రేసులో పోటీ పడుతున్నాయి. స్ట్రైట్ తెలుగు సినిమాలే కాదు తమిళ హీరో సూర్య రెట్రో లాంటి సినిమాతో సమ్మర్ ఫైట్ కి వచ్చేందుకు సిద్ధమయ్యారు. సూర్య రెట్రో సినిమా మే 1న రిలీజ్ లాక్ చేశారు. సో సమ్మర్‌ని సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఈసారి సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఈ సినిమాల మధ్య ఈ ఫైట్ ఎలా ఉంటుంది.. వాటి ఫలితాలు ఎలా ఉంటాయన్నది అప్పుడే తెలుస్తుంది.

## ఇన్నాళ్ళకు చిక్కిన కంటెంట్



నేచురల్ స్టార్ నాని టాలెంట్ ఉన్న దర్శకులను పట్టుకోవడంలో దిట్ట. అలాగే కంటెంట్ ఉన్న దర్శకులు కూడా నానితో సినిమా చేయాలని చూస్తుంటారు. ఈమధ్య వచ్చిన దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం లాంటి సినిమాలను డైరెక్ట్ చేసింది కొత్తవారు, చిన్న దర్శకులే కావడం విశేషం. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్ సాధించడంతో, నాని మళ్లీ వరుసగా కంటెంట్ బేస్డ్ సినిమాలను చేస్తూ తన స్థాయిని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతానికి హిట్ 3లో బిజీగా ఉన్న నాని, అదే సమయంలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఒదెలతో ది ప్యారడైజ్ అనే సినిమాను కూడా చేస్తున్నాడు. ఇవి పూర్తయిన తర్వాత తమిళ్ డైరెక్టర్ సీబీ చక్రవర్తితో ఓ సినిమా చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే పలు టాలెంటెడ్ డైరెక్టర్లతో పనిచేసిన నాని, ఎప్పటి నుంచో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ సినిమా చేయాలని చూస్తున్నాడని టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గతంలోనూ ఈ కాంబోపై చర్చలు జరిగాయి కానీ, సరైన కథ సెట్టవ్వకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదు. ఇప్పుడు మళ్లీ ఈ క్రేజీ కాంబినేషన్ గురించి వార్తలు వస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. కమ్ముల మేకింగ్ స్టైల్, నాని నేచురల్ యాక్టింగ్ కుదిరితే.. మరో అద్భుతమైన సినిమాకు తెరలేవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు నాని ఎన్నో కమర్షియల్ ఎంటర్‌టైనర్స్ చేసినా, బలమైన కంటెంట్ ఉన్న దర్శకులతో పని చేయడానికి ఆసక్తి చూపిస్తూ వచ్చాడు. జెర్సీ, శ్యామ్‌సింగరాయ్, దసరా వంటి సినిమాలు బలమైన కథ, ఎమోషన్స్‌తో పాటు మంచి మేకింగ్ కూడా కలిగి ఉన్నాయి. ఇదే రూట్లో నాని, శేఖర్ కమ్ముల కాంబో వస్తే, ప్రేక్షకులకు ఓ న్యాచురల్ మాస్టర్‌పీస్ ఇచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం శేఖర్ కమ్ముల తన పాన్ ఇండియా ప్రాజెక్ట్ కుబే రతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత నాని సినిమా పట్టాలెక్కే అవకాశ ముంది. గతంలో కమ్ముల, నాగచైతన్యతో లవ్‌స్టోరీ చేశారు. అది అంతగా క్లిక్క వ్వలేదు. ఇక ఇప్పుడు ధనుష్ తో కుబేర చేస్తు న్నారు. నాగార్జున ఈ సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించను న్నాడు. కుబేర పాన్ ఇండియా సినిమా కాబట్టి కమ్ముల ఆ తరువాత సినిమా కూడా అదే రేంజ్‌లో ఉండేలా ప్లాన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక నాని హిట్ 3, ప్యారడైజ్ సినిమాలు కూడా పాన్ ఇండియా టార్గెట్ తో వస్తున్నవే. ఇక నానితో కమ్ముల ప్రాజెక్ట్ సెట్టయితే అది కూడా పాన్ ఇండియా ప్రాజెక్టు అవ్వడం పక్కా. మరి ఈ నేచురల్ కాంబినేషన్లో ఎలాంటి సినిమా వస్తుందో చూడాలి.



## మమ అనిపిస్తే సరిపోదు..?

జాన్వీ కపూర్ కెరీర్ లో సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతుంది. ఇంకా చెప్పాలంటే డెబ్యూ ధడక్ తర్వాత చేసిన సినిమాలేవి ఆశించిన ఫలితాలు అందించలేదు. టాలీవుడ్‌లో లాంచ్ అవ్వనంత కాలం అమ్మడి ఎంట్రీపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. కానీ దేవరతో లాంచ్ అయిన తర్వాత అందులో అమ్మడి పాత్రకు ప్రశంసలకు బధులు విమర్శలు ఎదుర్కుంది. దేవర కు డివైడ్ టాక్ రాగా, అందులో జాన్వీ పాత్ర విమర్శలకు గురైంది. జాన్వీ ఆరేళ్ల కెరీర్ లో ఏడెనిమిది సినిమాలే చేసింది. వాటిలో చెప్పుకోదగ్గవి ధడక్ .. ఆ తర్వాత దేవర మాత్రమే. దేవరతోపాటు గత ఏడాది మిస్టర్ అండ్ మిస్టర్స్ మహి, ఉలజ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ రెండు కూడా ఆశించిన ఫలితాలివ్వలేదు. అంతకు ముందు ఏడాది...ఇంకా ముందుకెళ్లినా? జాన్వీ ఖాతాలో విజయాలు ఎక్కడా కనిపించలేదు. దీంతో జాన్వీ కపూర్ కి బాలీవుడ్‌లో ఇప్పటికిప్పుడో సక్సెస్ అనివార్యమైంది. గతం తరహాలో ఇప్పుడు థియేటర్లోకి వచ్చి మమా అనిపిస్తే సరిపోదు. బ్లాక్ బస్టర్ పడాల్సిందే. ప్రస్తుతం జాన్వీ కపూర్ నటిస్తోన్న హిందీలో రెండు చిత్రాలు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ, పరమ్ సుందరి చిత్రాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో ఆర్సీ 16లోనూ నటిస్తోంది. ఈ మూడు ఇదే ఏడాది ప్రేక్షకుల ముందు కొస్తున్నాయి. వాటిపై అంచనాల సంగతి పక్కన బెడితే జాన్వీ మాత్రం హిట్ కొట్టాల్సిందేనని టాక్ బలంగా మొదలైంది.







